Vol. X

No. 3

16th November, 1981.
(Monday)
25 Kartik, 1903 S. E.

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES. |
|---|---|
| Oral Answers to Questions. | .. 247 |
| Written Answers to Questions. | .. 265 |
| Matters under Rule 329 : | |
| re: (1) Deaths in Anantapur and Chittoor districts due to Encephalitis. | .. 278 |
| re: (2) Retrenchment in the Sangam Dairy, Guntur. | .. 285 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| re: (1) Service conditions of R.T.C. Employees, in view of their proposed strike. | 287 |
| re: (2) Prevalence of Pest infection in paddy fields and non-supply of Pesticides | [illegible] |
| re: (3) Retrenchment of workers in H[illegible]stan Steel Works Construction Ltd., Hyderabad. | [illegible] |
| Papers laid on the Table | [illegible] |
| Papers placed on the Table | [illegible] |
| Business of the House | [illegible] |
| Short discussion on [illegible] | [illegible] |

[illegible]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Deputy Speaker : | .. | Sri A. Eswara Reddy. |
| Panel of Chairmen : | .. | 1. Smt. D. Indira.<br>2. Sri B. Gnanaprakasam.<br>3. Sri C. Narayana Reddy.<br>4. Sri G. Mallikarjuna Rao.<br>5. Sri Poola Subbaiah.<br>6. Sri P. Janardhan Reddy. |
| Secretary : | .. | Sri E. Sadasiva Reddy. |
| Joint Secretary : | .. | Sri D. L. Narasimham. |
| Deputy Secretary : | .. | Sri M. Ramanadha Sastry. |
| Assistant Secretaries : | .. | 1. Sri S. Purnananda Sastry.<br>2. Sri Md. Ghouse Khan.<br>[redacted] |
| [redacted] | | [redacted] |

**THE**

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Ninth Day of the Ninth Session of the
Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday the 16th November, 1981

The House met at Half-past-Eight of the Clock,

(Mr. Deputy Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Non-Filling up of the Posts of Joint Directors of Technical Education

71—

* 8577-Q.-Sri Veesam Sanyasi Naidu (Elamanchili) :—Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state:

(a) whether it is a fact that Final integrated seniority list of Principals of Government Polytechnics in the State has not been so far published even though the Principals have put in service of about fifteen years or more; and

(b) the No. of posts of Joint Directors of Technical Education laying vacant and the reasons for not filling them by promoting the senior most Principals of Polytechnics?

సాంకేతికవిద్యా, భారతీయవైద్య శాఖలమంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి):— (ఎ) రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్కుల ప్రిన్సిపాలుల సీనియారిటీ జాబితా 1983, ఫిబ్రవరి వరకు క్రమబద్ధీకరించబడింది. ఆ తరువాత కొందరు ప్రిన్సిపాళ్లు తమ సీనియారటీని సవరించవలసిందిగా చేసుకున్న విజ్ఞప్తులు అందాయి. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఈ విజ్ఞప్తులు పరిష్కరించిన వెంటనే ఏకీకృత సీనియారిటీ జాబితాను ఖరారు చేసి ప్రచురించడం జరుగుతుంది.

(బి) ఒక జాయింటు డైరెక్టరు పదవి మాత్రమే 8-12-1980 తేదీనుండి ఖాళీగా వుంది. ప్రిన్సిపాళ్ల సీనియారిటీ ఖరారు చేసిన వెంటనే దానిని భర్తీ చేయుటం జరుగుతుంది.

శ్రీ వి. సన్యాసినాయుడు :— ఎంతకాలం పడుతుందో, కనీసం ఆ దైనా ప్రకటిస్తారా ?

---

* An asterisk before the name Indicates confirmation by the Member.

శ్రీ టి. హయగ్రీవాచారి :—చాల తొందరగా పరిష్కారం అవుతుంది. జాయింటు డైరక్టర్ పోస్ట్‌కు యిద్దరి ప్రిన్సిపాల్స్ మధ్య సీనియారిటి సమస్య తొందరగానే పరిష్కారం అవుతుంది.

శ్రీ ఎస్. చంద్రమౌళి :— ఈ మధ్య చాల ఐ టి. ఐ. లు స్టార్ట్ చేశారు గుంటూరు పాలిటెక్నిక్ కాలేజి విద్యార్థులను గుంటూరు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్‌లో రిజిష్టర్ చేసుకోడానికి నిరాకరిస్తున్నారు. ఆ ఐ. టి. ఐ. కాలేజి రెకగ్నయిజ్ చేయబడింది.

శ్రీ టి హయగ్రీవాచారి :-అది ప్రత్యేక ప్రశ్న వేయాలి. దానికి దీనికి సంబంధం లేదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—ప్రిన్సిపాల్స్ యొక్క సీనియారిటి లిస్ట్‌ను ఫైనల్ చేయబోతున్నాము. ప్రతి పాలిటెక్నిక్‌లో లెక్చరర్స్ నియమించబడ్డారు, వారందరి యొక్క, ఆ ప్రిన్సిపాల్స్ యొక్క యింటిగ్రేటెడ్ లిస్ట్ తయారు చేయడానికి వీలు అవుతుందా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :— మొదటి హెడ్స్ఆఫ్‌ది డిపార్టుమెంట్ సెలక్ట్ చేయుడం జరిగి ది. ప్రిన్సిపాల్స్ నుంచి హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్ 10, 15 సంవత్సరాల నుంచి పడి ఉంటే ప్రిన్సిపాల్స్ సమస్య పరిష్కారం అయింది. వీరరాజు నరసింహామూర్తి వీరి యిద్దరి మధ్య ఒక దినం, అరదినం తేడా వచ్చింది. అది పరిష్కారం చేయవలసి వున్నది. ఇద్దరూ జాయింట్ డైరక్టర్ పోస్ట్ కొరకు ప్రయత్నం చేస్తున్నారు. రెండు జాయింట్ డైరక్టర్ పోస్ట్స్ అయితే సీనియారిటి క్వశ్చన్ రాదు. లెక్చరర్స్, హెడ్స్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్ తరువాత ప్రిన్సిపాల్స్.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—మొదట సీనియారిటి లిస్టును తయారు చేశారని చెప్పారు. దానిమీద అన్యాయం జరిగిందని కొంతమంది ప్రిన్సిపాల్స్ గవర్నమెంట్ ముందు రిప్రజంట్ చేశారు. రిప్రజెంట్ చేసి ఎంత కాలం అయింది? ఎప్పటికి పరిష్కారం చేస్తారు ?

శ్రీ టి. హయగ్రీవాచారి —1980 లోపల జాయింట్ డైరక్టర్ పోస్ట్ ఖాళీ అయిన తరువాత నెక్స్ట్ జాయింట్ డైరక్టరు ఎవరు అన్నప్పుడు ప్రిన్సిపాల్స్ సీనియారిటి లిస్ట్ సమస్య వచ్చినది. నరసింహామూర్తిని ఆఫీసర్ యిన్ స్పెషల్ డ్యూటి అని ఎప్పాయింట్ చేశాము అప్పుడు నేను సీనియర్‌ను అని రెండో వారు అన్నారు 1980లో ఈ సమస్య వచ్చినది. 10, 15 రోజులలో సమస్య పరిష్కారం చేసి యిద్దరు జాయింట్ డైరక్టర్‌లను పోస్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ప్రిన్సిపాల్‌షిప్‌కు జాయింట్ డైరక్టకు సంబంధం ఏమిటి ? ఈక్వల్ కాదురా ? సాంకేతిక విద్యకు సంబంధించిన యిన్‌స్టిట్యూషన్స్ చాల వస్తున్నాయి. దానితో పాటు అడ్మినిస్ట్రేషన్‌లో ఉద్యోగాలు పెరగలేదు. దాని మీద సూపర్‌విజన్ చేయకపోతే పాడై పోతుంది. త్వరగా భర్తీ చేయడానికి సీనియారిటి లిస్ట్ యిమీడియెట్‌గా ఫైనలైజ్ చేస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి:—అదనంగా పోస్ట్ కావాలని పంపడం జరిగింది. అది కూడ ఫైనాన్స్ డిపార్టుమెంట్‌లో వున్నది. అది కూడ పరిష్కారం అయిపోతుంది.

Starting of Homeopathic Medical Collage in Rayalaseema

72—

*8749-Q.-Sri A. Venkateswarlu (Vinukonda):-Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state:

(a) whether it is a fact that the Government have decided to start a Homeopathic Medical College in Rayalaseema area;

(b) if so, the place at which it will be started and when ; and

(c) whether it is also a fact that Government are considering starting of post graduate courses in Homeopathy?

శ్రీ టి. హయగ్రీవాచారి:—(ఏ) అవునండీ.

(బి) హోమియోపతి వైద్య కళాశాలను 1981-82 లో కడపలో ప్రారంభిస్తారు.

(సి) కాదండీ.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— హోమియోపతి వగైరాలు బాగానే యిన్‌స్టిట్యూషన్స్ పెడుతున్నారు. విద్యార్థులు పాస్ అయినాక ఉద్యోగాలు లేక చాలమంది తిరుగుతున్నారు. వారి కొరకు ఏమి చేయబోతున్నారు?

శ్రీ టి. హయగ్రీవాచారి :— హోమియోపతిలోనే కాదు. అన్ని డిపార్టుమెంట్‌లలోను వున్నది. హోమియోపతి చదివిన వారికి ఒక అవకాశం వున్నది. ఊళ్ళలోకి పోయి ప్రాక్టీస్ చేసుకుంటే లాభం ఉంటుంది.

శ్రీ జి. మల్లికార్జునరావు :— హోమియోపతి చదివినవారు ఎంతమంది గ్రాడ్యుయేట్స్ ఉద్యోగం లేకుండా ఉన్నారు?

శ్రీ టి. హయగ్రీవాచారి :— ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మంత్రిగారు అన్నట్లుగా నిరుద్యోగం సర్వాంతర్యామిగానే వున్నది. అయితే హోమియోపతి పాస్ అయిన యువతీ యువకులకు కొంత తక్కువ జీతాలతోనయినా - యం. బి. బి. యస్, పోస్టు గ్రాడ్యుయేట్స్ స్థాయికంటే - కొద్దిగా తక్కువగానయినా యిచ్చే ప్రాతిపదికపై, గ్రామస్థాయిలో వైద్యాలయాలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పించడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? 8-40 a. m.

శ్రీ టి. హయగ్రీవాచారి :—రూరల్ హెల్తు వర్కర్సు పేరుతో వున్నది- అలోపతిలో కంటె హోమియోపతివారికి తక్కువ యిస్తున్న దానిని సమానం చెయ్యాలని ప్రయత్నిస్తున్నాం ; ఆ విధంగా కొంతమందికి అవకాశం దొరుకుతుంది.

ఆ బడ్జెట్ కు యీ బడ్జెట్ కు కొంత తక్కువవుంది. కనీసం సమానంగా ఎలవెన్సులు యిస్తే వారు వెళ్ళడానికి అవకాశముంటుందని, ఆ విషయం పరిశీలిస్తున్నాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ప్రశ్న నెం. 78 తరువాత తీసుకుందాం. ఆ మంత్రిగారు ఆలస్యంగా రావడానికి నా పర్మిషన్ తీసుకున్నారు.

Increase in Minimum Pension of State Government Employees

74—

*581—Q.–Sarvasri M. Omkas (Narasampet), N. Raghava Reddy and Smt. Mallu Swarajyam (Thungathurthy): —Will the Minister for Finance be pleased te state:

(a) whether it is a fact that the Minimum Pension of a Government Employee in Tamilnadu is Rs. 250/–per month and for the Central Government Employees it is Rs. 245/-plus 55 % DA. per month whereas in our State a pensioner is getting a minimum of Rs. 100/- plus 15 %DA per month only;

(b) if so, the reasons for the disparity;

(c) whether it is a fact that the pensioners have been representing for its enhancement ; and

(d) if so, the action taken thereon ?

Sri K. Prabhakar Reddy (Minister for Finance) :— (a) No, Sir. The minimum pension in Tamilnadu is Rs.100/–p.m. and in Central Govt. Rs,60/-p.m. In Central Govt., the relief admissible is 62 1/2% of pension subject to minimum of Rs. 62.50 and a maximum of Rs.312.50 p.m. In the case of those who retired on or after 31-9-77 and opted for the benefit of merger of D.A in pay and for those who retired after 30th April, 1979, the relief admissible is 42 1/2% of pension Snbject to a minimum of Rs 42.50 and a maximum of Rs. 212.50 p.m.

In our State, the minimum pension is Rs, 100/- p.m. The relief admissible on pensions under the State Govt,, is 25% of pension to those who draw pension upto Rs. 500/-p.m. and 20% of pension for those whose pension exceeds Rs. 500/-p.m. For this purpose, the pension includes original pension plus relief given from time to time upto 1-3-79 including the adhoc addition to pension given with effect from 1-1-75 and 1-3-79.

(b) Since there is no necessity for the Govt. of India and the State Govts. to follow uniform policy in these matters, the Govt. of India and the State Govt. decide these matters independently keeping in view the relevant factors and circumstances. In our State, we have followed the recommendations of the Pay Revision Commissioner. Hence the disparity.

(c) Yes, Sir.

(d) The State Govt. have followed the recommendations of the Pay Revision Commissioner and the total emoluments of a State Pensioner are better than those of a pensioner drawing corresponding amount of pension in the Govt of India or the Tamilnadu State. The Govt. does not proprose any further revision for the present.

శ్రీ ఎం. ఓంకార్ :—మంత్రిగారి ప్రశ్నలో ఎ-కి సమాధానం చెబుతూ ఒరకంగా లేదని, వివిధ రకాల తేడాలు, ఆ గ్రేడ్సు చెప్పారు, అయితే అక్కడ యీ గ్రేడ్సు అన్నింటినీ వారు కన్సాలిడేట్ చేసి, ఒక యూనిఫాం ప్రిన్సిపుల్ ఎడాప్ట్ చేసినట్లుగా ఆ ప్రభుత్వ నిర్ణయంగా పత్రికలలో ప్రకటించబడింది. నెలకు రూ. 250 కంటె తక్కువ వుండకూడదని తమిళనాడు ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వోద్యోగులకు రూ. 240 ప్లస్ 45 పర్సెంట్ కరువు భత్యం కలిపి వుండాలని—అది వారు లేటెస్టుగా తీసుకున్న నిర్ణయం, మంత్రిగారు ఇప్పుడు చెప్పినది వారు ఇంతకుముందు అమలు జరుపుతున్నదాని విషయం. కాబట్టి, ఆ ప్రభుత్వం తీసుకొన్న కొత్త నిర్ణయం దృష్ట్యా మీరు నిర్దుష్టంగా ఏమి ఆలోచించ దలచుకున్నారు ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—నా వద్ద వున్న సమాచారం ప్రకారం యిది లేటెస్టు పొజిషన్, మనం యిక్కడ పే రివిజన్ కమిషన్ నియమించడం పెన్షనర్స విషయం కూడా పరిశీలించమనడం, వారు చెప్పినది ఒప్పుకోవడం, రివైజ్ చెయ్యడానికి ఉత్తర్వులు యివ్వడం యిదంతా యిక్కడ చేశాము. ఏ రాష్ట్రప్రభుత్వంలో గాని, కేంద్రంలోగాని యీనాడు లేనన్ని సదుపాయాలు, సౌకర్యాలు మన రాష్ట్రంలో మనం యిస్తున్నాం. రిటైర్డ్ ఎంప్లాయీస్ ఇతర ఎంప్లాయీస్ వలె టెర్మినల్ బెనిఫిట్స, గ్రాట్యుయిటీ మొదలయినవన్నీ యిస్తున్నాం. ఇతర రాష్ట్రాలతో, కేంద్రప్రభుత్వోద్యోగులతో పోల్చి చూసినప్పుడు-మనం ఎక్కువ యిస్తున్నాం, అంతేగాక మనం యిక్కడ మాగ్జిమమ్ యింత అనే లిమిట్ పెట్ట లేదు. ఏ రాష్ట్ర ప్రభుత్వంతోను తీసిపోకుండా పెన్షనర్సకు మనం ఎక్కువ సదుపాయాలు, స్కేల్సు యితరత్రా అన్నీ కల్పిస్తున్నామని మనవిజేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పోలిక అటుంచి, మన రాష్ట్రంలోనే అందరికంటే తక్కువ పెన్షన్ వస్తున్న ఉద్యోగులు వున్నారు. మన రాష్ట్రంలో ఎక్స్-జాగీర్ ఎంప్లాయీస్‌కు, గవర్నమెంట్ ఎంప్లాయీస్‌కు యిస్తున్న పెన్షన్‌లో తేడా వుంది. కనీసం ఇక్కడైనా పెన్షన్ యూనిఫాం చెయ్యడానికి, యీక్వలైజ్ చెయ్యడానికి ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తున్నది ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—వాస్తవమే. మొదట గవర్నమెంటు ఎంప్లాయీస్‌కు, లోకల్ బాడీస్ ఎంప్లాయీస్‌కు, వివిధ సంస్థలకు సంబంధించిన ఎంప్లాయీస్‌కు మధ్య వ్యత్యాసం వుంటూ వుండేది. వివిధ రకాలుగా వుండేది. కొంతమందికి రూ. 80 లు కూడా పెన్షన్ వుండేది. అందుకే పే రివిజన్ కమిషన్ను పెన్షనర్స-రిటైర్డ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ విషయం కూడా

పరిశీలించమని ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఇప్పుడు మినిమమ్ రూ. 100 లు వున్నది. అంతకు తక్కువ లేదు. D. A. is also there 25% upto Rs. 500/- There is no limit for maximum. Over and above Rs. 500/-. It is 20%

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— ఎక్స్‌గ్రేషియా ఎంప్లాయీస్‌కు గవర్నమెంట్ ఎంప్లాయీస్‌కు మధ్య ఇప్పటికి పెన్షన్‌లో తేడా వుంది. ఈక్వలైజ్ చెయ్యలేదు.

Sri K. Prabhakar Reddy :—I will verify. I do not know. We are paying Rs. 100/-. This is the minimum.

శ్రీ పూల సుబ్బయ్య :—ఇతర గవర్నమెంట్ ఎంప్లాయీస్‌కు సంబంధించి అప్పుడప్పుడూ జరిగే డి.ఎ. పెంపుదల టీచర్సుకు అన్వయింపచెయ్యడం లేదు. ఆవిధంగా టీచర్సుకు కూడా ఆ పెంపుదలను అన్వయింపచేస్తారా ?

Sri K. Prabhakar Reddy :-We will consider it.

Upper Primary Schools Without Telugu Pandits

75—

* 8034-(C)-Q.-Sarvasri N. S. N. Reddy (Visakapatnam) and M. Venkaiah Naidu (Udayagiri) :—Will the Minister for Education be plased to state:

(a) the No. of Upper Primary Schools in the State without Telugu Pandits;

(b) whether it is a fact that the posts of Telugu Pandits and other teachers of recognised schools were admitted for aid automatically till 1979-80, if they were in existance without aid for five continuous years;

(c) whether it is also a fact that such posts were not admitted into aid from 1980-81; and

(d) whether the Government will make necessary provision and maintain the staeusquo ante?

విద్యాశాఖ మంత్రి (శ్రీ బి. వెంకట్రామ రెడ్డి) :—(ఎ) 3,456*

(బి) కాదండి.

(సి) కాదండి,

(డి) నిధులు అందుబాటులో ఉన్నప్పుడు పాఠశాలలకు సహాయం అనుమతించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఈ సమాధానం ఇప్పటికి రెండు సార్లు శాసన సభలో చెప్పారు. అప్పర్ ప్రైమరీ స్కూల్సులో 2,346 మంది తెలుగు పండితులు లేరంటే అక్కడ ఏమి చదువు సాగుతుంది? గతసారి అధ్యక్షుల వారు కూడా చెప్పారు. నిధుల కొరత తీరగానే పరిశీలిస్తాము అంటున్నారు. కొద్ది పోస్టు లైతే ఎదో సర్దుకోవచ్చును. ఇన్నిపోస్టులు ఖాళీ ఉన్నప్పుడు ఆర్థిక మంత్రిగారితో చర్చించాలి కదా. ఎప్పటి లోపల ఈ పోస్టులు భర్తీ చేస్తారు? 8-50 a. m.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—వెంకయ్య నాయుడుగారికి ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధఉంది. సంతోషం. మూడు సార్లు నేను చెబితే మూడు సార్లు దశల వారిగా పెరుగుతూనే వస్తున్నాయి. నేను చెప్పే సంఖ్య తగ్గుతూనూ వచ్చింది. 1981-82 సంవత్సరంలో రు. 5,53,130 ల ఖర్చుతో 70 పోస్టులు ఇస్తున్నాము. బి. ఇడి. మిగతా వాటికి 552 పోస్టులు రు 40,77,693 ల ఖర్చుతో ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది. ఏడవ తరగతి వరకు సెకండరీగ్రేడు ఉపాధ్యాయుడు తెలుగు చెబితే సరిపోతుందనే ఉద్దేశంతో రూలు ప్రొవైడ్ కావడం వల్ల ఈ విధంగా ఎడ్జస్ట్ చేసుకోవడం జరిగింది. 2,346 పోస్టులు పూర్తిగా భర్తీ చేయాలంటే రు. 2,47,17,456 లు సంవత్సరానికి ఖర్చు చేయవలసి ఉ టుంది. కనుక దీనిని దశల వారీ కార్యక్రమంగా చేస్తున్నాము. తప్పకుండా ఈ విషయం గమనంలో ఉంచో కుని ఇంకా ఎక్కువ కేటాయింపు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. మోహనరావు :—తెలుగు రాష్ట్రంలో తెలుగు పండితుల కొరత ఎట్లా వచ్చింది? తెలుగు భాషా సమితి పెట్టారు కదా దాని వల్ల ప్రయోజనం ఏమిటి?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి:—తెలుగు రాష్ట్రంలో తెలుగు పండితుల కొరత రాలేదు. డబ్బు కొరత వచ్చింది. అందుకే ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ జి. మల్లికార్జున రావు :—తెలుగు పండితులు లేని పాఠశాలల్లో ఆ పరీక్ష ఎగ్జంప్షన్ ఇస్తున్నారా? లేకపోతే ఏ విధంగా పాస్ అవుతారు?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—మనవి చేస్తాను. సెకండరీగ్రేడు టీచర్లు తెలుగు సబ్జక్టు టీచా చేసే ఏర్పాటు చేయడం జరిగింది. తెలుగు పండితులున్నారు కనుక వారిని అప్పాయింట్ చేస్తే బాగుంటుందని ఖర్చు చేసుకుంటూ వస్తున్నాం. విద్యా బోధనకు సంబంధించి వారు అనుకున్న ఇబ్బంది రావడం లేదు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—మెదక్ జిల్లాలో ఎన్ని ఖాళీలున్నాయి? మెదక్ జిల్లాలో రెండు మూడు లక్షల టీచింగ్ గ్రాంటు మిగిలి ఉంది. దానిని తెలుగు పండితులను వేసుకోడానికి ఎడ్జస్ట్ చేసుకోవచ్చునా?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—అఫ్ హేండ్‌గా మెదక్ జిల్లాలో టీచింగ్ గ్రాంటు మిగిలి ఉందని వారు చెబితే నోట్ చేసుకుని తగిన నిర్ణయం తీసుకోగలమే కాని ఇప్పుడు సమాధానం చెప్పడం కష్టం.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :—మంత్రులు సమాధానాలు చెప్పేటప్పుడు తెలుగు ఏ విధంగా మాట్లాడుతున్నారో చూస్తున్నాం. కొంతమందికి తెలుగు ఉచ్ఛరణ రాకుండా ఉంది.

శ్రీ కె. రోశయ్య :—జనార్ధన రెడ్డి గారు మంత్రులకే అన్వయించడం మంచిది కాదు. జనార్ధన రెడ్డి గారి స్నేహితులు కూడా అటువంటి వారు చాలా మంది ఉన్నారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :—మంత్రిగారి సమాధానంలో సెంకడరీ గ్రేడు టీచర్లకు తెలుగు అప్పగించాము అన్నారు. దాని వ్యవసానం చెబుతున్నాను. డబ్బు కొరత అన్నారు. అంజయ్యగారి హెలికాప్టరుకు ఎంత ఖర్చు అవదండి? ఈ దేశం మీద ఏమైనా ప్రేమ ఉందా? ఇంత దుబార ఖర్చు చేస్తున్నారు, మూడు కోట్లు సంపాదించ లేరా? ఇప్పటికైనా సంవత్సరం మూడు కోట్లు తీసుకుని తెలుగు పండితుల పోస్టులు భర్తీ చేస్తారా?

శ్రీ బి. వెంకటరామ రెడ్డి :—గౌరవ సభ్యులకు సమాధానం చెప్పాలంటే చాలా సామర్థ్యం కావాలి. అమ్నిబస్ క్వశ్చన్ వేశారు అమ్నిబస్ సమాధానం ఇవ్వాలి.

శ్రీ ఎం. ఓంకార్ :—పోనీ మిని బస్ సమాధానం ఇవ్వండి.

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—రు. 247 లక్షల ఖర్చు ఒక్క అప్పర్ ప్రైమరీ స్కూల్సులో పని చేసే తెలుగు పండితులను వేయడానికి అయ్యే ఖర్చు మాత్రమే అని గుర్తు పెట్టుకోవాలి. ఆర్థిక మంత్రి గారిని మేము అడిగేవి చాల ఉన్నాయి. వాటన్నింటిని టోటాలిటీ చూసుకోవాలి కొంత కొంత సర్దుకుంటూ వస్తున్నాం.

శ్రీ కె. వెంకటరామయ్య :—మన బడ్జెటులో అధిక భాగం విద్యకు కేటాయించినాము. అప్పటికి విద్యార్థులు నిరాశ, నిస్పృహాలతో బాధపడుతున్నారు తెలుగు నేర్చుకోడానికి కూడా ఇబ్బందులుంటున్నాయి. కనుక కొంత కేటాయింపు చేసి స్పెషల్ బడ్జెటునైనా పెట్టి ఈ కొరత తీర్చడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనకు మాకు ఇచ్చిన బలానికి ధన్యావాదాలు.

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :—దశల వారి కార్యక్రమంగా ఈ సంవత్సరం 70 పోస్టులు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఈ పద్ధతిలో పూర్తిగా భర్తీ కావడానికి 20—30 సంవత్సరాలు పడుతుంది, తెలుగు విషయమై సెకండరీ గ్రేడు టీచర్లు చెబుతున్నారని అన్నారు. హిందికి పండితులు లేరు. దానిని ఎవరు చెబుతారు? క్రొత్త భాష. విద్యార్థులు పరీక్ష ఎట్లా వ్రాయగలరు?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—ఆ విషయం ఆలోచిస్తున్నాం. తప్పకుండా తగిన ఏర్పాట్లు చేస్తాము.

శ్రీ కె. వి. చెన్న మల్లప్ప :—ఉపాధ్యాయుల లోటు తీర్చడానికి నిధుల సమస్య తీర్చడానికి ప్రభుత్వం వచ్చిన మొదటి రోజుల్లో ఏ విధంగా ఆర్థిక వనరులు సేకరించుకుంటూ పోయామో ఆ పద్ధతి అనుసరిస్తే ఆర్థిక పరిస్థితి బాగుపడుతుంది.

(జవాబు లేదు)

Raid by Vigilance Cell on Oil Mill in Bahadurpura

76—

*8655–Q.–Sarvasri Ch. Rajeswara Rao (Sircilla) Pool Subbaiah (Markapur) and D. China Mallaiah (Indurtay) :—Will the Minister for Labour and Civil Supplies to state:

(a) whether it is a fact that the vigilance cell conducted a raid on an oil mill in Bahadurpura area of Hyderabad on 21st June, 1981;

(b) whether the Jagdish Oil Mill was also raided;

(c) the quantity of palmolien oil meant for public distribution was recovered and the extent of which sold unauthorisedly; and

(d) the action taken by the Government thereon?

పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ జి. వెంకటస్వామి) :—(ఎ) కాదండి.

(బి) జగదీష్ ఆయిల్ మిల్లుపై 19-6-1981 న దాడి జరిపారు.

(సి) ఆ సంస్థ నుండి 3,28,480 కే. జి. ల ఆర్.బి.డి. పామోలిన్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకొన్నారు. 7 మంది చౌక ధరల దుకాణాల డీలర్లకు వుద్దేశించిన 2,060 కే. జి. ల పామోలిన్ ఆయిల్‌ను అనధికారిక వ్యక్తులకు జారీ చేసినట్లు కనుగొనడమైంది.

(డి) 1955 అవసర వస్తువుల చట్టం 6-ఎ విభాగం క్రింద హైదరాబాదు నగర కలెక్టరు గారికి ఒక నివేదిక సమర్పించబడింది. ఈ విషయంలో విచారణ జరిపి, హైదరాబాదు మిరాలమ్ చెరువు వద్దగల మెస్సర్స్ జగదీష్ ఆయిల్ మిల్ నుండి పట్టుకున్న ఆయిల్‌ను ప్రభుత్వ పరంగా జప్తు చేస్తూ ఉత్తరువులు జారీ చేయడానికి అది ఉద్దేశించబడింది. ఈ విషయంలో విచారణ జరుగుతున్నది.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :—19-6-81న పట్టుకున్నాం అన్నారు. ఆరు మాసాలైనది. ఇప్పటికి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి ఉత్తరువులు జారీ చేయడానికి ఆలోచన చేయడానికి విచారణ జరుగుతోంది. ఈ విధంగా ఆరు మాసాలైతే విజిలెన్స్ సెల్ వారు ప్రజలు సొమ్ము దుర్వినియోగం చేసేవారిపైన బ్లాక్ మార్కెటీర్లపైన చర్య తీసుకోగలరా? ఈ తాత్సారం చేయడం లోని రహస్యం ఏమిటి?

9-00 a. m. శ్రీ జి. వెంకటస్వామి :— ఒకసారి నా చేతిలో పడినతరువాత పోయే సమస్య లేదు. ఇంకొక ఉద్దేశ్యము లేదు పట్టడమే ఉద్దేశ్యము.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— 6 మాసాలైనా సరుకును స్వాధీనం చేసుకొనడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన ఉత్తర్వులు యివ్వలేదని మంత్రిగారి సమాధానములో వుంది. ఆలోచిస్తున్నామన్నారు. దానికి కారణమేమిటి?

శ్రీ జి. వెంకటస్వామి :— 19-6-81 అని డేట్ కూడా చెప్పాను. ఇప్పుడు నవంబరులో వున్నాము. 6 నెలలు ఎక్కడ అయింది? 6 ఏ క్రింద కేసు జరుగుతున్నది. చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ కి అధికారమివ్వబడింది. ఆయన నడిపిస్తున్నారు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— క్రిమినల్ యాక్షన్ తీసుకొనడానికి ఎందుకు ఆగాలి?

శ్రీ జి. వెంకటస్వామి :— ఆలస్యం ఎక్కడైనది? 6 ఎ విభాగము క్రింద హైదరాబాదు నగర కలెక్టరుగారికి ఒక నివేదిక సమర్పించబడింది. అంటే కేసు పెట్టాము. ఈ విషయంలో విచారణ జరిపి హైదరాబాదు మీరాలమ్ చెరువు వద్ద గల మెస్సర్స్ జగదీస్ ఆయిల్ మిల్లు నుండి పట్టుకున్న ఆయిల్ ను ప్రభుత్వ పరంగా జప్తు చేస్తూ ఉత్తర్వు జారీ చేయడానికి అది ఉద్దేశించబడింది. ఈ విషయంలో విచారణ జరుగుతోంది.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— అవసర వస్తువుల చట్టం 6 (ఎ) విభాగం క్రింద ప్రొసీడింగ్స్ అనేది సెపరేట్ గా ఇంట్రడ్యూస్ చేశారు. It is the District Collector who has to make an enquiry For that he has to issue notice to the person against whom the charge-sheet is laid, his explanation has to be filed and if he wants to adduce evidence, he must be given an opportunity. After taking all that, the Collector will finally pass orders whether he is confiscating the goods or not. Here again, there is and opportunity for appeal. కన్విక్షన్ ప్రొసీడింగ్స్ సెపరేట్. ఎస్సెన్షియల్ కమొడిటీస్ ఆక్టు క్రింద ప్రాసిక్యూషన్ చేయడం, మెజిస్ట్రేట్ కోర్టులో కేసు లాంచ్ చేయడం జరుగుతుంది. The 6 (A) proceedings are evidently pending before the District Collector. వారికి నోటీసు పోయి వుంటుంది. ఎక్వయిరీ వుంటుంది. తరువాత ఎవిడెన్స్ సేకరించడం జరుగుతుంది. నోటీసు సర్వ్ చేయడానికి రెండు నెలలు పడుతుంది. He takes time to file his explanation also.

శ్రీ కె. గోవిందరావు :— ఈ పామొలిన్ ఆయిల్ ని పట్టుకొన్న అధికారి ఎవరు? వారు అదే స్థానములోనే వున్నారా? ఎక్కడైనా బదిలి అయినారా!

శ్రీ జి. వెంకటస్వామి :— అక్కడనే వున్నారు. ఆ పేరు నా దగ్గర లేదు, కావాలంటే వారికి యిస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య :— రెయిడ్ చేసి కేసును పట్టుకొన్నారా లేదా!

శ్రీ జి. వెంకటస్వామి :—పట్టుకొన్నాము. పేరు రేపు ఇంపుస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య :—అసలు వారికి ఎంత ఆయిల్ వచ్చింది ? అన్ ఆథరైజ్డుగా అమ్మారనేదాన్ని బట్టి కేసు బుజువు అయినది. వారికి 100 కిలోలు యిచ్చారంటే దానిలో 50 కిలోలు అన్ ఆథరైజ్డుగా అమ్మారు అంటే ఆ 50 కిలోలు సొంతానికి అమ్ముకొన్నట్లే కదా. కేసు బుజువైనట్లే కదా. ప్రాసిక్యూషను చేసారు? చేస్తే ఎప్పుడు ప్రాసిక్యూషన్ నోటీసు యిచ్చారు ?

శ్రీ జి. వెంకటస్వామి :—లీగల్ పొజిషన్ మంత్రి అయ్యపురెడ్డిగారు చెప్పారు కదా. 6 ఎ విభాగం క్రింద ప్రాసిక్యూషన్ నోటీసు సర్వ్ చేశాము.

శ్రీ పూల సుబ్బయ్య :—చేస్తే ఎప్పుడు చేశారు ?

శ్రీ జి వెంకటస్వామి :—ఆ సంస్థనుండి 3,28,480 కిలోల ఆర్. బి.డి పామోలిన్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకొన్నారు. 7 మంది చౌక ధరల దుకాణాల డీలర్లకు ఉద్దేశించిన 2,060 కిలోల పామోలిన్ ఆయిల్‌ను అనధికారిక వ్యక్తులకు జారీ చేసినట్లు కనుగొనడమైంది. (డి) 1955 అవసర వస్తువుల చట్టం 6 (ఎ) విభాగం క్రింద హైదరాబాదునగర కలెక్టరుగారికి ఒక నివేదిక సమర్పించ బడింది. ఈ విషయంలో విచారణ జరిపి హైదరాబాదు మీరాలం చెరువు వద్ద గల మెస్సర్స్ జగదీస్ ఆయిల్ మిల్‌నుండి పట్టుకున్న ఆయిల్‌ను ప్రభుత్వ పరంగా జప్తు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడానికి అది ఉద్దేశించబడింది. ఈ విషయంలో విచారణ జరుగుతున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అయ్యపురెడ్డిగారు లిగల్ పొజిషన్ చెప్పారు. అట్లాగే 80 బస్తాల సిమెంటు పట్టుకొంటే జిల్లా కలెక్టరుకు హాండ్ ఓవర్ చేసి ప్రజలకు డిస్ట్రిబ్యూట్ చేశారు. కలెక్టరుకు సమర్పించడానికి ఉద్దేశించబడిందని మంత్రిగారు అన్నారు. దానిని మార్కెటు పరం చేసి అమ్మడానికి ఏమి అడ్డము వచ్చింది ? నేషనల్ సెక్యూరిటీ ఆర్డినెన్సు క్రింద వారని ఎందుకు బుక్ చేయలేదు ? ప్రజలకు ఉపయోగించవలసినది ఇట్లా అన్ ఆథరైజ్డుగా అమ్మడం తప్పు కాదా ?

శ్రీ జి. వెంకటస్వామి :—నా దగ్గరున్న సమాచారమును మెంబర్లకు యిచ్చాను. ఇంకా ఫర్దర్ ఇన్ఫర్మేషన్ అడుగుతున్నారు. ఎట్లా పట్టుకున్నారు ? దానిని ఏమి చేశారు ? అంటున్నారు. ఇప్పుడున్న ఇన్ఫర్మేషన్ యిచ్చాను. వివరంగా కావాలంటే రేపు అంద చేస్తాను.

శ్రీ కె. వెంకట్రామయ్య :—నిఘా విభాగం దాడి చేసి పట్టుకొన్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. 6 (ఎ) క్రింద ఎసెన్షియల్ కమాడిటీస్ క్రింద తీసుకొనే చర్యతోపాటు క్రిమినల్ యాక్షన్ కూడ తీసుకొనేదానికి ఎలాంటి బార్ లేదు, అట్లా తీసుకొన్నప్పుడే పేదవారికి సహాయం చేయడానికి అవకాశం కల్గుతుంది కనుక క్రిమినల్ యాక్షన్ కూడా తీసుకుంటారా ?

శ్రీ జి. వెంకటస్వామి :— తప్పకుండా.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—ఇంత, విస్తృతస్థాయిలో ఈ పామోలిన్ అయిల్‌ని ఎక్కడనుండి దిగుమతి చేసుకొన్నారు? కలెక్టరుగారు ఎప్పుడు నివేదిక యిచ్చారు? నివేదిక యిస్తూ ఈ వ్యక్తిని అరెస్టు చేశారా లేదా? ఎక్కడనుంచి దిగుమతి అయింది?

శ్రీ జి. వెంకటస్వామి :— మెంబర్ కొంత కన్‌ఫ్యూజన్‌గా వున్నారు అయన సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఆయిల్ లారీలలో విశాఖపట్టణంనుంచి తీసుకోవస్తున్నారు. దానిపైన ఎంక్వయిరీ చేయడం జరుగుతున్నది. అయిల్‌ని సిటీకి సప్లయి చేసేది అయనే. సివిల్ సప్లయిస్ ఆయిల్ కాబట్టి వివరంగా తనిఖీ చేయాలి. ఎంత అయిల్ తీసుకు వచ్చారు? ఎంత డిస్ట్రిబ్యూట్ అయింది? అయన ఎంత బ్లాక్‌మార్కెట్ చేశారు? అనేది వివరంగా తనిఖీ జరుగుతుంది. డిపార్టుమెంటు తరుపునుంచి గట్టి చర్య తీసుకొనటం జరుగుతుంది. మెంబర్స్ అనుమాన పడే అవకాశం లేదు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— దీనిలో డిస్‌క్రెపెన్సీ వుంది మంత్రిగారు సమాధానం యిస్తూ మూడుసార్లు చెప్పారు, మూడు లక్షల చిల్లర గల ఆయిలు రెండువేల జనాభాకు పంచకుండా ఆపుకున్నారని, మిగిలించుకున్నారని రెండవసారి వెంకయ్యనాయుడు గారికి సమాధానమిస్తూ యీ లారీ ఓనరు కాంట్రాక్టరు, తెచ్చి దాచుకున్నాడని, మంత్రిగారు యిట్లా హౌస్‌ను పెడదోవన పెడితే ఎట్లా? ఎసెన్సియల్ కమొడిటీస్ డిస్ట్రిబ్యూషనుకు సంబంధించి మంత్రి వర్యుల మీద కేబినెటు మీద చాలా అనుమానాలు వస్తున్నాయి. పట్టుకున్న సిమెంటు డీలర్సును వదిలి......

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :— సూటిగా ప్రశ్న వేయండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— సూటి ప్రశ్న ఎందుకు? విదేశాల నుండి తెచ్చుకునేది ఇందుకేనా? బ్లాకుమార్కెటు చేశాడు గాబట్టి అతనిని ఒక నిమిషములో అరెస్టు చేసి యివాళ పోలీసు స్టేషనులో పెట్టాలి, లేకపోతే దీనితో మంత్రిగారికి ఏదో సంబంధం వుందనే అనుమానం వస్తుంది. ఇవాళనే అరెస్టు చేయాలి.

శ్రీ జి. వెంకటస్వామి :— నేను విశ్వాసం యిప్పిస్తున్నాను. జనార్ధన రెడ్డి గారికి ఎంత తీవ్రంగా వుందో వారికంటే మాకు ఎక్కువే వుంది గాని తక్కువ లేదు. చట్టం ప్రకారం పోవలసి వస్తుంది. అతను క్లెం చేశాడు, మీ అయిలును మీరే పట్టారని, సివిల్ సప్లయిస్ కార్పొరేషను ఆయిలును పెట్టారని. దానిమీద విచారణ జరుగుతుంది. అది రుజువులు అయితే తప్పకుండా జైలులో పెడుతాము.

శ్రీమతి జి. ధనసూర్యావతి :— స్వాధీనం చేసుకున్న నూనెను మిగిలిన నూనెను ప్రజలకు డిస్ట్రిబ్యూట్ చేయడానికి అవకాశం వుంది. ఏ ప్రాతిపదిక మీద డీలర్సు అమ్ముతున్నారు, పేద వర్గాలకు అన్యాయం జరుగుతున్నది. మాత్రం సరిగా ఇవ్వడం లేదు. ఇప్పటికైనా మంత్రిగారు చర్య తీసుకొని వారికి చాలినంత యిప్పిస్తారా?

శ్రీ జి. వెంకటస్వామి :— ఈ డిస్ట్రిబ్యూషను విషయం గురించి కొంత మిస్ అండర్ స్టాండింగ్ వుంది. సివిల్ సప్లయిస్ ఏరేంజ్‌మెంట్ కలెక్టర్లకు అధికారం యిచ్చింది, అక్కడ ఎం.ఎల్.ఏ.లు, ఎం.పి.లు జిల్లాపరిషత్తు చైర్మన్, సమితి ప్రెసిడెంట్స్‌కు సర్వించుటకు అధికారాలు వున్నాయి. జి.వో. యిష్యూ చేయడం జరిగింది. అసెంబ్లీ ప్రారంభం అయిన తరువాత మరొకసారి చెప్పాం. కలెక్టర్లకు అధికారం యిచ్చాము, పోయిన సంవత్సరం 12 వేల టన్నుల ఆయిలు వస్తే ఈ సంవత్సరం 4 వేలకు తగ్గింది. అన్ని చోట్లలో డిస్ట్రిబ్యూట్ చేయాలి. అందరు కలెక్టర్లను కనుగొని యావరేజ్‌గా డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సుకు తాలూకా లెవలుకు పంపించాలని ఆదేశాలు యిచ్చాము. కలెక్టర్లకు అధికారాలు వున్నవి. తహసిల్దార్లు, డి.ఎస్.ఓ. ల ద్వారా గట్టిగా డిస్ట్రిబ్యూషను చేయాలని ఉత్తర్వులు జారీ చేశాము.

శ్రీ కె. గోవిందరావు :— మంత్రిగారి సమాధానం చెబుతూ ఈ ఆయిలు అంతా సివిల్ సప్లయిస్ కార్పొరేషనుది అని చెప్పారు.

శ్రీ జి. వెంకటస్వామి :— నేను చెప్పలేదు. ఆయన సివిల్ సప్లయిస్ కంట్రాక్టరు గాబట్టి అతను క్లెయిం చేస్తున్నాడు, యిది సివిల్ సప్లయిస్ ఆయిలు అని చెబుతున్నాడు.

శ్రీ కె. గోవిందరావు :— సీజ్ అయిన తరువాత ఆయిలు తీసుకున్న తరువాత మామూలు కాంట్రాక్టరు పోషించవలసిన అవసరం ఏముంది? ఇంకొక కాంట్రాక్టరుకు లాభాలు చేకూర్చి బ్లాకులో అమ్ముకోవడానికి అవకాశం యిచ్చే బదులు డైరెక్టుగా సివిల్ సప్లయిస్ ద్వారా చేయడానికి యిబ్బంది ఏముంది ?

శ్రీ జి. వెంకటస్వామి :— ఆలోచించాము కాని పెద్ద ఎత్తున విభాగాలు పెట్టాలి ; వైజాగ్ నుండి రాష్ట్రం మొత్తంలోని అన్ని చోట్లకు లారీలు త్రిప్పడానికి. ఇంకా ఆలోచన చేస్తున్నాము. అట్లా చేస్తే మిడిల్ మెన్ మోసం చేయడానికి వీలుండదని ఆలోచన చేస్తున్నాము.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— ఈ దుర్మార్గాన్ని నిర్వహించిన పెద్ద మనిషి ప్రభుత్వ కాంట్రాక్టరు అని మంత్రిగారు చెబుతున్నారు. అందులో ప్రభుత్వానికి స్పష్టంగా ప్రైమాఫేసియా కేసు వుంది. ఎసెన్షియల్ కమొడిటీస్ యాక్టు ప్రకారం ప్రొసీజరు అవసరముందని లా మినిస్టరుగారు చెప్పారు. దానిని త్వరితగతిని చేయవచ్చు. అంతేగాకుండా వెంకట్రామయ్యగారు చెప్పినట్లు ఐ.పి.సి. క్రింద తక్షణమే అరెస్టు చేయవచ్చు, జైలులో పెట్టవచ్చు, అతను యాంటిసిపేటరీ బెల్ తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఈ తాత్సారం ఎందుకు ? ప్రివింటివ్ యాక్టు క్రింద జైలులో పెట్టవచ్చుగాని సివిల్ యాక్షను పేరట ఎసెన్షియల్ కమొడిటీస్‌కు సంబంధించి కలక్టర్లకు అధికారం యిచ్చామని అయిదు మాసాలు డిలే చేయడం వల్ల యిట్లా దుర్మార్గం చేసినవారికి డిటరెంటు పనిష్‌మెంటు వుంటుందనే భయం లేకుండా పోతుందని నా విమర్శ. ఇట్లా తాత్సారం ఎందుకు చేస్తున్నారు ? ప్రివెంటివ్ చట్టం క్రింద వెంటనే యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ జి. వెంకటస్వామి :— ఆ హించ్ వుంది ఏదైతే క్లెయిం చేస్తున్నాడో, నాది కాదు సివిల్ సప్లయిస్ ఆయిలు అని. అది తనిఖీ జరుగుతున్నది. అయిన తరువాత తప్పకుండా చేస్తాము. ఒక కే.జీ. కనబడితే జైలులో వేస్తాము.

శ్రీ వి. సన్యాసినాయుడు :— సివిల్ సప్లయిస్ది అని మిల్ ఓనరు చెబుతున్నాడన్నారు. ఎఫ్.ఐ.ఆర్. అనేది మొదటి రిపోర్టులో కనుగొన్నారా? ఇంత భారీమొత్తములో ఆయిలు స్వాధీనం చేసుకున్నప్పుడు ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? దానికి రికార్డు వుందా? లేకపోతే అంత భారీ మొత్తములో ఆయిలు వుంచడం నేరం కదా, ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ జి. వెంకటస్వామి :— రాజేశ్వరరావుగారు అడిగిందే గౌరవసభ్యులు అడిగారు. జవాబు చెప్పాను, ఆ ఫిగర్సు తనిఖీ చేయడం జరుగుతోంది, వైజాగ్ నుండి ఎంత తీసుకున్నాడు, ఇక్కడ వుండే డీలర్సుకు ఎంత డిస్ట్రిబ్యూట్ చేశాడు, మిగిలింది బ్లాక్ చేశాడా ఏమిటి అనేది తనిఖీ చేయడం జరుగుతోంది, అది ప్రూవ్ అయ్యేవరకు కేసు పెట్టడం కష్టం.

శ్రీ పి. సుబ్బయ్య :— ఆ కాంట్రాక్టరు పేరు ఏమిటి?

Sri G. Venkataswamy :— Sri Ramnivas s/o Jamulal, partner of the firm and Sri Bhagawandass s/o Ramkaran, its manager were arrested.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అరెస్టు చేశామని చెబుతున్నారు. తెలుగులో చెప్పలేదు. ఇంగ్లీషులోనే చెప్పండి.

Sri G. Venketaswamy :—The Vigilance Cell Officers did not raid any oil mill at Bahadurpura area on 21–6–1981. On reliable information, M/s. Jagadish Oil Mills, Mir Alam Tank Road, Hyderabad, the Transport and Handling Contractor of RDD Pamolene Oil and rapeseed oil meant for distribution to the public through Fair Price Shops in the public distribution system, was indulging in clandestine business of the selling the oils in black-market, contrary to the conditions and deriving illegal profits, the premises of the said firm was surprised by the Vigilance Cell Officers on 19–6–1981.......

## Middle Men In Purchasing Of Wool

77—

*8167—Sri M. Jayaramulu (Wanaparthy) :—Will the Minister for Handlooms & Textiles be pleased to state :

(a) whether it is a fact that middle men are purchasing the wool at cheaper rates from the shepherds and selling the same for higher rates to the wool industrialists ; and

(b) whether there is any proposal to protect both the shepherds and the industrialists from the middle—men ?

శ్రీ బి. రాందేవ్ (పశు సంవర్ధన శాఖ మంత్రి) :— (ఎ) అవునండి.

(బి) గొర్ల కాపరుల సంక్షేమాన్ని చూచే నిమిత్తం రాష్ట్రంలో ఉన్ని వ్యవహారాల బోర్డును ఒక దాన్ని స్థాపించే ప్రతిపాదన ఉన్నది.

శ్రీ యం. జయరాములు:—మంత్రిగారు ఏకు సమాధానం చెబుతూ అవునండి అన్నారు. గొర్రెల పెంపకందారుల నుంచి దళారీలు చాలా చౌకగా కొంటున్నారని అన్నారు. వారు ఏధరకు కొంటున్నారు, ఎంతకు అమ్ముతున్నారు ?

శ్రీ బి. రాందేవ్ :—4 రూపాయలకు కొని 8 రూపాయలకు అమ్ముతున్నారు. వారు క్యాష్ ఇవ్వకుండా నేసిన కంబళ్ళు ఇస్తున్నారు. వెయిట్ చేయకుండా ఒక పీస్‌కు ఇంత అని ఇస్తున్నారు. అందుచేత ఉన్ని వ్యవహారాల బోర్డు వేయాలని ఉంది. అది ఇప్పుడు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో ఉంది. వారు ఫైనాన్సు డిపార్టుమెంటుకు పంపించారు. ఆబోర్డుకు 51 లక్షలు అవసరమని అంటున్నారు. దానికి తగ్గించాలని ఫైనాన్సు డిపార్టుమెంటువారు అంటున్నారు. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు, టెక్స్‌టయిల్ మినిస్టరుకు దీనిని తొందరగా ఎక్స్‌పిడెట్ చేయమని చెబుతాను.

శ్రీ యం. జయరాములు :—2 రూపాయలకు కొని బాంబేకు ఎక్స్‌పోర్టు చేసి 16 రూపాయలకు అమ్ముతున్నారు. గొర్రెల పెపకందారులు చాలా నష్టపోతున్నారు. మహబూబ్‌నగర్‌లో ఉన్ని మిల్లు ఉంది. అది సిక్ యూనిట్. వనపర్తిలో ఒక ఉన్ని మిల్లుపెట్టండి. ఆచుట్టుప్రక్కల కొన్ని లక్షల గొర్రెలు ఉన్నాయి. అందుచే అటువంటి పథకం ఏమైనా ప్రభుత్వం దగ్గర ఉందా ?

శ్రీ బి. రాందేవ్ :—మహబూబ్‌నగర్‌లో ఉన్ని మిల్లు పని చేస్తున్నది. దాని కెపాసిటి రోజుకు 1000 కిలోలు. గౌరవసభ్యులు చెప్పినటు దళారీలు గొర్రెల పెంపకందారులనుఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. అందుకే ఉన్ని వ్యవహారాల బోర్డును ఏర్పాటు చేయాలని అనుకొంటున్నాము.

శ్రీ కె. వి. చెన్నమల్లప్ప :—రాష్ట్రంలో దాదాపు 60 లక్షల గొర్రెలు ఉన్నాయి. గొర్రెలనుంచి సంవత్సరానికి రెండుసార్లు ఉన్ని కట్ చేయకపోతే అవి చచ్చి పోయే ప్రమాదం ఉంది. పోయిన ప్రభుత్వానికి నేను చెప్పినప్పుడు 6 ఉన్ని మిల్లులను స్థాపిస్తామని అన్నారు. మంత్రిగారు ఇప్పుడు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుతో చర్చలు జరుపుతున్నామని అన్నారు, అప్పటికి ఇప్పటికి 2 సంవత్సరాలు అయింది ఆ ప్రభుత్వం చెప్పి. 2 సంవత్సరాల క్రితం వాగ్దానం చేసినా ఇంకా దానిని గురించి సంప్రదింపులు చేస్తున్నామని అంటున్నారు ఏమిటి ?

శ్రీ బి. రాందేవ్ :—తొందరగా చేస్తామని చెబుతున్నాను కదా.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—మెదక్ జిల్లాలో 6 ఊల్ కోఆపరేటివ్ సొసైటీ సెంటర్సు ఉన్నాయి. వారు గొర్రెల పెంపకందారుల నుంచి ఉన్నిని

ఏ ధరకు తీసుకుంటున్నారు ? ... ధరకు అమ్ముతున్నారు ఈ సొసైటీలు కంబళ్ళు కూడా ... ఏ ధరకు కొంటున్నారో చెబుతారా ?

శ్రీ బి. రాందేవ్ :— ... జిల్లా ... తెలియదు. వారు చెప్పేది తెలుసుకొని ఆ డిటెయిల్స్ తీసుకొని వారికి చెబుతాను.

శ్రీ సి. జనార్దన రెడ్డి :— మన రాష్ట్రంలో మీకు ఎంత ఉన్ని వస్తున్నది. మన రాష్ట్రం నుంచి ... ఈ నుండి ... పోతున్నదా ? అది ఇతర రాష్ట్రాల ... చేస్తున్నారా ?

Sri B. Ramdev :— There are 30 lakhs of wool bearing sheep in Rayalaseema areas. It is estimated that these sheep will yield 12.53 lakhs K. G. s of wool annually. వారు అడిగిన రెండవ ప్రశ్నకు నా దగ్గర సమాధానం లేదిప్పుడు

9-30 a. m. Questions No. 78 and 79 postponed.

INCONVENIENCES TO MERCHANTS IN DUGGIRALA MARKET YARD

80—

* 8815-Q-Sri G. Mallikarjuna Rao (Gurzala).—Will the Minister for Marketing be pleased to state:

(a) whether it is a fact that merchants had refused to purchase turmeric at Duggirala Market Yard on account of certain inconveniences ;

(b) the steps taken by the Government to remove those inconveniences ;

(c) whether merchants are purchasing turmeric at present ; and

(d) if not, the steps taken by the Government in this regard ?

మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ ... హెచ్. ... ) :— (ఏ) అవునండి. దుగ్గిరాల మార్కెట్ యార్డులో నీరు నిలిచి ఉంటున్నదనీ, యార్డును చదునుచేయడం మరి కొన్ని తూకపు షెడ్లు నిర్మించడం వంటి వసతులు వాయిదాలు చేపట్టాలనే కారణంగా వర్తకులు 27—8—81 నుండి అక్కడ పసుపును కొనుగోలు చేయడం నిలిపివేశారు

(బి) దుగ్గిరాల మార్కెట్లో ఈ క్రింది పనులకు ప్రభుత్వ అంచనాలను మంజూరుచేసింది :

(i) యార్డును కంకరతో చదునుచేయడం. రూ. 1.87 లక్షలు

(ii) లోపలి రోడ్లను కంకరతో ఎత్తుచేయడం. రూ. 0.89 లక్షలు

(iii) లోపల డబ్ల్యుబిఎమ్ రోడ్లను వేయడం, రూ. 1 21 లక్షలు
(iv) ప్రక్క మురికినీటి కాలువలను నిర్మించడం రూ. 1 28 లక్షలు
(v) బహిరంగ ప్లాటుఫారాలను నిర్మించడం. రూ. 0.20 లక్షలు
మొత్తం రూ. 5.45 లక్షలు

పై పనులకు టెండర్లను కోరడం జరిగింది. అవి అందాయి. అవి పరిశీలనలో వున్నాయి. టెండర్లను ఖరారు చేసిన వెంటనే పనులు చేపట్ట బడతాయి. (సి), (డి) 23-9-1981 తేదీనుండి వర్తకులు దుగ్గిరాల మార్కెటులో పసుపు కొనుగోలు చేయడం తిరిగి ప్రారంభించారు. అప్పటినుండి ఆ వ్యవహారాలు సాఫీగ కొనసాగుతున్నాయి.

శ్రీ జి. మల్లికార్జునరావు:- అప్పటివరకు ఎంత కొన్నారు. ఎంత నిల్వ ఉంది ? మార్కెటుకి వచ్చేది ఇంకా ఎంత ?

శ్రీ సి హెచ్. హనుమయ్య:— మొత్తం ఎంత అని లెక్కలు తీయలేదు. గాని మొత్తము మీద మార్కెటు యార్డునకు వచ్చినది అంతా కొంటున్నారు.

శ్రీ పూల సుబ్బయ్య:— అక్కడ డిస్ట్రెస్ సేల్సు అనికొంటున్నారు. కారు చౌకగా కొంటున్నారు. 250 రూపాయలకన్న ఎక్కువ కొనడం లేదు. అందు చేత పసుపు రైతులు చాల నష్టపోతున్నారు. వారిని ఎట్లా రక్షిస్తారు ?

శ్రీ సి హెచ్. హనుమయ్య:— మొత్తం దేశం అంతా 200, 250 రూపాయలకన్న ఎక్కువ లేదు. కాని రైతు నిలవ చేసుకోడానికి సిద్ధముగా ఉంటే మేము 75 శాతము అప్పు ఇస్తాము. ఇంకా ఎక్కువ రోజులు నిల్వ పెట్టుకుంటే 6 శాతము అదనంగా ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాము.

శ్రీ పూల సుబ్బయ్య — మీరు 50 శాతము రేటు ఇవ్వండి. మీరు తరువాత రేటు వచ్చినప్పుడు అమ్మి రైతుకి ఇవ్వండి.

శ్రీ సి హెచ్. హనుమయ్య:— మేము 75 శాతము అప్పు ఇస్తాము. అంటున్నాము. ఇంకా ఎక్కువ పెట్టుకుంటే 6 శాతము ఇస్తాము అన్నాము.

శ్రీ పూల సుబ్బయ్య:— మీరు చెప్పినది అక్కడ అమలు జరగడంలేదు. డబ్బులేదు అని వారు నిరాకరిస్తున్నారు. ఇది నా దృష్టికి వచ్చింది.

శ్రీ సి హెచ్. హనుమయ్య:— అట్లాంటి కేసు ఏదైనా నా దృష్టికి తీసుకువస్తే నేను చేయడానికి సిద్ధముగా ఉన్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— ఇది ఎక్స్‌పోర్టు కాకపోవడంవల్ల ఇబ్బంది కలుగుతోంది. అందుచేత మీరు డైరెక్టుగా రైతులకే లైసెన్సు ఇస్తే ఇబ్బంది ఉండదు కదా ?

శ్రీ సి హెచ్. హనుమయ్య:— ఎక్స్‌పోర్టు ఎస్. టి. సి. వారే చేయవలసి ఉంది. ఎక్స్‌పోర్టు డ్యూటీ కూడా తీసివేయడం జరిగింది. మార్కెటింగ్ కమిటీ ఎక్స్‌పోర్టు చేసే దానికి అవకాశం లేదు. ఎస్. టి. సి. గాని ఎవరైనా గాని చేయాలి.

శ్రీ పూల సుబ్బయ్య:-మార్కెటు రేటు తక్కువగా ఉంది. మార్కెటింగు కమిటీవారు దీనిని కొని ఎన్.టి.సి.కి ఇస్తే బాగుంటుంది అట్లా చేస్తారా ?

శ్రీ సి హెచ్. హనుమయ్య:— రైతుకి సరి అయిన రేటు వచ్చేట్లు చేయడమే మార్కెటింగ్ కమిటి చేస్తుందిగాని బఫరు స్టాకు కొనేదానికి వారికి లేదు.

## Increase of period for Medical Degree Courses

73-

*8568—Q —Sri A. Mohan Reddy (Tamballapalli) :— Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether the Government are considering to increase three months for the course on Childrens diseases in the five and half years Medical Degree Courses ; and

(b) whether it is a fact that 45% of the patients who visit doctors are children in the country ?

(ఆరోగ్య శాఖ మంత్రి) శ్రీ ఎ. మదన్ మోహన్ :—(ఎ) లేదండి.

(బి) లేదండి

శ్రీ ఎ. మోహన్ రెడ్డి:—పిల్లలు 45 శాతము లేక పోయినా కొంత శాతము ఉండవచ్చు. ప్రత్యేకమైన కోర్సు పెట్టి చేస్తే బాగుంటుందని కోరుతున్నాను అట్లా చేస్తారా?

శ్రీ ఎ మదన్ మోహన్:—అది పాత కరిక్యులమ్‌లో ఇదివరకే ఇన్‌క్లూడ్ అయింది. అదనంగా పెట్టే అవసరం లేదు.

Mr. Deputy Speaker:—The Short–Notice Question is postponed at the request of the Member.

Sri K. Govinda Rao :—Till what time Sir ?

Mr. Deputy Speaker:—One of the signatories has asked for postponement and it is posted for 18th,

## WRITTEN ANSWERS TO QUESTIONS

### Pumping of Nagarjunasagar Water To Cumbum Tank.

61—

6682 Q.— Sri Poola Subbaiah:— Will the Chief Minister be pleated to state:

(a) whether it is a fact that the Government have decided to pump water from Nagarjunasagar Right Canal at Dupadu to Cumbum tank, Prakasam district; and

(b) if so, the steps taken by the Government in this regard?

A.—

(a) No, Sir.

(b) Does not arise.

### Non-Maintenance of the Musi Project Ayacut Development Roads and canal roads in Nalgonda District.

62—

6204 Q.—Sarvasri N. Raghava Reddy and A. Lakshminarayana: Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Musi Project Ayacut Development roads and canal roads in Nalgonda district are in a very bad condition for want of maintenence for the last several years, resulting in hardships for the movement of vehicular traffic;

(b) whether it is also a fact that the Executive Engineer when enquired had stated, that no funds have been allotted for this purpose;

(c) whether steps will be taken to allot funds for the maintenance of the said roads;

(d) if not, whether steps will be taken to hand over these roads either to the Zilla Parishad or to the Roads and buildings Department; and

(e) if so, when?

A.—

(a) Yes, Sir. Only emergent repairs are being carried out for want of funds to take up extensive maintenance works.

(b) Yes, Sir.

(c), (d) and (e) In view of non-availability of funds to meet the expenditure on maintenance of Musi Project ayacut roads, canal roads, etc., the Chief Engineer (Medium Irrigation) has been asked to obtain the views of the Chief Engineer (R.& B.) and the Chief Engi-

neer, Panchayati Raj for transfer of roads under Musi Project in Nalgonda district on which the Road Transport Corporation and Private Buses are plying for maintenance by the respective Departments. On receipt of the report from the Chief Engineer (Medium Irrigation) Government will consider further course of action as deemed fit.

Transfer of Valmiki and Boya Tribes from B.C. List to S.C. and S.T. List

63—

8177 Q.— Sri M. Jayaramulu :— Will the Chief Minister be pleased to state:

(a) whether the Government have recognised that 'Valmiki' and 'Boya' tribes in the State are one and the same and, that they are not different; and

(b) whether it is also a fact that Honouradble Chief Minister gave an assurance to the representatives of 'Valmiki' and 'Boya' tribes that he would direct the Government to transfer 'Valmiki' and 'Boya' tribes from Backward Classes list to Scheduled Castes and Scheduled Tribes list?

A.—

(a) No., Sir. Valmiki community in Scheduled areas of the State is included in the list of Schedpled Tribes. Valmiki, Boya outside the scheduled areas is included in Group -A of the list of Backward Classes.

(b) No, Sir. The question of transfer of Valmiki and Boya communities from the list of Backward Classes to the list of Scheduled Castes or Scheduled Tribes does not arise as the communities do not fulfil the criteria prescribed by Government of India in this regard.

Benami Loans Without The Knowledge of Ryots by The Co-operative Society at Hathinoor.

64—

6801 Q.— Sri Ch. Vittal Reddy:— Will the Ministar for Co-operation be pleased to state:

(a) whether it is a fact that benami loans of 2 1/2 of lakh rupees were issued in the names of ryots (Sikandarpur and Narsanagevala palli) village in Narasapur taluk, Medak district and if so the action taken in the matter;

(b) whether steps will be taken to issue order for immediate and through enquiry in the presence of ryots against the concerned

officers, Presidents of the Co-operative Societies and the Members of the Executive Body, who are involved in issuing the benami loans with out the knowledge of the ryots; and

(c) if so, when the enquiry will be completed?

A.—

(a) There is no village by name Narsanagevalapally in Narsapur taluk of Medak district. There is however a village by name Nagulpally in Narsapur taluk. No loans were issued in the names of ryots (Sikandarpur and Nagulpalli) and minors by the Primary Agricultural Credit Society, Sikandrapur and Primary Agricultural Credit Society. Nagulpalli in Narsapur taluk according to the statutory enquiry got conducted into thr affairs of the above 2 societies on 18th April 1979 and 23rd November, 1978 respectively. No. loans were issued to the members of the abovesocieties after the condnct of enquiries.

(b) On the represntation, dated 19th September, 1980 of Sri Ch. Vittal Reddy, M.L.A ,Narsapur,the Division l Co-operative Officer, Medak has orderd a statutory enquiry on 29th September, 1980 into the affairs of the above 2 societies with special reference to the whole transaction of sanction, disbursement and collection of loans from the members of the said societies. The enquiry reports are awaited.

(c) The enquiries would be completed shortly.

Various Loans Advanced to the Ryots by the Central Co-operative Banks And Agricultural Development Banks.

65—

8015 Q.— Sri D. China Mallaiah:—Will the Minister for Co-operation be pleased to state:

(a) the various types of loans advanced to the ryots by the Central Co-operative Banks and Agricultural Development Banks in our State;

(b) whether loans are also advanced for growing orchards, sheep and she-buffalo rearing and poultry farming by these Banks;

(c) whether there are any regional exemptions for such loans; and

(d) if so, the particulars thereof?

A—

(*a*) I. The Co-operative Central Banks issue short-term and medium-term loans through the primary Agricultural Co-operative Societies for the following purposes.

Short-term loans :

(i) Loans for Seasonal Agricultural Operations :

(ii) Loans on the Pledge of Produce, and

(iii) Consumption loans for certain identified purposes.

Medium-term loans

(i) Sinking/Deepening/Repairs to wells :

(ii) Purchase of pumpsets and erection of pump house :

(iii) Purchase of farm machinery (Tractors, Tillers, etc.)

(iv) Purchase of Agricultural implements (including rubber rollers and storage bins)

(v) Land improvement

(vi) Purchase of cattle and carts

(vii) Purchase of milch animals poultry farming/sheep/goat rearing and pig breeding and pisciculture and

(viii) Gobar Gas Plants.

II. The Primary Agricultural Development Banks issue long-term loans for the following purposes:—

(i) Construction of Dug-Wells
(ii) Development of wells
(iii) Tube wells/bore Wells
(iv) Oil Engines
(v) Electric Motors
(vi) Land Development
(vii) Tractors
(viii) Powers Tillers
(ix) Horticulture
(x) Sericulture—(a) Mango, (b) Citrus, (c) Coconut and (d) Cashew
(xi) Purchase of buffalow, cow, sheep, poultry
(xii) Bullacks and bullack carts and
(xiii) Pisciculture.

(b) Yes, Sir.

(c) No. Sir.

(d) Does not arise.

Misappropriation of funds by the President, Multi-purpose Co-operative Society, Budamagunta village.

66—

7707 Q.— Sri poola Subbaiah :—Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that the President of Multipurpose Co-operative Society, Budamagunta village of Kavali taluk, Nellore district has misappropriated six lakhs

(b) whether it is not a fact that the members of the said society gave a mahazar to the Minister in the year 1979 in this regard, and

(c) if so, the result thereon

A.—

(a) There is no information about the alleged misappropaiation. The result of Enquiry under Section 51 of A.P.C.S. Act ordered on 28th April, 1980 may reveal the actual facts.

(b) No representation addressed to the Minister has been received by Government. However, a copy purported to have been addressed to Chief Minister and copy marked to District Co-operative Officer has been received by District Co-operative Officer, Nellore.

(c) Enquiry under Section 51 of the Andhra Pradesh Co-operative Societies Act was ordered on 28th April, 1980. Enquiry by Taluk Co-operative Officer. Kavali is in progress, Enquiry Officer has been advised to complete it expeditiously.

Misappropriation of funds by the Secretary, Co-operative Marketing Society, Parkal.

67—

8042-T Q. Sri C. Janga Reddy:—Will the Minister for Co-operative be pleased to state

(a) whether it is a fact that a charge sheet has not been filed so far in letter No. 107/78 of Panchayat Samithi, Parkal of Warangal district where allegation of Rs. 5,00,000 was levelled against the Secretary and others of Co-operative Marketing Society, Parkal. If so, the reasons and when it is going to be filed, and

(b) whether it is a fact that a person with allegation of misappropriation in letter No. 107/78 of Panchayat Samithi, Parkal has been posted as Managing Director of Mahila Super Bazar, and why he has not been suspended ?

A.—

(a) No, Sir. On a complaint lodged by the divisional Co-operative Officer, Mahaboobabad against Sri P. Sathi Reddy, Ex-Senior Inspector Secretary, Co-operative Marketing Society, Parkal and 5 others, under Crime No. 107/78, charge sheet was filed in the Munsiff Magistrate Court in C.C .No. 306/80 for misappropriation of Rs. 13,573,50 and the case is under trial. The Divisional Co-operative Officer has also passed surcharge orders against the culprits for recovery of the said amount.

(b) Sri P. Sathi Reddy has been posted to work as Senior Inspector Business Manager of Mahila Super Bazar, Hanumakonda by The Divisional Co-operative Officer has conducted an inspection of the Mahila Super Bazar for the period ended 30th June, 1980. During the inspection no misappropriation by Sri P. Sathi Reddy was noticed. The Managing Committee has upgraded the post of Business Manager and Sri P. Sathi Reddywas withdrawn from the post from 18th November, 1980

Locating a Police Out-Post at Rachala village

68—

8036–B.Q. —Sri M. Jayaramulu:—Will the Minister for Home be pleased to state :

whether there is any proposal to locate a police out-post at Rachala village in the Addakula Revenue Circle of Wanaparthi taluk ?

A.—

No, Sir.

Forming of Bogus Institutions by Head Constable, Special Branch at Ongole.

69—

8027-E Q.—Sarvasri K. Satyanarayana, M. Omker and Smt. G. DhanaSuryavathi:—Will the Minister for Home be pleased to state :

(a) whether the Government is aware of the fact that Sri R.V. Subbaiah the Head Constable, Special Branch and his accomplices at Ongole in Prakasam district have been indulging in cheating the public by forgering the signatures and stamps of the Prakasam District Collector and collected Rs. 3.00,000 by forming bogus institutions, namely (1) Seva Sahakara Parapathi Sangam and (2) Ongole Pattana Gruha Nirmana Abhivrudhi Samasta

(b) whether it is a fact that the entire bungling was brought to the notice of the police at Ongole but they are not taking action against the culprits, and

(c) if so, the reasons thereof ?

A.—

(a) Sri R.V. Subbaiah, Head Constable 374 of Special Branch, Ongole, conspired with two accomplices formed a bogus society styled as 'Seva Sahakara Parapathi Sangam' and 'Ongole

Abhivrudhi Samstha' and collected an amount of 82,055 from the public of Ongole Town by giving receipts with forged signatures and stamps of Revenue Officials on the pretext of giving house-sites to them.

(b) and (c) On 15 th July, 1980 a case in Cr. No. 183/80 was registered at Ongole I-Town Police station against Sri R.V. Subbaiah and his accomplices, on a complaint made by Sri B. Venkateswarlu and 2 others of Ongole. The accused were arrested and produced before the Magistrate. Specimen hand writing of the accused were sent to the Hand-writing Expert for comparison. Soon after the receipt of the opinion, the accused will be charge-sheeted in the Court of Law. The Head Constable was placed uudei suspension.

Tampering of Revenue Collection Book By Village Munsif And Karanam of Alur Talak.

70—

8028- R— Q. Sri M Eranna: Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Village Munsif and Village Karanam have tampered the Revenue Collection Book Fo. 14 in Alur taluk, Kurnool district.

(b) whether it is also a fact that the Divisional Magistrate (Revenue Division officer) of Adoni has suspended them after enquiry and the Joint Collecter, Kurnool has confirmed it and did not issue stay orders;

(c) whether it is also a fact that they were given stay by the Commisioner for Revenue; and

(d) if so, the reasons therefore?

A—

(a) There was an allegtion against the Village Munisif and Village Karanam of Alur village of tampering of village account No. 14 in regard to the pattas of the Village Munsif of the village.

(b) The Revenue Divisional Officer Placed them under provisional suspension on 13th September, 1980 pending enquiry. The Joint Collector dismissed the appeal preferred by the Village Munisif aganist the order of interim suspension. As regards the Village Karanam, the appeal preferred by the Village Karanam is still pending before the Joint Collector, while the stay petition was rejected.

(c) The Village Munisiff and Village karanam have filed revision petitions before the Commisioner of Land Revenue under Rule 75 of Andhra Pradesh (Andhra Area) Village Officers Service

Rules. 1969. The revision petition filed by the Village Munsiff was admitted by the Commissioner in his Proceeding A5/7322/80/, dated 6th October, 1980 and is pending disposal. An interim stay of the impugned order was granted till the disposal of the revision petition.

The revision petition filed by Village Karanam was disposed of by the Commissioner of land Revenue in A5/7701/80 dated 21st October, 1980 granting interim stay till the disposal of the appeal by by the Joint Collector.

(d) The Commissioner of Land Revenue disposed of the matter in exercise of the powers vested in him as a quasi-judicial anthority under the statutory rules.

Eviction of Mamidipudi Village Harijans

71—

8241 Q—Sarvasri K. Satyanarayana and M. Omker and Smt. G. Dhana Suryavathi,—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Mamidipudi Estate in Nellore district was taken over by the Government in 1957;

(b) whether it is fact that the R. S. No. 296 was declared as Government land and assigned to hundreds of Harijans;

(c) is it also a fact that the Harijans are being evicted by the land-lords; and

(d) if so. reason therefor and the action taken thereon?

A—

(a) Mamidipudi village, an Inam Estate in Indukurpet taluk, of Nellore district, was taken over by Government on 7th January 1959, under the provisions of Estates Abolition Act, 1948.

(b) R. S. No. 296 of Mamidipudi village was classified as assessed waste dry land in the village accounts. Out of a total extent Ac. 186.44 an extent of Ac. 150.86 was granted on patta to 11 ryots of the said village by the settlement authorities and Board of Revenue, under the provision of the Estates Abolition Act and as the remaining extent of Ac. 35.58 was vacant, an extent of Ac. 29.00 was assigned to the 58 local Harijans and pattas were also distributed on 8th September 1980 by the Revenue Divisional Officer, Nellore leaving an extent of Ac. 6.58 which is covered by channels and donkas. etc.

(c) No, Sir.

(d) Does not arise,

Construction of Buildings for Harijan Students welfare Hostels in Narasapur Talak.

Sri Ch. Vittal Reddy: — Will the Minister for Social Welfare and Harijan Welfare be pleased to state:

72

(a) whether there is a proposal before the Government to construct buildings for Harijan Students Welfare Hostels at Selma-Kanna, Jannaram and Dalnabad in Narasapur taluk, Medak district.

(b) whether it is also a fact that 9.20 acres to 2.00 acres of land have been assigned for such hostel ; and

(c) if so, when the construction will be started?

A—

(a) Yes, Sir.

(b) No, Sir. But Gram Panchyats are ready to donate lands for constructions of hostels.

(c) Work will be started as soon as funds are allocated keep. ing in view the over all priorities.

Supply of Water to Achampet, Etc. Taluks through the Right Canal of Srisailam Project.

73—

7843-Q Sri M Jayaramulu:—Will the Minister for Major Irrigation be pleased to state:

whether there is any proposal to supply water to Achempeta Nager kurnool, Kalwakurthy. Wanaparthy, and Atmakur taluks, through the Left Cannal of Srisailam Project as was done in the case of Kurnool, Cuddapah, Nandyal, Koilakunta, Banaganapalle and Jammalamadugu, through the right canal of Srisailm Project?

A—

No, Sir.

Amount Sanctioned for the Supply of Electricity in Nalgonda District During 1979-80.

74—

6432 Sarvasri N. Raghava Reddy and A. Lakshminarayana :—Will the Minister for Power be pleased to state:

(a) the amounts sanctioned under various heads of accounts during the year 1979-80. for the supply of electricity in Nalgonda district;

(b) the amount therein that remained unspent and the reasons therefor?

(c) the number of villages in which eletrification of the localities, where houses were constructed for weaker sections, hasbeen taken up;

(d) the number of villages in which "One bulb for each house" scheme has been implemented; and

(e) whether instructions will be issued to prepare proper plan and obtain the required material in advance to see that there would not be dearth of material?

A.—

(a) An amount of Rs. 252.19 lakhs was sanctioned under various heads during the year 1972-80, for supply of electricity in Nalgonda district.

(b) No amount remained unspent.

(c) 71 of such villages have been taken up for electrification.

(d) The Scheme 'One bulb for each house' has been implemented in 5 villages, 213 houses in these 5 villages have been benefited by this scheme.

(e) All efforts are being made to obtain the required material in time and see that the execuction of schemes is not hampered.

Distribution of Fertilisers by the Regional Wing of Agro-Industries Corporation Ltd. at Vijayawada.

75—

7888-Q Sri P.Srirama Murthy:—Will the Minister for Agriculture be pleased be to state:

(a) whether it is a fact that the Government of India has increased the prices of fertilisers with effect from 8th June, 1980;

(b) whether the Government are aware that the Regional Marketing Officer, Vijayawada of the Andhra Pradesh State Agro-Industries Development Corporation Ltd., has distributed fertilisers at the old rates even after 8th June, 1980 violating the orders of Government of India.

(c) if so, the quality of fertilisers distributed by the Regional Marketing Officer of Andhra Pradesh State Agro-Industries Development Corporation Ltd., Vijayawada and other Officers at old rates after 8th June, 1980 and the value therefore; and

(d) the persons responsible for this and the action taken up by the Government in this regard?

A.—

(a) Yes, sir.

(b) No, Sir.

(c) Does not arise.

(d) Does not arise

Constitution of Minimum Wages Committee for the Handloom Weavers.

76—

8026-B Q —Sri C. Janga Reddy:—Will the Minister for Labour and Civil Suplies be pleased to state:

(a) when was the Minimum Wages Committee for the hand-loom weavers constituted :

(b) the names of persons of the said Committee; and

(c) whether the Government propose to reconstitute the Committee with representatives of Handloom Weavers ?

A.—

(a) No Minimum Wages Committee for Handloom weavers has been constituted by the Government.

(b) and (c) Do not arise in view of the answer to clause (a) above.

Radical Changes in the working of the Social Welfare Boards.

77—

4810 Q.-Smt. G.Dhana Suryavathi, Sarvasri M. Omkar, M. Yerraiah Reddy and Smt. Mallu Swarajyam:—Will the Minister for Women and Child Welfare be pleased to state:

(a) whether it is a fact that the Government have been contemplating to bring about radical changes in the working of the Social Welfare Boards;

(b) if so, the details thereof; and

(c) when the changes will be introduced?

A.—

(a) No change is contemplated for the present.

(b) and (c) Do not arise.

Non-Payment of Price to Sugarcane Growers by the Vijaya Durga Khandasari Mill, Pedavadlapudi.

78—

7898 Q.—Sarvasri K. Satynnarayana and M. Omkar and Smt. G. Dhana Suryavathi:—Will the Minister for Sugar Industry be pleased to state:

(a) whether it is a fact that the Vijaya Durga Khandasari Mill, Pedavadlapudi in Guntur district and not pay the price for Sugarcane to 79 sugarcane growers of Mangalagiri taluk towards their sugarcane sold in 1976 valued at Rs. 78,098;and

(b) if so, what action has been taken thereon?

A.-

(a) Yes Sir, Amounts have to be paid to 80 sugarcane growers.

(b) Action has been taken under Revenue Recovery Act and an amount of Rs. 73,000 is recovered by auction of the property of the unit. Instructions have been issued to the Sugarcane Inspector, Vuyyur to disburse the said amount to the concerned sugarcane growers with the help of local Revenue Officials and the amount will be disbursed shortly,

Unemployed Persons in the State.

79—

7928 Q.—Sri G. Mallikarjuna Rao:—Will the Minister for Employment be pleased to state:

(a) the total number of unemployed persons in the State at present and those belonging to Backward Classes, Scheduled Castes, Scheduled Tribes and the number of unemployed women; and

(b) the number of them provided with employment during the current year?

A.—

(a) The total number of unemployed persons in the State as at the end of February, 1981 was 14,92,524, and the details are:—

| | |
|---|---|
| Scheduled Castes | 1,77,134 |
| Scheduled Tribes | 29,152 |
| Backward Classes | 3,41,444 |
| Women | 1,86,389 |

(b) The total number of persons provided with employment in the State during current year up to the end of February, 1981 was 3,840 and the details are:

Scheduled Castes 611
Sheduled Tribes 143
Backward Classes 905
Women 496

Schemes Taken Up Through Irrigation Development Corporation

80

8142-Q.- Sri D China Mallaiah:—Will the Minister for Ground Water be pleased to state:

(a) the number of Schemes taken up through Irrigation Development Corporation in Andhra Pradesh.

(b) the number of Schemes to be taken up during 1981-82 and the number of schemes completed out of those that have been taken up and the result thereof; and

(c) the amount to be paid by the ryots for the kushki and Tari Lands to be Irrigated under these Schemes and their particulars?

A-(a) (i) Lift Irrigation Schemes—83

(ii) Tube- Well Schemes-820

(b) 51 Lift Irrigation Schemes and 411 Tube well schemes have been proposed to be taken up by the Andhra Pradesh State Irrigation Development Dorporation during 1981-82. 39 lift Irrigation schemes (energised) have been completed out of the total schemes already commissioned, the Irrigation potential created is 40,014 acres, and under Tube-well Schemes which were already energised, the irrigation potential created is 47,332 acres.

(c) the ryots have to pay water rates per crop to be fixed by the type of crop further, these water rates vary from scheme to scheme depending on the total area of ayacut under cultivation, the crop and lift involved.

Presentation of the first batch of supplementary estimates of Expenditure for 1981-82.

Sri K. Prabhakara Reddy (Minister for Finance):— Sir, I beg to present the First Batch of Supplementary Estimates of expenditure for 1981-82.

Presentation of the demands for excess grants for 1975-76.

Sri K. Prabhakara Reddy:—Sir, I beg to present the Demands for Excess Grants for 1975-76.

Mr. Deputy Speaker:—Presented.

Matter under rule 329:

re : Deaths in Ananthapur and Chittor Districts due to spread of Encephalitis in the regions.

శ్రీ పూల సుబ్బయ్య :— మెదడువాపు మన రాష్ట్రంలో చాల మంది పిల్లలను బలి చేసింది ఇది 1979 నుంచి మన రాష్ట్రంలో ప్రత్యేకంగా అనంతపూర్తు, చిత్తూరు, కడప, కర్నూలు ప్రాంతాలలో ఇప్పుడు అక్కడే కాకుండా ప్రకాశం, నెల్లూరు, కృష్ణా జిల్లాలో జగ్గయ్యపేట నందిగామలలో కూడా వ్యాపించింది. ఇది చాల ప్రమాదకరమైన అంటువ్యాధిగా రాష్ట్రమొత్తంమీద ప్రబలింది. ఈ జబ్బును నివారించేదానికి ప్రభుత్వము 1979లో చెప్పింది ఏమిటంటే దానికి కావలసిన మందు జపాను నుంచి రావాలి చాల ఖరీదు అవుతుంది కాబట్టి మనం దిగుమతి చేసుకోలేము అని ఇక్కడ ఉన్న పరిస్థితులలోనే దానిని అరికట్టడానికి ఆలోచన చేయాలి అని అప్పుడు చెప్పినట్టు జ్ఞాపకం. అప్పటినుంచి ఇప్పటివరకు దీని తీవ్రత సంవత్సర సంవత్సరానికి పెరుగుతూ భావి పౌరులు అయినటువంటి మన దేశానికి సంపద అయినటువంటి పిల్లలను బలి చేస్తూ ఉంటే ప్రభుత్వము దీనిని అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోక పోవడం చాల శోచనీయం. నిన్న కృష్ణాజిల్లాలో 13 మందికి సోకగా చనిపోయారు. కర్నూలు జిల్లాలో 13 మందికి సోకి చనిపోయారు. అనంతపురంలో పెరుగుతూనే ఉంది. మొత్తం రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలకు వ్యాపించింది. దీనికి నివారణ చర్యలు ప్రభుత్వం ఇంతవరకు తీసుకోలేదు. ఎ. పి. సి. మాత్రలు ఉపయోగిస్తే సరిపోతుంది, ఇంకో మాత్రలు ఉపయోగిస్తే సరిపోతుంది అని చెబుతున్నారు. అవి ఏమీ పని చేయడం లేదు. ప్రభుత్వము
9-40 a.m. చిన్న పిల్లల ఎడల నిర్లక్ష్య వైఖరి వహించకుండా, మన రాష్ట్రములో చిన్న వయసులో వున్న వాళ్లను రక్షించుటకు ప్రభుత్వము సిద్ధంగా వుండి ముందుకు రావలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు:— అధ్యక్షా, 1978లో మొదటిసారిగా కడపలో ఈ అవుట్ బ్రేక్ వచ్చింది. వచ్చినప్పుడు తగినటువంటి నివారణ చర్యలు తీసుకొని వుంటే ఈ వ్యాధి వ్యాపించకుండా వుండేది. రాష్ట్రములో ఇతర జిల్లాలకు వ్యాపించకుండా దానిని అరికట్టించి వుండేవాళ్లము. కాని దురదృష్టవశాత్తు, ఆనాడు జిల్లా మలేరియా అధికారిని అయ్యా, ఈ విధంగా ఈ వ్యాధి రాబోతున్నది, దీనికి ప్రివెంటివ్ చర్యలు తీసుకోవలసిన అవసరముంది, దీనికి వాక్సిన్ తీసుకొనిరావలసి వుంది "అని ఆయన వెంటబడితే ఆవిధంగా చెప్పినందుకు గాను విక్టిమైజ్ అయినటువంటిది మీ దృష్టికి తెస్తున్నాను. ఇది చాలా విచారకరమైన విషయం. కాని ఈ వాళ జరిగింది ఏమిటి? అన్ని జిల్లాలలో నిలదొక్కుకుని, వ్యాపించి, తొలగించడానికి వీలులేని పరిస్థితికి వచ్చింది. ఇప్పటికైనా చాలా తీవ్రమైన చర్యలు తీసుకొని డబ్బు ఎంత ఖర్చు అయినప్పటికీ, వాక్సిన్ కావాలో మరే మందు కావాలో అది మీరు ఆలోచించి ఎంత ఖర్చు అయినా భరించి, ఈ వ్యాధి నివారించడానికి ఇప్పుడయినా ప్రయత్నము చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :—అధ్యక్షా, ఈ మెదడు వాపు వ్యాధి చాల భయం కరమైన వ్యాధి. మెల్లి మెల్లిగా సోకి, ఇది అంటువ్యాధిలాగా మిగతావాళ్ళకు వ్యాపించి, చికిత్స యిచ్చేలోపుగానే చనిపోయే స్థితి ఏర్పడింది. దీనికి సరియైన చికిత్సలేక చనిపోవడం జరుగుచున్నది. కడప, చిత్తూరు, కర్నూలు జిల్లాలే కాక, మెల్లిగా అన్ని జిల్లాలకు కూడా వ్యాపిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వము చాలా సీరియస్‌గా ఈ వ్యాధిని తీసుకొని, వ్యాధి నివారణకు అత్యవసర ప్రాతిపదిమీద ఏ మందులైనా, ఏ దేశమునుండి తీసుకొని రావలసి వున్నప్పటికి, ఎంత డబ్బుఅయినా ఖర్చుచేసి, సత్వర నివారణ చర్యలు గైకొనాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఒక బాధాకరమైన విషయంఏమిటంటే రెండు సంవత్సరముల క్రిందట అప్పుడే సుందరయ్యగారు అనంతపురంలో ఎపుడయితే ఈ వ్యాధిమొదలై పెరుగుతూవుందో, ఈ శాసన సభలో ఒకే సమావేశములో రెండుసారులు ఈ సభా దృష్టికి తీసుకొని వచ్చారు. రెండు సారులు కూడా అప్పటి మంత్రిగారు తన దగ్గరున్న సమాచారాన్ని చెబుతూ సుందరయ్యగారు చెప్పిన విషయం వాస్తవము కాదని అన్నారు. కాని దాని ఫలితం ఏమయింది? ఈ వ్యాధి అనంతపురంలో మొదలుకొని కర్నూలు,కడప, క్రిష్ణా, గుంటూరు, చిత్తూరు జిల్లాలలో కాకుండా, చివరకు నల్గొండ జిల్లాకు కూడా వ్యాపించింది. అక్కడ నల్గొండలో కల్లూరు, పెంచికలదిన్నె, సీతవారిగూడెం వగైరా గ్రామాలలో 12 మంది ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోయారని చెబితే, స్టేట్‌మెంటు ఇస్తే, విచారించడానికి వచ్చిన అధికారులు ఎం.ఎల్.ఎ. గారి గ్రామానికి వచ్చి, ఈ వూరిలో ఎవరూ చనిపోలేదు. అని వ్రాసికొని వెళ్లారు. అంతేకాదు చివరకు వైద్య సదుపాయాలు ఏమీలేవు. ఇదే మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యుడు లక్ష్మీనారాయణ గారు అక్కడ యువజన సంఘాల సహాయముతో 20 వేల మందికి పోలియో డ్రగ్ యివ్వడం కూడా జరిగింది. ప్రజలు వాళ్ళకు వాళ్ళుగా వాలంటరీ ఆర్గనైజేషన్స్ ద్వారా ఈ పని చేయిస్తున్నారు. నేను చెప్పేది ఒకటే. ఈ సమస్య చాలా సీరియస్‌గా వుంది. అన్ని జిల్లాల గురించి మీ దృష్టికి రాకపోవచ్చు. నేను చెప్పినది కొద్ది జిల్లాలు మాత్రమే. ఇంకా అనేక ఇతర జిల్లాలకు కూడా వ్యాపిస్తుంది. ఇది అంటువ్యాధి. దీనికి అలోపతిలో ట్రీట్‌మెంటు లేకపోతే, హోమియోపతిలో మంచి మందులున్నాయని అంటున్నారు. ఏదయినా ఒకటి ఉపయోగించడం మంచిది. డిపార్టుమెంటల్ ప్రిస్టేజి సంగతి కాదు ఇక్కడ. వార్ ఫూటింగ్ మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను,

శ్రీ బి. ఆర్. దొరస్వామినాయుడు :—అధ్యక్షా, మెదడువాపు వ్యాధి రెండు సంవత్సరాలుగా చిత్తూరు జిల్లాలోని మదనపల్లి ఏరియాలోకి ప్రాకింది. మొదట అనంతపురంలో వుండేది. తరువాత ప్రక్కనున్న చిత్తూరు జిల్లాలోని మదనపల్లి తాలూకాకు వచ్చింది. ఇది మెల్లిగా ఇతర ప్రాంతాలకు కూడా

ప్రాకుతూ వుంది. ప్రభుత్వము ఏమీ చర్య తీసుకోకపోతే మన రాష్ట్రమంతా ప్రాకే ప్రమాదముంది. వెంటనే చర్య తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—నేను ఈ రిలీఫ్ స్టేట్ మెంటు చదివే ముందు ఒకటి మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు, ప్రతిపక్షాల వారు, మేము ఏమీ చేసినా చేయలేదు. అని అనడం అది......వారి సాంప్రదాయమనుకొంటాను.

Sri M, Venkaiah Naidu :—Sir, I protest against this.

Sri A. Madan Mohan:—Sir, I have never said against .....

Sri M. Venkaiah Naidu :—I know he is a responsible and a very iutelligent Legislator. మనవాళ్ళు కూడా చేయలేదు అని ఒక ముచ్చట. చేస్తే చేశారని మాట్లాడి, ఇంకా వున్న వ్యాధికి సరిపోలేదనేదానికి, చేయలేదనేదానికి బేధం వుంది. కాబట్టి ఇది చాలా బాధాకరంగా వుంది.

శ్రీ ఎం. ఓంకార్ :—చేయకున్నా చేసినట్లు చెబితే అలాగే....

శ్రీ ఎ. మదన్ మోహన్ :—పోయినసారి ఎన్ కెఫలైటిస్ వచ్చినప్పుడు జపాన్‌లో ఒక వాక్సిన్ వుందని చెప్పాను. ఆ మందు దిగుమతి కూడా చేసుకోవడం జరిగింది పరిశోధనవల్ల తేలింది ఏమిటంటే అది కూడా ఎఫెక్టివ్ కాదని తేలింది. మొదట ఆ మందు పని చేస్తుందని మన దగ్గర Government of India Institute of Communicable Diseases ద్వారా దానిని తయారు చేయాలని ఆలోచన వచ్చిందిగాని, ఎపుడయితే పరిశోధన వల్ల అది ఎఫెక్టివ్‌గా లేదని తేలిందో తయారు చేయడం కూడా ఆపివేయడం జరిగింది. కాబట్టి ఎఫెక్టివ్ స్టెప్స్ తీసుకోలేదని ముచ్చట కాదు. డబ్బు కొరత అని కూడా కాదు. అందుకే ప్రతిదానికి డైరెక్టరుగాని, మరే అధికారిగాని, ప్రభుత్వము దగ్గరకు రావలసిన అవసరము లేకుండా జిల్లా అధికారులకు, అక్కడుండే సూపరింటెన్-డెంట్స్‌కు పూర్తి అధికారాలు ఇచ్చాము. డబ్బు కొరత విషయమే కాదు, ఎంత డబ్బు అవసరమైతే ఏది ప్రాధాన్యము అనుకొంటే అంత డబ్బు ఖర్చు పెట్టమని అందరికి ఆదేశాలిచ్చాము. మేము తీసికొన్న చర్యలు చదివి వినిపిస్తాను.

Last time whcn we imported some vacine from Japan the latter Researcher has proved that it is also not going to be effective. That is the reason why the National Institute of Communicable Diseases, Government of India wanted to prepare similar vaccine here. The latter report confirmed well, that it would not be effective and abanded that idea. That is the position.

Anantapur District :

In Anantapur District, Encephalitis out-break.was reported with effect from 19-10-1981. prior to which there were no cases during the months of June to September, 1981.

1. Transmission of Disease:

The main reservoir of the infection is considered to be big. From reservoir, man gets the infection through the bite, of mosquito. The infection is not spread from man to man. Therefore action has to be taken against the reservoir of the infection namely pigs and against carrier of the infection namely mosquitoes.

2. Control Measures against reservoir of infecton pigs :

The destruction of pigs to eliminate the reservoir of infection cannot be undertaken due to various socio-economic reasons. However with the co-operetion of the Municipalities concerned and the Revenue Department, measures to segreagate pigs away from human welling (at least 2 KMS away) are being attempted.

3. Measures against the mosquitoes :

(i) For immediate killing of the mosquitoes in all the infected districts pyrethrum spraying in the infected houses is undertaken.

(ii) Pyrethrum spraying is followed by BHC spraying in the infected house as well as the houses sorrounded by infected houses. to have residual affect. If it is a small village the entire village is covered by B H.C. spraying,

(iii) Malaehion fogging with Tifa. fogging machine is undertaken in the urban areas and also in the rural areas where the vehicle can go.

(iv) Where the vehiccle cannot go. Malothion spraying is undertaken with Mist-blowers.

(v) Malathion fogging and spraying is also undertaken especially on out-skirts of the villages on the bushes and vegetation, in piggaries and cattle-sheds to kill the mosquitoes and also to bring down the density of the vector mosquito population.

4. Anti-larval measures:

The above measures are supplemented by antilarval measures by using Baytex It is under taken in the surrounding villages upto 3 KMS.

(5) Supply of drugs etc & treatment;

All the hospitals in the effected districts have been equipped with necessary drugs for the treatment of cases. Since there is no

specific drug symptomatic treatment nursing and nasal feeding wherever necessary is resorted to by the Medical Officers

6. Entomological Work :

(i) One Entomological team under the supervision of a Chief Entomoiogist is stationed at Anantapur for collection and identification of mosquitoes and also to send live mosquitoes to National Institute of Virology, pune for identification and detection.

(ii) Blood from the patients of suspected J.E. cases is sent to the National Institute of Virology, pune for analysis.

7. Involvement of other Department:

(i) Animal Husbandry Department:

The Director, Animal Husbandary Department, Hyderabad been requested to instruct their district Officers to conduct survey for detection of reservior animals.

(ii) Indian Medicine Department:

The Director, Indian Medicine Department, Hyderabad deputed teaams of medical officers from the various systems of medicine to. the affected districts to undertake tereatment for encephalitis cases.

(iii) The Agricultural Department has supplied 20 Mist-blowers, 5 each to the districts of Chitoor, Cuddapah, Anantapur and Kurnool for undertaking Malathion fogging and spraying in the villages.

8. Investigation team:

The Director, National Institute of Virology' Pune has been requested to send an expert to Anantapur to conduct deteailed investigation into the out-break of Encephalities. One Senior Research Medical Officer has already arrived for the purpose.

9. Discussion by Technical experts:

On 11-11-1981, the current status of Japanese Encephalities in the 7 districts of Andhra Pradesh was discussed and reviewed in detail by the technical officers of Government of India consisting of Director, National Malaria Eradication Programme, Director, National Institute of Communicable Deseases, and Dr. C. V. S. Mani, Additional Secretary of Health Government of India with the officers of the State Directorate. The situation also was discussed and reviewed by the Union Health Minister at Hyderabad on 11-11-1981 Technical guidelines on control measures are given by the Officials of Government of India and they are being implemented strictly.

10. Assistance from Government of India:

Government of India diverted 3 Tifa-fogging machines from Maharashtra State for immediate use in the affected areas of Anantapur District. Besides this, the Government of India have also made arrangements for immediate supply of 8 metric tonnes of Malathion and BHC 30 metric tonnes.

Control measures are organised according to the technical guidelines given by the experts of Government of India. The guidelines have already been communicated to all the District Officers for compliance. A statement of reported cases, district-wise is as under.

INCIDENCE OF ENCEPHALITIS IN ANDHRA PRADESH AS ON 12-11-1981

| Sl. No. | Name of the district | Cases | Deaths | No. of Villages infected | No. of PHCs. infected | No. of Mplys. infected |
|---|---|---|---|---|---|---|
| 1. | Anantapur | 163 | 48 | 122 | 16 | 4 |
| 2. | Chittoor | 74 | 28 | 58 | 18 | — |
| 3. | Kurnool | 69 | 16 | 55 | — | 2 |
| 4. | Cuddapah | 22 | 4 | 20 | 10 | — |
| 5. | Prakasam | 19 | 4 | — | — | — |
| 6. | Krishna | 9 | 1 | 8 | 4 | — |
| 7. | Nellore | 6 | 2 | — | — | — |
| | Total | 362 | 103 | 263 | 48 | 6 |

As I had submitted earliar, in addition to this, we have also issued instructions tothe District Collectors, D.MH.Os and Superintendents of the Distrist Hospitals to take necessary measures and commit any amount of expenditure without looking to the financial limitations. 9-50 a.m.

శ్రీ పి. జనార్థనరెడ్డి :— ఈ వ్యాధి రెండు మూడు సంవత్సరాల నుంచి ఆంధ్ర ప్రదేశ్ లో బాధపెడుతున్నది. దీని విషయంలో ఇంతకు పూర్వం చర్చకు వచ్చినపుడు హోమియోపతిలో ఈ వ్యాధికి మందు బాగా పని చేస్తున్నదని మంత్రి హయగ్రీవాచారిగారు సెలవిచ్చారు. కాబట్టి దాని విషయంలో కృషి చేసి యీ వ్యాధి నివారణకు తగు చర్యలు మంత్రిగారు తీసుకుంటారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—మా డిపార్టుమెంటు కాకుండా యితర డిపార్టుమెంటువారికి కూడా వ్రాసి యీ మస్కిటోస్ నివారణకు కృషి చేయడం జరిగింది. ఇప్పుడు వాడుతున్న మందు ఎఫెక్టివ్ గా బాగానే ఉంది.

శ్రీ పూల సుబ్బయ్య :—మంత్రిగారు పాత స్టేటుమెంటునే మరల చేస్తున్నారు. ఈ వ్యాధి రాష్ట్రం మొత్తం మీద చాలా భయంకరంగా వ్యాపిస్తున్న సమయంలో అన్ని సమితులలో ఉండే విధం ఈ వ్యాధి నివారణకు ఉపయోగించే మందు ఉండేట్లుగా ఏదైనా ఏర్పాట్లు మంత్రిగారు చేస్తారా ? రెండవది చాలా పెద్ద ఎత్తున డి.డి.టి. చల్లే పని ప్రభుత్వ ఆలోచనలో ఉందా? లేదా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఈ వ్యాధి నార్మల్ కండిషన్స్‌లో వచ్చేది కాదు. ఎక్కడైతే ఎక్కువగా పందులు ఉంటాయో, ఎక్కడైతే పాడీ క్రాప్స్ ఉంటాయో, ఎక్కడైతే రిజర్వాయర్స్ ఉంటాయో అక్కడ ఈ దోమలు ఎక్కువగా ఉంటాయి. ఆ దోమలను కంట్రోలు చేయడానికి చర్యలు ఏవైతే తీసుకోవాలో అవన్నీ కూడా తీసుకోవడం జరిగింది. ఇంతకన్నా మేము చేయగలిగింది ఏమీ లేదు గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు యీ వ్యాధి నివారణకు సంబంధించిన ఇనిస్టిట్యూట్స్‌కు వ్రాయడం జరిగింది. వారు చేయవలసిన చర్యలన్నీ చేసారు. ఆ తరువాత కూడా యిక్కడ కేసెస్ వస్తున్నాయి అంటే దీనికి చేయగలిగింది ఏమీ లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :—ప్రివెంటివ్‌గా చర్యలు తీసుకునేందుకుగాను మందు లను యీ గ్రామ పంచాయతీలకు యితర సంస్థలకు విరివిగా సప్లయి చేస్తారా? ఈ దోమల నివారణకు హోమియోపతిలో మంచి మందులున్నవి అంటున్నారు కాబట్టి వాటిని విరివిగా సప్లయి చేయడానికి మంత్రిగారు చర్యలు తీసుకుంటారా?

(జవాబు లేదు)

శ్రీమతి జి. ధనసూర్యావతి :—ఈ దోమలకు సంబంధించిన వ్యాధి రాష్ట్ర వ్యాపితంగా, దేశ వ్యాపితంగా ఉంది. ఈ వ్యాధివల్ల ముఖ్యంగా పేద ప్రజానీకము చాలా బాధపడుతున్నారు. కాబట్టి వారి మేలుకొరకు ఎక్కువ హాస్పటల్స్ కట్టి అందులో యీవ్యాధికి సంబంధించిన మందులు ఎక్కువగా సరఫరా అయ్యేందుకు మంత్రిగారు చర్యలు తీసుకుంటారా?

శ్రీ జె. చంద్రమౌళి (మార్టూరు) :—ఈ జబ్బు వచ్చిన తరువాత నయము అంటూ అవదు. కాని రాకుండా ప్రివెంటివ్ మెజర్స్ తీసుకునేందుకు ఆలోచన చేయాలి. ఈ వ్యాధి కర్నాటక నుంచి, అనంతపురం జిల్లాకు వ్యాపించి, అక్కడ నుంచి రాష్ట్రంలోని యితర జిల్లాలకు వ్యాపిస్తున్నది. ఈ విషయం పెద్దలు సుందరయ్యగారు యిదివరకే మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చినారు. అయినా మంత్రిగారు ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోలేదు. 1978 సంవత్సరం నుంచి యీ వ్యాధి ప్రబలి ఉన్నా జాప్యం చేయడం జరిగింది. ఇప్పుడు అది మహమ్మారిగా తయారయింది. ఇపుడు యీ వ్యాధి బారినుండి మనము తప్పించుకోలేము. దీనికి సంబంధించిన రీసెర్చి ఇనిస్టిట్యూట్ బొంబాయిలోనూ, కలకత్తాలోనూ ఉన్నాయి. మన రాష్ట్రంలో కూడా యీ రీసెర్చి ఇనిస్టిట్యూట్స్ పెట్టకపోవడం దురదృష్టకరం. అందువల్లనే యీ దోమలను కంట్రోలు చేయలేకపోతున్నాము. ఈ పందులను సెగ్రగేట్ చేసే విధానం వల్లకూడా యీ వ్యాధివ్యాపిస్తున్నది. కొంతమందిపందులను ప్రజలు

సించే చోటనే చంపడం జరుగుతోంది. అంతే కాకుండా లో ఇన్‌కం గ్రూప్ వారు స్లమ్ ఏరియాస్‌లో నివసిస్తున్నపుడు యీ మస్కిటోస్ అక్కడ ఎక్కువగా వచ్చే అవకాశము ఉంది. ఈ పందుల మీద ఆధారపడి జీవించే వారు అందరూకూడా బలహీన వర్గాలవారు కాబట్టి యీ పందులను చంపే విధానంలో, సెగ్రిగేట్ చేసే విధానంలో ప్రివేంటివ్ మెజర్స్ తీసుకొని యితర జిల్లాలకు యీ వ్యాధి వ్యాపించకుండా నివారణ మందులు మంత్రిగారు సప్లయి చేస్తే మంచిది. 10 00 a m.

## Re : Retrenchment in the Sangam Dairy in Guntur District.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—అధ్యక్షా, యీ విషయంలో సంగం డెయిరీలో ఏడు గురు కార్మికులను సస్పెండ్ చేయడం, ఆరుగురుని ట్రాన్స్‌ఫర్ చేయడం, ఆందోళన ఇవన్నీ వచ్చినాయి. మంత్రిగారు ప్రత్యక్షంగానే ఆ విషయంలో జోక్యం చేసుకొని ఆ మేనేజ్‌మెంటును, కార్మికులను పిలిపించి పరిష్కారం చేయడం జరిగింది. చాలా సంతోషం. అక్కడ హంగర్ స్ట్రైయిక్‌లో ఉన్నటువంటి రవీంద్రబాబుగారు ఆ స్ట్రయిక్‌ను విరమించుకోవడం జరిగింది. అ సందర్భంలో ఏడు గురిని అరెస్టుచేసి వారిపైన ఏవో కేసులు పెట్టడం జరిగింది. కాని అందులో ఒకరిని రవీంద్రబాబుగారిని బెయిల్ మీద విడుదల చేయడం జరిగింది. మిగిలినవారికి బెయిల్ యిచ్చి ఆ కేసులన్నీ కూడా యీ సందర్భంలోనే వచ్చినవి కనుక వీటిని కూడా విత్‌డ్రా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రమౌళి:—ఈ సంగం డెయిరి విషయంలో అక్కడ ఉద్యోగస్థులను హింసించడం, వారికి జీతాలు సక్రమంగా యివ్వకపోవడం, ట్రాన్స్‌ఫర్స్ చేయడం, యివన్నీ పైకి కనబడుతున్న విషయాలు. 5 కోట్ల రూపాయల వ్యయంతో యీ సంగం డెయిరీ ప్రాజక్టును గుంటూరు సహకార పాల ఉత్పత్తిదారులు మెయిన్‌టైయిన్ చేస్తున్నారు. అయితే దీనిలో ఒక మాజీ మంత్రి అనుయాయులయినటువంటి ధూళిపల్ల వీరయ్యచౌదరి అనే వారికి చైర్మన్ పదవిని కట్టబెట్టినారు. కాని యీయన తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఆశ్రితపాతం బంధుప్రీతితో అనేకమందికి రూల్సుకు వ్యతిరేకంగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. అందువల్ల కొన్ని చోట్ల రిట్రెంచ్‌మెంట్ చేయడం జరిగిందని అధికారులు చెబుతూ వచ్చినారు. దీనిలో యీ విధంగా జరగడమే కాకుండా కొన్ని కోట్ల రూపాయల నష్టం వస్తోంది. ముఖ్యంగా పాలు పాడైపోయాయనే ఉద్దేశ్యంతో వాటిని పారపోస్తున్నామని వ్రాసుకుంటూ ఉన్నారు. కాని అవి పారపోయకుండా వాటిని పాలపొడిగా మార్చుకుంటూ దాని మీద వచ్చే ఆదాయాన్ని జమలో కట్టకుండా వారే తీసుకోవడం జరుగుతోంది. అందువల్ల యీ కోఆపరేటివ్ సొసైటీలు, ఈ కార్పొరేషన్స్ మీద ప్రజలకు ఏ విధమైన నమ్మకం లేకుండా పోతోంది. ఇటీవల అక్కడ ఉన్నటువంటి పెద్దలు ఒకాయన ధర్మారావుగారు దీని మీద ఒక పేంఫ్‌లెట్‌ను కూడా వేసినారు. అదేమిటంటే దీనికి సెప్టెంబరు 30వ తాఖురీన ఈ ధూళిపల్ల వీరయ్యచౌదరిగారి చైర్మన్ పదవి కాలం అయిపోయినప్పటికీ తానే చైర్మన్‌గా కొనసాగుతున్నానని చెప్పుకుంటూ

కారును ఉపయోగించుకుంటూ దానికి కావలసిన పెట్రోలు పాల ఖాతాలో వ్రాస్తూ ఉన్నారు అదేకాకుండా తన అధికారాన్ని యెట్లా దుర్వినియోగం చేశారంటే మొన్న ల్యాండ్ మార్టుగేజ్ బ్యాంకు ఎలక్షన్స్‌లో కాని కోఆపరేటివ్ ఎలక్షన్స్‌లో కాని ఈ కారులోనే ప్రతి గ్రామము తిరుగుతూ ఆ పెట్రోలు ఖర్చును యీ పాల ఖాతాలోనే వ్రాయడం జరిగింది.

Sri B. Ramdev :– Sir, it is not the subject matter of the notice. It is difference between the Management and the Employees and they have been settled.

శ్రీ ఎస్. చంద్రమౌళి :—కొన్నిచోట్ల రూపాయలు నష్టం వస్తోంది. దీని వెనక ఉన్న గాథ చెబుతాను. దీనిలో కొన్ని కోట రూపాయలు దుర్వినియోగం అయి ప్రజలకు చాలా అన్యాయం జరుగుతున్నది. ప్రజలు దీనిని ఏ ఉద్దేశ్యంతో అయితే పోషిస్తున్నారో దానికి విఘాతం కల్గుతున్నదనే ఉద్దేశ్యంతో మంత్రివర్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను. అంతేకాకుండా యీ సొసైటీ వ్యవహారాలను గురించి ఒక స్పెషల్ ఆఫీసరును యేర్పాటు చేయడమే కాకుండా జ్యుడీషియల్ ఎంక్వయిరీ కూడా చేయించాలి. ముఖ్యంగా వారినుంచి కారును స్వాధీనము చేసుకొని, అఫిషియల్ రికార్డును సీజ్ చేసి దానికి బాధ్యులైన వారిపై తగిన చర్య తీసుకొని శిక్షించాలని కోరుతున్నాను.

శ్రీ బి. రాందేవ్ :—సత్యనారాయణగారు చెప్పినట్లు మేనేజ్‌మెంటుకు ఎంప్లాయీస్‌కు మధ్య ఉన్న డిఫరెన్సెస్ సెటిల్ అయినాయి. ఎంప్లాయీస్ హంగర్ స్ట్రయిక్ విరమించుకున్నారు వారియొక్క డిమాండ్సు ఒప్పుకున్నాం దానిని చదివి వినిపిస్తున్నాను

The differences between the management of the Guntur District Milk Producers Cooperative Union Limited, Vadlamudi Guntur District and the Employees Association have been satisfactorily resolved in a meeting convened by me on 13-11-81, wherein it has been agreed that hunger strike will be withdrawn immediately and also the general strike notice. A satisfactory solution also been found for certain other issues raised by the Employees Association relating to interm suspension orders against some employees, vacation of quarters, transfer orders and emoluments payable to those absent from duty without prior permission.

In the circumstances. there is no situation that warrants further notice being taken of the matter by this august House. ఇదికాక సత్యనారాయణగారు చెప్పినట్లు కొంతమంది అరెస్టు అయిన వారికి యీ రోజున బెయిల్ దొరుకుతుంది. తర్వాత వారి కేసులు విత్‌డ్రా చేయాలనేది అని యెటువంటి నేచరో చూసి లీనియంట్ వ్యూ తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

(1) re: Service conditions of R. T. C. Employees in view of their proposed strike.

Minister for Transport (Sri K. Rosaiah) :—The Wage Agreement by Andhra Pradesh State Road Transport Corporation entered on 31st March, 1977, with the recognised Union (A. P. S. R. T. C. Employees' Union) with retrospective effect from 1st January, 1976 was valid upto 31st December, 1979.

On the strike notices served by the Unions, the Corporation entered into an Interim Settlement with A. P. S. R. T. C. Employees Union, Andhra Pradesh State Road Transport Corporation National Mazdoor Union and Andhra Pradesh State Road Transport Corporation Staff & Workers' Federation on 29th June, 1980, in which the following benefits are extended.

(1) An interim relief of Rs. 32/- and Rs. 27/- per month was sanctioned to Class-III and Class-IV employees respectively with effect from 1st January, 1980.

(2) Daily batta was enhanced ranging from minimum of Rs. 5/- to maximum of Rs. 9/- per day.

(3) Foot Wear Allowance was enhanced from Rs. 20/- to Rs. 40/- per annum for Drivers, Conductors and other staff covered by Motor Transport Workers Act, and from Rs. 10/- to Rs. 40/- per annum for workers covered by the Factories Act.

The cost of Interim Settlement worked out to Rs. 3.00 Crores approximately. It was inter-alia agreed to constitute Pay Committee of the Board and to complete the work relating to Pay Revision within a period of one year.

Accordingly, a Pay Committee of the Board was constituted vide Resolution No. 62/80 dated 28th October, 1980 consisting of:—

(1) Vice-Chairman and General Manager, A. P. S. R. T. C. — Chairman

(2) Financial Advisor and Chief Accounts Officer, South Central Railway. — Member

(3) Secretary, Finance. — Member

(4) Additional General Manager, A. P. S R. T. C. — Convenor

The various Trade Unions submitted their memoranda of demands for revision of pay scales and allowances and other service conditions.

The major demands raised by the trade unions and the additional financial commitment on these demands are as follows:—

(i) The Andhra Pradesh State Road Transport Corporation Employees' Union demanded a need based minimum wage of Rs. 510/- per month, based on the norms formulated by the 15th Indian Labour Conference and also on the guidelines indicated in report of National Commission on labour headed by Sri P. B. Gajendra Gadkar.
Additional financial implication on this demand worked out to Rs. 28.00 Crores per annum.

(ii) The Union demanded service weightage at the rate of one increment for every three years of service, subject to a maximum of 4 increments.
The financial implication on this demand worked out to Rs. 2.95 Crores per annum.

(iii) The Union demanded for payment of House Rent Allowance at 20% at all places and City Compensatory Allowance at 15% of basic pay.
The additional financial expenditure on this demand worked out to Rs. 5.00 Crores per annum.

The additional financial commitment to the Corporation on account of the demands mentioned above worked out to Rs. 35.95 Crores per annum.

The Pay Committee discussed in detail the various issues and after examining all relevent factors, has come tothe conclusion that:—

(i) Pay Scales and allowances of employees of A.P.S.R.T.C. might be revised upwards with effect from 1st January, 1980 by adopting the broad frame work of State Government Pay Scales of 1978;

(ii) The total cost of revision of Pay and allowances should be limited to about 6 00 Crores per annum, including the expenditure incurred on the Interim Settlement, entered into in June, 1980:

(iii) The Pay Committee authorised negotiations with the trade Unions keeping these guide-lines in view.

Accordingly negotiations with the Unions were held separately with the individual Unions. While these negotiations were in progress A.P.S.R T.C., Employees Union, Staff and workers Federation, A.P. S.T.R.C, Karmik Sangh and A.P.S.R.T.C., Supervisors'. Association

has informed that they have formed Joint Actions Committee to negotiate on the revisoin of scales of pay and allowances. The Andhra Pradesh State and Transport Corporation National Mazdoor Union did not join the above action Committee.

On being asked by the Corporation, the Joint Action Committee submitted a revised charter of demands on 16-9-81 which envisaged an additional burden of about Rs.27.51 crores per annum including the cost of interim settlement and the National Mazdoor Union has also submitted a revised Memorandum on 28-9-81 which costs about Rs. 22.47 Crores per annum.

In the meetings held with Joint Action Committee and the A.P.S.R.T.C.. National Mazdoor Union during the months of September, and October. 1981, the reasonableness of the offer of Rs. 6.00 Crores per annum was explained in detail vis-a-vis the financial position of the Corporation. It was pointed out that the offer of Rs 6.00 Crores represented an increase of 14% over the wage bill of Rs. 42.00 crores as on 31st December. 1979. i.e, the date of expiry of earlier wage agreement, while in the earlier wage revision in 1970 and 1976. the wage increases were below 10%, though the corporation was doing well financially in those periods. Further. the attention of the Unions was also drawn to the fact that since 1st January, 1980, i.e. the date on which the revision of wage became due, performance incentive schemes involving additional payments to employees of over Rs. 2,00 crores per annum were introduced without linking them to the wage negotiations.

It was explained to the Unions that the examples of Maharastra State Road Transport Corporation, and Andhra Pradesh Electricity Board, were not strictly valid. The Maharastra State Road Transport Corporation. had achieved much better earnings than the Andhra Pradesh State Road Transport Corporation, besides not having any incentive scheme. In the case of Andhra Pradesh State Electricity Board, the last wage revision was done with effect from 1st, April, 1974, where as during the same period between 1st April, 1974 and 1st April, 1981, the employees of Andhra Pradesh State Road Transport Corporation would have the benefit of two wage revisions with effect from 1st January 1976 and 1st January, 1980, respectively, and in addition would also be entitled to one more incrcment of pay in the revised scales with effect from 1st January, 1981. Further, Andhra Pradesh State Electricity Board, has been able to achieve over 300% improvement. in its producti vity and earnings from 1974 to 1981 with only slight increase in strength of its employees. (The Increase in the strength of its employees over this period was less than 10%). On the other hand, in the case, Andhra Pradesh State Road Transport Corporation, there has been an increase in the number of employees from about 29,000 in 1974 to above 64,000 in 1981 as against an increase in its fleets strength from 3,225 in 1974 to 6,517 in 1981. There is actually a surplus staff of about 4,000 in the Corporation including more number of employees per bus, the Corpo-

ration had to recruit in implementation of the Special Employment Schemes during, 1978–1980.

The Corporation has all along been anxious to arrive at an amicable settlement, and offered to the employees revised pay scales which have been formulated adopting as the basis the board frame work of scales of pay of State Government employees. But the employees have not accepted this reasonable offer.

In its present financial situation, the Corporation is not in a
10-10 a.m. position to go any further. దీనికి తోడుగా నేను ఒక మాట గౌరవనీయ సభ్యులకు వారి ద్వారా ఎంప్లాయీస్‌కు మనవి చేయాలి అనుకుంటున్నాను. ఆర్. టి. సి. ఈనాడు ఉన్నటువంటి దుఃస్థితి నుంచి బైట పడేదానికి సహకరించమని పదే పదే కోరుతూ వచ్చినాము. మనం తీసుకొనే ఏ చర్య అయినా ఆర్. టి. సి. కుప్పలాగా కూలిపోయే దానికి దోహదం యివ్వగలిగితే బాధాకరం. ప్రజలు దీనిని ఏ రకంగా అర్థం చేసుకుంటారో చూడమని కోరుతున్నాను. ఆర్.టి.సి. మేనేజమెంట్, ఎంప్లాయీస్ కాకుండా ఈ వివాదంలో వీరిద్దరు ఏమి జరుపుకుంటున్నారు ఏ రకంగా వ్యవహరిస్తున్నారనే విషయం రాష్ట్రంలో ప్రజానీకం మొత్తం చూస్తున్నది. కనుక ప్రజలను కూడ మనం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎఫెక్టివ్ సర్వీస్ యిచ్చే విషయంలో మేనేజిమెంట్, ఎంప్లాయీస్ ఒకరినొకరు అర్థం చేసుకొని ఒకరికొకరు తోడుగా ఉండి పని చేసినప్పుడే సాధ్యం అవుతుంది. అలా కాకుండా ప్రజలకు సర్వ్ చేసే విషయం ఎలా వున్నా మాకు సంబంధం లేదు. మా పే స్కేల్స్ రివైజ్ చేయాలి అనే మాట అనరని అనుకుంటున్నాను. అది న్యాయం కూడా కాదు. కార్పొరేషన్ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వీరిని నిర్లక్ష్యం చేయడం లేదా పట్టించుకోము అనే మాట చెప్పడం లేదు. నేను చేసిన స్టేట్‌మెంట్‌లో కూడా చెప్పాను. ఈ రివిజన్ జరిగినా it will be given with retrospective effect from 1-1-1980. ఇంటెరిమ్ ఎరేంజ్‌మెంట్ చేసుకోవడం జరిగింది. సెప్టెంబరు ఆఖరులో రివైజ్డ్ డిమాండ్స్ యిచ్చారు. అక్టోబరులో రెండు సమావేశాలు జరిగాయి. నిర్లక్ష్యం చేస్తున్నారు అనే దానికి గాని, జాగు చేస్తున్నారు అనే దానికి గాని ఆస్కారం లేదు. కార్పొరేషన్ వారి చిత్తశుద్ధిని ఏ మాత్రం కూడా సంకోచించవలసిన పని లేదు. కాబట్టి గౌరవనీయ సభ్యులు అర్థం చేసుకొని ఆర్. టి. సి. ఎంప్లాయీస్‌కు తగునైన సలహా చెప్పమని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్లా):- అధ్యక్షా, మంత్రిగారు సుదీర్ఘమైన సమాధానం చెప్పారు. ఇంత సుదీర్ఘమైన స్టేట్‌మెంట్‌లో — పరిష్కార మార్గం వైపు ఆలోచిస్తున్నట్లా అని ప్రయత్నం చేసినట్లయితే పరిష్కార మార్గం అన్వేషించినట్లు, త్వరలోనే అది సాధ్యం అవుతున్నట్లు వారి సమాధానంలో కనబడలేదు. ఆఖరిలో చెప్పుతూ, ఆర్.టి.సి. ని కుప్ప కూలినట్లుగా కూలగొట్టే ప్రయత్నం చేయకూడదని

శ్రీ కె. రోశయ్య:—ఎలా నడచినా దానికి దోహదం కల్పిస్తే చాల బాధాకరం అన్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—కుప్ప కూలినట్లు కూల్చే దానికి దోహదం చేయకూడదని కార్మిక వర్గానికి వారు అప్పీల్ చేశారు. ఆర్.టి.సి. ని కార్మికుల యొక్క జీవితాలను కుప్ప కూలేటట్లు, సంపూర్ణంగా భంగ పరచేటట్లు దివాళా తీసేటట్లు చేయకుండా ఉండాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వ తరపు అధికారులే దీనికి బాధ్యులు. జీతాలు పెంచమంటే-యింకా రాయితీలు కోరితే ఈ ఆర్.టి.సి.ని రద్దుచేస్తామని ఒకరు, కుప్పకూల్చేటట్లు చేస్తామని ఒకరు, జిల్లాల వారీగా వికేంద్రీకరణ చేస్తామని ఒకరు, ఇంకా భిన్న స్వరాలతో ఆర్.టి.సి.కి వ్యతిరేకమైన, సాంప్రదాయానికి వ్యతిరేకమైన పద్ధతులలో ప్రభుత్వ అధికారులు ఆలోచిస్తున్నట్లుగా కనబడి, యింకా కార్మికులలో, ప్రజలలో, అందరిలో ఆందోళన కలిగిస్తున్నది ఈ సంస్థను వికేంద్రీకరిస్తామని, కూల్చి పారేస్తామని, తీసి పారేస్తామని కాకుండా కార్మికుల న్యాయ సమ్మతమైన కోరికలను, ఆర్.టి.సి. ఆదాయ వ్యయాలను దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంతవరకు బేరసారాలు జరిపించి పరిష్కారం చేసి కార్మికులను తృప్తి చేస్తూ యిటు ఆర్.టి.సి. సంస్థను అభివృద్ధి చేస్తే ముందుకు పోగలుగుతామనే ఆత్మ విశ్వాసంతో మాట్లాడాలి గాని ప్రభుత్వానికి సంబంధించిన వారు, ఆర్.టి.సి. కి సంబంధించిన వారు మాట్లాడుతూ ఇది పోతుంది, కూలిపోతుందని మాట్లాడే పద్ధతికి సంపూర్ణంగా స్వస్తి చెప్పాలని మనవి చేస్తున్నాను.

వివరాలన్నీ మంత్రిగారు చెప్పారు. 1-1-80 నుంచి వారి పే రివిజన్ అవసరం ఉన్నా - పే రివిజన్‌లో ఎంప్లాయీస్ యూనియన్, మిగతా వారు చెప్పినది చూస్తే-మంత్రిగారి అంచనా ప్రకారం రూ. 35,85,00,000లు దాదాపు 36 కోట్ల రూపాయలు యిన్‌వెస్టుమెంట్ అవుతుంది అదనంగా అని చెప్పారు. ఎవరో ఎంప్లాయస్ ఊహాజనితంగా చెప్పినది కాదు. గజేంద్రగాడ్కర్ కమిషన్ వారు నీడ్ బేస్‌డ్ మినిమమ్ వేజెస్ అనే పద్ధతిలో—మన రాష్ట్రంలోనే కాదు, యావద్భారతదేశంలో గత అనేక సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం అదే పనిగా పెరిగిపోతున్న జీవన ప్రమాణాలు దృష్టిలో పెట్టుకొని కార్మిక వర్గం యొక్క కనీస వేతనం దృష్టిలో పెట్టుకొని మన ప్రభుత్వం నియమించిన కమిషన్ పరిశీలన చేసి చెప్పుతున్నప్పుడు అది రూ.30 కోట్లు కావచ్చు, 40 కోట్లు కావచ్చు, 50 కోట్లు వారు చెప్పినది నేను అంగీకరిస్తున్నాను. అయితే అది యిప్పుడే యిచ్చే శక్తి మన ప్రభుత్వానికి వున్నదని, ఆర్.టి.సి.కి ఉన్నదని, తక్షణం ఆ డిమాండ్సును తు. చ. తప్పకుండా అమలు జరపాలని గట్టిగా ఆందోళన చేయడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. ఇవన్నీ ఆదర్శాలు. ఆ కమిటీ రిపోర్ట్ తరువాత ఎంత కాలం జరిగింది? మళ్ళీ జీవిత ప్రమాణం ఎంత పెరిగింది? మళ్లీ రివైజ్ చేస్తే వారు చెప్పిన రూ. 30, 36 కోట్లు కాదుగదా, 40, 45 కోట్లు కావచ్చు.

ప్రభుత్వం యిప్పుడు యిస్తాను అన్నది ఎంత, 30, 40 కోట్ల రూపాయలు పెంచవలసిన సందర్భంలో బాగా ఆలోచించి, అన్ని సంఘాలతో సంప్రదింపులు చేసి రెండు మాసాల నుంచి పరిశీలన చేసిన తరువాత మూడు కోట్ల రూపాయలు యింటెరిమ్‌గా యిచ్చారు. ఇంకా మూడు కోట్ల రూపాయలు యివ్వగలుగుతాము అంటున్నారు. ప్రభుత్వం చెప్పే ఆరు కోట్ల రూపాయలు ఎక్కడ? 36 కోట్ల రూపాయల కమిట్‌మెంట్ ఎక్కడ? జీవన ప్రమాణాన్ని బట్టి కార్మికులు కోరుతున్న కోరికలు యివ్వవలసినది 36 కోట్ల రూపాయలు అయితే 6 కోట్ల రూపాయలతో సంతృప్తి పడతాము. మూడు కోట్లు ఇచ్చాము, యింకా మూడు కోట్లు యిస్తాము అని చెబితే అర్థం అయ్యేది కాదు. కార్మికుల సమస్య పరిష్కారం చేసేది కాదు. లోటు బడ్జెట్ నడుస్తున్నది. దివాళా తీస్తున్నది. నష్టాలకు కారణం అవుతున్నది అంటే ఆ చర్చలోకి పోము. ఇదివరకు మేము ఆ చర్చలలో పాల్గొన్నాము. మంత్రి అంగీకరించారు. ఈ ట్రాన్స్‌పోర్ట్ మన రాష్ట్రంలోనే కాదు, మన దేశంలోనే కాదు. యావత్ ప్రపంచంలో కూడ నష్టాలు రాక తప్పదు. పెట్రోలియం ప్రాడక్ట్సు ధరలు విపరీతంగా పెరిగినందువలన - కేవలం ఆయిల్ ధర మాత్రమే కాదు, టైర్సు మొదలయిన అన్ని వస్తువులు, పెట్రోలియంతో తయారుజేసేవే కాబట్టి, పెట్రోలు పెరిగినందున అన్నిటి ధరలూ పెరిగినవి; కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ పెరిగింది, మెయిన్‌టెనెన్స్ ఖర్చు పెరిగింది. అందువలన యిది—పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు—లాభంలో నడుస్తున్నదని నేను చెప్పడంలేదు. అయితే, యిదొక సోషల్ సర్వీసుగా గుర్తించాలి. ఈనాడు ప్రభుత్వం వేసే పన్నులు—సేల్సుటాక్సు మొదలయినవాటిభారాన్ని ప్రభుత్వం తగ్గించి—ఏదో ఒక మోతాదులో కార్పొరేషన్ రీజనబుల్ ప్రాఫిట్ పై నడిచేట్లు, లేకనో లాస్ నో ప్రాఫిట్ పై నడిచేట్లు, లేక నామినల్ లాసెస్ పై నడిచేట్లుగా ప్రభుత్వం సహాయం చేస్తే తప్ప లాభం లేదు. అలాగే కార్మికులు అడుగుతున్న దానిని ఏదో ఒక పద్ధతిలో పరిష్కరించడానికి పూనుకోవాలి. మీకు 3 ప్లస్ 3 కోట్లు ఆరు కోట్లవరకు వేసి, కార్మిక సంఘాలనుపిలిచి, వారితో సంప్రదించి, 36 కోట్లు కాదు, కనీసం ఏ పది పన్నెండు కోట్ల వరకో మీరు యివ్వడానికి, ఆ విధంగా పరిష్కరించడానికి సిద్ధమై ముందుకు వస్తే బాగుంటుంది. మన రాష్ట్రంలో కార్మికులు ప్రజలకు అసౌకర్యం కలిగించాలనిగాని, యీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను దెబ్బతియ్యాలని, దీనిని నిలుపుదల చెయ్యాలనే ఆలోచనలో లేరు. వారి వుద్దేశం అది కాదు, ఇప్పుడు మన శాసన సభ ముందు జాయింట్ యాక్షన్ కమిటీ నాయకత్వాన వారు ధార్నా చేస్తున్నారు. అన్ని సంఘాలు ఐక్యంగా వున్నాయి. ఈ ధార్నా చెయ్యడం, మిమ్మల్నేదో ఇబ్బంది పెట్టడానికి కాదు; మీరు యీ సమస్యను వెనువెంటనే అర్థం చేసుకుని, దీని ఔచిత్యాన్ని గమనించి, యీ సమస్యను పరిష్కరించడానికి పూనుకుంటారని ఆశిస్తూ చేస్తున్నది, అంతేగాని ప్రజలకు యిబ్బంది కలిగించడం, గందరగోళపరచడం వారి ఉద్దేశం కాదు. దీని ఔచిత్యాన్నిగమనించి, పరిష్కార

మార్గాన్ని కనుగొనడానికి మీరు ప్రయత్నించకపోతే యిది తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది. ఒకచోట సమ్మె జరిగితే దాని పరిణామాలూ, దుష్పరిణామాలూ ఏవిధంగా వుంటాయో అది ఎన్ని కష్టనష్టాలకు దారితీస్తుందో మీకు తెలుసు. నేను హెచ్చరిక చెయ్యడంలేదు. మిమ్మల్ని భయ పెట్టడంలేదు. భయపెట్టే స్థోమత నాకు లేకపోవచ్చు. మన రాష్ట్రంలో ఆర్.టి.సి. బస్సులు సక్రమంగా, సకాలంలో సవ్యంగా నడవాలని, అందరూ ప్రయాణం చెయ్యడానికి వీలుగా వుండాలని, మన రాష్ట్రంలో వాటి ప్రాధాన్యత తగ్గకూడదని, ప్రజల సౌకర్యం కొరకు ఆర్.టి.సి. సమస్యలు పరిష్కారం కావాలని, ఆ సంస్థ అభివృద్ధి కావాలని అందరూ కోరుకుంటున్నారు. కార్మికులు కూడా అదే కోరుకుంటున్నారు. ఆ దృష్టితో ప్రభుత్వం బాధ్యతతో యీ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ఆలోచించాలి అంతేగాని దీనినొక బెదిరింపుగా తీసుకోకూడదు. కార్మికుల కనీస కోర్కెలను తక్షణమే పరిష్కరించడానికి పూనుకొని, వారికి సంతృప్తి కలిగించి మనరాష్ట్రంలో ఆర్.టి.సి. సంస్థ యొక్క బాధ్యతలు సక్రమంగా నిర్వహింపబడడానికి ప్రభుత్వం తోడ్పడాలని, ఎట్టి పరిస్థితులలోనూ దీనిని డిస్‌బాండ్ చేయ్యాలని, డినేషనలైజ్ చేస్తామనే ధోరణిలో చేసే ఆలోచనకు స్వస్తిచెప్పి, యీ పబ్లిక్ సంస్థను రక్షించి, కార్మికుల హక్కులను కాపాడాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఈ విషయంలో చాలావరకు వివరాలు మిత్రులు రాజేశ్వరరావుగారు చెప్పారు. దీని పాలనను, పటిమను కాపాడుకోవాలనే మాకువున్నది. దీనిని ఎత్తివెయ్యాలని లేదు. కార్మికుల ప్రయోజనాలు, ఆర్.టి.సి. సంస్థ ప్రయోజనాలు వాటితో బాటుగా పబ్లిక్‌కు కూడా సదుపాయాలు కలగాలి. వారికి చార్జెస్ పెరగకుండా వుండాలి. వీటన్నింటిని సమన్వయం చెయ్యాలనేదే మా ఉద్దేశం. ఈ విషయమై గత సంవత్సరం అఖిల పక్షం తరఫున ఉద్యమం నడిపినప్పుడు ఆర్.టి.సి.లో వచ్చే లాభనష్టాలు చూసి. సరియైన సూచనలు యివ్వడం కొరకు ప్రతిపక్షాల సహకారం తీసుకోండి అన్నప్పుడు పేరుకు మాత్రం ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ ఆ తరువాత ఒకటి రెండు సార్లు మాత్రం సమావేశమైంది. ఆ కమిటీలో సుందరయ్యగారు అనేక వివరాలతో కూడిన నోటు యిచ్చారు. వారప్పుడు కోరిన వివరాలు సంపూర్ణంగా అందించలేము-ఆ తరువాత ఆ కమిటీ పని చెయ్యకుండా ఆగిపోయింది. అప్పుడున్న సమాచారం ఆధారంగా ప్రభుత్వానికి సూచనలు యివ్వడం జరిగింది. జాగ్రత్తగా నడిపితే యీ సంస్థను నష్టాలు లేకుండా నడపవచ్చు. అందుకు ప్రభుత్వం, తన బాధ్యతలు కొన్ని నిర్వర్తించవలసి వున్నది. ముఖ్యంగా, దీనికి సప్లయ్ చేసే డీసెల్ అయిల్ మన దేశంలో ఉత్పత్తి అయ్యే దాని నుంచే సప్లయ్ చెయ్యండి, అదే విధంగా సిటీలో యిచ్చే ఫ్రీ పాసెస్, లేక కన్‌సెషన్ పాసెస్ లేక సిటీలో నడిచే యితర సర్వీసెస్ విషయంలో అటు మునిసిపాలిటీగాని, యిటు ప్రభుత్వం గాని—వాటిని భరించాలి తప్ప ఆ నష్టం ఆర్.టి.సి.పై వెయ్యడం మంచిది కాదని చెప్పడం జరిగింది. అట్లాగే ప్రైవేటు సంస్థల బస్సుల మీద చార్జెస్ పెంచారు;

కాని, యీనాడు ప్రైవేటు బస్సుల వారు ఆర్.టి.సి. డిపోల ముందు బస్సులు ఆపి, ప్రయాణికులను తీసుకువెడుతున్నారు. ఇవి నేషనలైజ్డు రూట్సులో నిత్యం నడుస్తున్నవి. ఆర్.టి.సి. బస్సుల వలె బహిరంగంగా నడుస్తున్నవి. దీనిని మీరు ఆపలేకపోతున్నారు. వీటి గురించి, ఇంకా అనేక విషయాల గురించి సూచనలు చెయ్యడం జరిగింది. ఇంక పొదుపు విషయం వుంది. 78 వరకు ఈ సంస్థ లాభాలలో నడుస్తూ వచ్చింది. 78 తరువాత దీనికి ఏమి రోగంవచ్చింది? మిస్ మానేజ్ మెంటు, మిస్‌ప్రాప్రియేషన్, పిల్ ఫరేజ్-ఒక లక్షణం కాదు, దివాళా తీయించడానికి ఎన్ని లక్షణాలు కావాలో అన్నీ వచ్చాయి నిర్వహణలో అసమర్థత కానివ్వండి, అవకతవకలు గానివ్వండి - దీని అసలు జబ్బేమిటో తెలుసుకుని వాటిని పరిష్కరించ కుండా – పురుమురిమి మంగలపై పడినట్లుగా - యిప్పుడు కార్మికులపై విరుచుకు పడడం న్యాయం కాదు. నేను మంత్రిగారికి ఒక విషయం మనవి చేయాలనుకుంటున్నాను—మినిమమ్ వేజ్ ఎంత వుండాలనేది గజేంద్రగడ్కర్ కమిషన్ సూచించింది. దాని ప్రకారం చూస్తే 36 కోట్లు కావాలి. సుమారు ఆరు కోట్ల వరకు మీరు యిస్తామంటున్నారు. కార్మికులు తొమ్మిది, పది కోట్ల వరకు యివ్వండి, మేము సర్దుకుంటాము అంటున్నారు. గజేంద్రగడ్కర్ కమిషన్ సూచన మేరకు వచ్చే 36 కోట్లూ వారు అడగడం లేదు, మీరు ఆరు కోట్లు యివ్వడానికి సిద్ధంగా వున్నారు. వారు తొమ్మిది వరకు యిస్తే సర్దుకుంటామంటున్నారు. ఆ విధంగా ఒక ఎగ్రిమెంటుకు రావడానికి పాయింట్ దగ్గరగానే వుంది. అందు వలన పరిస్థితి విషమించకుండా చూడాలి. ఈ సందర్భంలో కొన్ని వాదనలు తీసుకువస్తున్నారు-స్టాఫ్ ఎక్కువ వున్నదని-అందులో ఒకటి, గుజరాత్‌ను ఉదాహరణగా చూపారు. ఇక్కడ బస్సుకు 9,2 వుంటే అక్కడ 7 గురు చొప్పున వున్నారని, అక్కడ వర్కుషాప్ లేదు. టైర్ రిట్రెడింగ్ లేదు, ప్రింటింగ్ ప్రెస్ లేదు. ఇక్కడ అవన్నీ వున్నాయి. మీరు వీటన్నింటని వుపయోగించుకుంటే ఎంతో లాభం వస్తుంది, నష్టం రాదు. స్టాఫ్ ఏమి ఇక్కడ ఎక్కువ లేదు. వీటన్నింటినీ ఇక్కడ సక్రమంగా వుపయోగించుకోవడం లేదు. నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. మీరు, కార్మికులూ ఒక ఎగ్రిమెంటుకు రావడానికి—వారు కోరే దానికి, మీరు యిస్తామంటున్నదానికి దగ్గరగా రావడానికి పాయింట్ దగ్గరగా వుంది. దీనినొక ప్రెస్టిజిగా తీసుకోకండి. ఏదో ఒక రకంగా కార్మికుల సమస్యను ఎమికబుల్‌గా పరిష్కరించడానికి ప్రయత్నించండి, లాభదాయకంగా యీ సంస్థను నడపడానికి సూచనలు తీసుకోండి. గత సంవత్సరం ప్రతిపక్ష నాయకులతో మీరు ఏర్పాటు చేసిన కమిటీని వెనువెంటనే సమావేశపరచి, యీ సమస్యను థరోగా చర్చించి, శాశ్వత పరిష్కారం కనుగొనడానికి ప్రయత్నించమని నేను పదే పదే కోరుతూ విరమిస్తున్నాను.

10-30 a.m. శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, మంత్రిగారు స్టేటుమెంటు చేస్తూ కుప్పగా కూలిపోయే దశకు దోహదం చేయవద్దని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. నా మిత్రులు రాజేశ్వరరావుగారు చెప్పవలసింది చెప్పారు. నేను కొద్దిగా యాడ్

చేయదలచుకున్నాను. మొదటి నుంచి, ప్రత్యేకంగా 1978 నుంచి, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వల్లనే ఈ దశకు రావడం జరిగిందని ఈ విషయం ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. బాగా ఆదాయం వచ్చే రిమ్యునరేటివ్ రూట్లను ప్రైవేటువారికి ఆపరేట్ చేయడానికి బుద్ధి పూర్వకంగా అవకాశం ఇస్తున్నారు. ఏన్నికే ... ఉత్తరం వచ్చింది. విశాఖపట్టణం-టు-నరసీపట్నం, మాడుగుల-వయా అనకాపల్లి-విశాఖపట్టణం, విశాఖపట్టణం-టు-చోడవరం ఇటువంటి మంచి ఆదాయం వచ్చే రూట్లను జాతీయం చేయనీయకుండా ప్రైయివేటు ఆపరేటర్లు ఏ రకంగా పత్రిక ... స్తున్నారో చెప్పడానికి లేదు వాటిని జాతీయం చేయడానికి ... రావడం లేదు. ఇటువంటి పరిస్థితులలో దీనిని కుప్పకూలిపోయేటట్లు చేసేవారెవరని అడుగుతున్నాను. తీసుకుంటే జిల్లా మొత్తం తీసుకోవాలి వుంటుంది. అది చేయడానికి లేదు. రిమ్యునరేటివ్ రూట్లను తీసుకోడానికి ఇబ్బంది ఏమిటి? గూడ్స్ ట్రాఫిక్ తీసుకోడానికి ఇబ్బంది ఏమిటి? అనేక పద్ధతులలో ఆదాయాన్ని వృద్ధి చేసే పద్ధతులు ఆలోచించకుండా కార్మికుల డిమాండ్ల విషయం వచ్చేసరికి మొత్తం సంఘానికి కార్మికులకు మధ్య వైరుధ్యం కల్పించే విధంగా, గట్టిగా అడిగితే మూసివేయవలసి వస్తుందని చెప్పే పద్ధతి ఇప్పటికైనా విడిచిపెట్టాలని మనవి చేస్తున్నాను. పెద్ద తేడా లేదు కనుక సామరస్యంగా పరిష్కరించుకోవచ్చును. అదనంగా రెండు మూడు కోట్లు ఖర్చు అయితే అందుకు వేరే మార్గాలు అవలంభించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య:—అధ్యక్షా, ఇప్పుడు కాని ఇదివరలో కాని కార్మిక వర్గం కోరికలను వ్యతిరేకించాలని కాని వారి సమస్యలు పరిష్కరించకూడదని కాని నేను ఎటువంటి భావం వ్యక్తం చేయలేదు. వారి కోరికల గురించి కొంత మేరకు రాజేశ్వరరావుగారు చెప్పారు ఇంటరిం రిలీఫ్ క్రింద ఇచ్చినది, మీరు అంగీకరించినది ఆరు కోట్ల వరకు అవుతున్నది కదా, వారు 8-9 కోట్లు అయితే సర్దుకుంటామని చెబుతున్నారు కదా, పెద్ద తేడా లేదు కదా అని ఓంకార్ గారు అన్నారు. బహుశః వారు మరచిపోతున్నారు ఇంటరిం రిలీఫ్ క్రింద ఇచ్చినది, ఇప్పుడు ఇచ్చేది 6 కోట్లు అయితే, ఇన్సెంటివ్ స్కీము క్రింద రెండు-మూడు కోట్ల వరకు ఇస్తూనే ఉన్నాము. వారు చెప్పింది సరిపోతుంది. అందువల్ల వారి గుడ్ ఆఫీసెస్ ఉపయోగించి సరిచేయాలని కోరుతున్నాను. వారికి సమస్యలు లేవని కాదు కోరికలు కోరడం సహజం. ఏ మేరకు ఆర్.టి.సి. అంగీకరించగలదో అనేది ఆలోచించాలి. గోవిందరావు గారు రూట్ వైజ్ జాతీయం చేస్తే మంచిది, పనికి వచ్చేవి పనికి రానివి జిల్లా మొత్తం జాతీయం చేసే బదులు, అనే మాటలు చెప్పారు. నేను బడ్జెటు సందర్భంలో చెప్పాను. ఇదివరలో జాతీయం చేయడానికి సంబంధించి బిట్టర్ ఎక్స్‌పీరియన్సెస్ ఉన్నాయి కనుక ఇక ముందు జాతీయం చేసే విషయం ఆలోచించేటప్పుడు ఏరియా వైజ్ కాకుండా రూట్ వైజ్ చేసే విషయం మంచిదనేది నా వ్యక్తిగతమైన

అభిప్రాయంగా చెప్పాను. ప్రభుత్వం కూడా దానిని పరిశీలన చేస్తుంది. ప్రభుత్వం వైపు నుంచి ఆర్. టి. సి. వైపు నుంచి కాని ఎవరిని బెదిరించే ధోరణి లేదు. డిస్మిసల్ చేస్తామనే మాట కాదు. వారికి అప్పీల్ చేస్తున్నాను. చాలా డెలికేట్ పరిస్థితి ఇంకా అదనమైన భారం జీత భత్యాల క్రింద భరించే పరిస్థితి లో లేమని చెప్పాను, 1981–82 లో 22 కోట్ల రూపాయలు నష్టం వస్తుందని మొదట్లో అంచనా వేయడం జరిగింది. ఆయిలు, టైర్లు, ట్యూబులు, స్పేర్ పార్ట్స్, డి.ఎ. వగైరాలతో 35 కోట్లవరకు నష్టం పెరిగే ప్రమాదం కనిపించింది. దేశం మొత్తంలో ఉన్న రీతిగా కిలో మీటరుకు 6 పైసలు స్థాయికి అర్థ పైస పెంచడం వల్ల తీసుకువస్తే 9 కోట్లు వస్తుందని అనుకున్నాం. అనేకమైన ఎకానమీ మెజర్సు తీసున్నాం. కార్మికులు కూడా సహకరిస్తున్నారు కనుకనే ఫలితాలు కనిపిస్తున్నాయి. అందువల్ల భయానకమైన నష్టం రాకుండా సాధ్యమైనంతవరకు కుదించాలని ప్రయత్నాలు చేస్తున్నాము. ఆ ప్రయత్నాలు సత్ఫలితాలు కనిపిస్తున్నాయనే ఆశ ఉంది. వారి రివైజ్డ్ డిమాండ్లు సెప్టెంబరులో ఇచ్చారు, అక్టోబరులో చర్చలు జరిగాయి. మాకు జాప్యం చేసే ఆలోచన లేదు. న్యాయమైన మేరకు వారికి జీత భత్యాలు పెంచవలసిందే. ఆర్.టి.సి. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చేద్దాం అని ఉద్దేశం. గౌరవ సభ్యులు కూడా అటువంటి సలహా వారికిచ్చి అనవసరమైన ఆందోళనలకు వాటి మూలంగా అనేకమైన అవాంఛనీయ పరిస్థితులకు దారి తీయకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇన్సెంటివ్స్ క్రింద ఇచ్చాం కదా అంటున్నారు. వారు అడిగేది 1981 జూలై లో ఇచ్చిన ఇంటిరిం రిలీఫ్ కలుపుకుని రు. 100 లు కావాలి అంటున్నారు. రు. 70 ల వరకు మీరు కూడా అంగీకరిస్తున్నారు. మరొక మూడు కోట్ల రూపాయిల తేడా వస్తుంది. గజేంద్రగడ్కర్ సిఫార్సుల ప్రకారం 35 కోట్లు అయే ఖర్చును 9 కోట్లతో సర్దుకుంటామని వారు అన్నారంటే వారు కూడా చాలా వరకు రికన్సైల్ అయినట్లే కదా.

శ్రీ కె. రోశయ్య :—వారి ఇన్ఫర్మేషను కోసం చెప్పాను. ఇన్సెంటివ్స్ స్కీము కూడా ఇటీవల వచ్చిందే.

శ్రీ ఎం. ఓంకార్ :—సంతోషం—ఉత్పత్తి పెంచడానికి ప్రోత్సాహ పథకం క్రింద ఇచ్చింది ఇన్సెంటివ్స్. దానిని దీనికి జోడు చేస్తే ఎట్లా? మొత్తం ఆర్. టి. సి. వ్యవహారాన్ని ఆలోచించడానికి ప్రతిపక్షాలతో కూడిన కమిటీ వుంది. దానిని పనిచేయకుండా వుంచితే ఏమి ఉపయోగము? ఆ కమిటీని కూర్చోబెట్టి సలహాలను తీసుకొంటే ఈ సమస్య రాదు. ప్రతిష్ట సమస్యకాదు.

శ్రీ కె. రోశయ్య :—వారందరిని త్వరలో సమావేశపరిచి సలహాలను తీసుకొంటాను. నా దగ్గరున్న సమాచారాన్ని అందచేస్తాను.

శ్రీ గౌతు లచ్చన్న :—ఆ కమిటీ ఇంకా బ్రతికి వుందా?

శ్రీ కె. రోశయ్య :— వారందరి సలహాలను తీసుకొంటాను.

శ్రీ పి.హెచ్. రాజేశ్వరరావు :— ఇలాంటి కమిటీలు వేయడం, పని చేయక పోవడం జరుగుతూ వుంటుంది. మంత్రిగారు ఎంత వివరంగా చెప్పినా విషయం వచ్చేసరికి చాల జాగ్రత్తగా వ్యవహారికంగా మాట్లాడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య :— జాగ్రత్తగా మాట్లాడకపోతే ఏసి పాయింట్ చేసి కమిట్‌మెంట్ అంటారు కదా.

శ్రీ పి.హెచ్. రాజేశ్వరరావు :— విషయం చర్చించాము. సెప్టెంబరులో ప్రారంభించారు నవంబరులో వున్నాము. 10 రోజులలో ఈ సమస్యను పరిష్కరించడానికి అవకాశాలున్నాయి. ఉన్న కష్టసుఖాలను దృష్టిలో పెట్టుకుని ఏదో ఒక పద్ధతిలో పరిష్కరించాలి కాబట్టి ఒక కాల పరిమితిని నిర్ణయించాలి. కార్మికులలో సంతృప్తి కలిగి ఒక మేరకు పరిష్కారానికి ముందుకు వస్తున్న పరిస్థితి వస్తున్నది కాబట్టి కార్మిక నాయకులతో చర్చించి నిర్ణయానికి రావడానికి కాలపరిమితిని ప్రకటిస్తారా?

శ్రీ కె. రోశయ్య :— దీనికి కాల పరిమితి కాదు. సాధ్యమైనంత త్వరలో చేయాలనే ఆలోచన వుంది. వారికి తెలుసు రికగ్నైజ్డ్ యూనియన్ వెరిఫికేషన్ జరుగుతోంది. ప్రాసెస్‌లో వుంది కాబట్టి 4, 5 రోజులలో కాదు. అది కాగానే చర్చ చేద్దాము. వారి సలహాలు ఉపయోగించుకొంటాను.

(2) Prevalence of Pest Infection in Paddy Fields and non-supply of Pestieides

Minister for Agriculture (Sri Ch. Venkatrao):-Sir, The incidence, of Brown Plant Hopper (Domakatu) on paddy was reported in ten district in the State during Kharif 1981, The incidenee was severe in the Districts of West Godavari, East Godavari. Krishna and Guntur and on a small scale in the Districts of Nellore, Khammam. Warangal, Nalgonda, Nizamabad and Adilabad. The total area affected due to the attack of Brown Plant Hopper on paddy was about 17.09 lakh acres, but actually the area affected above the economic threshold limit was 8.11 lakh acres. The Agriculture Department promptly initiated action for control of Brown Plant Hopper on a war footing and arranged supply of Plant Protection Chemicals and equipment under various Plant Protection Schemes and treated a total area of 14.98 lakhs acres. An amount of Rs. 55.00 lakhs was allotted to the affected Districts towards purchase and distribution of Pesticides on No profit No loss basis'. Another amount of Rs. 27.92 lakhs as loans and about Rs. 47.00 lakhs as subsidy also were provided.

One Assistant Director of Agriculture was put incharge of each Samithi area and all the staff working in other Schemes were pooled to organise campaigns to advise the cretivators. Awareness was created among the cultivators and they were advised about the methods of spraying chemicals etc. through Leaflets, wall-posters, Radio Bulletins and Tom-Tom.

4 835 M.Ts of Granules, 291.995 M.Ts of Dusts and 11817 Litres of Liquids required for the control of the pests were supplied through the Agriculture Department and more quantities of these items were also supplied through other Agencies like Andhra Pradesh Agro Industries Development Corporation Markfed, Cooperative Societies and private dealers.

Initially there was shortage of granules like Thimmit and Phorate whose production capacity was limited, these were obtained from other States and adequate stocks of alternate chemical to control Brown Plant Hopper effectively were made availble in plenty. No complaint were received about the blackmarket sales of Pesticide at exborbitant prices. If any specific instances are brought to the notice of Government several action as per law will be taken.

Climbing Cut-worm pest incidence was noticed in Guntur, Krishna, West Godavari, Fast Godvari, Nalgonda and Adilabad Districts and in scattered areas in other districts like Khammam and Warangal. The total area affected was 72,756 acres but actually the area affected above economic threshold limit is 39,255 acres against which the Department has treated 61,564 acres. The Department has taken necessary action to control the pest on a war footing and averted damage to the erop.

(శ్రీ) ఎస్. చంద్రమౌళి :—దోమకాటువల్ల 17 వేల ఎకరాలు ఎఫెక్టు అయినది. ప్రకాశం జిల్లాకు కూడ వ్యాపించినది. మంత్రిగారు చెప్పినదాని కన్న ఎక్కువ భూమి ఎఫెక్టు అయినట్లు సమాచారం వస్తున్నది. ఈ సంవత్సరం వ్యవసాయ అధికారులు సరియైన సలహా యివ్వలేకపోవడంవల్ల, రైతులు గుర్తించలేకపోయారు. ఒక్కసారిగా దోమకాటు రావడంవల్ల రైతులు యితర కార్యక్రమాలలో వుండుటవల్ల సరియైన టైములో చూసుకొనలేక పోయారు. క్లోరేట సప్లయి చేశామన్నారు. బ్లాక్‌మార్కెటులో రు. 200 లు తేడాకు తక్కువ లేకుండా వుంది. సమితులద్వారా యిచ్చినట్లు లేదు. పోన్నూరు సమితికి యిచ్చామన్నారు. ఒకటిన్నర లక్షల రూపాయలు మంజూరు చేయడం, 44,000 తక్కావి ఋణాల క్రింద మంజూరు చేయడం జరిగింది. 60 మంది రైతులకు ఉపయోగపడింది తప్ప ఎక్కువమందికి ఉపయో

పడలేదు. రెల్లుపురుగు మహమ్మారిలాగ వుంది. ఎకరానికి 3 నుంచి 5 బస్తాల వరకు పంట తగ్గుతున్నది. ఈ పురుగు నివారణకు సంబంధించిన మందులు సరిగా దొరకడం లేదు, ప్రభుత్వం సరిగా వ్యవహరించడంలేదని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని గోల వుంది. ఇన్‌పుట్స్ ధర పెరిగింది వరదలు, వానలవల్ల ఎంతో నష్టపడుతున్నారు. శిస్తు రెమిషన్ యివ్వడమే, కాకుండా సహాయ కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం వుంది. సమితి స్థాయిలో మిస్‌చీఫ్ జరిగితే విచారించి అధికారులను శిక్షించి మందులు రైతులకు అందుబాటులో వుండేవిధంగా చూడాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. వెంకటరావు:—దోమకాటు తెగులు ప్రతి సంవత్సరం సెప్టెంబరు నెలలో వస్తుంది. ఎవ్వరూ అనుకోకుండా ఈ సంవత్సరం ఆగష్టులో రావటముతో రైతులు కాని, వ్యాపారులు కాని తయారుకాలేదు. వారు చెప్పినట్లు మొదట షార్టేజి వున్న మాట వాస్తవం. గవర్నమెంటు ఆఫ్ ఇండియా కావలసిన పెస్టిసైడ్స్‌ని అందుబాటులో వుంచడానికి చర్యలు తీసుకొన్నది. షార్టు టరమ్ లోన్సు యివ్వటం జరిగింది. కోఆపరేటివ్ సొసైటీలనుంచి లోన్సు యిప్పించడం జరిగింది; ఆయా జిల్లాలో ఏవిధంగా కంట్రోల్ చేయాలనే విషయంలో రేడియోద్వారాను, కరపత్రాలద్వారాను పబ్లిసిటీ యివ్వడం జరిగింది. కొంత ఊహించకపోవడం వాస్తవం వారు చెప్పినట్లు ప్రకాశం జిల్లాలో కొద్దిగా వచ్చివుండవచ్చు. తరువాత రిపోర్ట్ అయింది. కావలసిన సహాయాన్ని అందించడం జరిగింది. ఏదైనా యీ సంవత్సరం అక్కడక్కడ చిన్న చిన్న లోపాలు మందులు సప్లయి చేయడముతో జరిగితే ముందు ముందు రాబోయే కాలములో ఎటువంటి లోటు పాట్లు లేకుండా రైతులకు పెస్టిసైడ్స్ సక్రమంగా అందించడానికి రెడీగా వుంచుతామని మనవి చేస్తున్నాను.

### re: Retrenchment of workers in Hindustan Steel Works Construction Limited, Hyderabad.

శ్రీ జి. వెంకటస్వామి:—అధ్యక్షా, 28—3—81 రోజున వంద వర్కర్సును హిందుస్తాన్ స్టీల్ వర్క్సు కనస్ట్రక్షనులో హైదరాబాదులో రిట్రెంచ్ చేశారు. వారు సూపర్ ఎలాయ్ ప్రాజక్టు మిథాని, కాంచన్‌బాగ్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ లో పని చేసేటటువంటి కార్మికులు అక్కడ పనులు అన్నీ పూర్తి అయిన తరువాత వారిని అబ్జార్బ్ చేయాలనే సమస్యను యూనియను లేవదీసింది. మేనేజిమెంటు ఏమన్నదంటే, ట్రాన్స్‌ఫరబుల్ సర్వీసెస్‌ను తప్పకుండా చూస్తాము కాని లోకలుగా తీసుకున్న వారిని రిట్రెంచ్ చేయడం జరుగుతుందని; తరువాత కాంపెన్సేషను యివ్వడం జరుగుతుందని. దాని పైన రిట్రెంచ్ వర్కర్సు హైకోర్టుకు వెళ్లారు, హైకోర్టు వారి కేసును డిస్మిస్ చేసింది. అక్కడ వుండే వర్కర్సు జూనియర్ అసిస్టెంట్సు, డ్రైవర్సు, ఆర్టిజన్స్ ఫిల్లర్స్, మెకానిక్స్,

స్వీవర్సు మొదలయిన వారి రిట్రెంచ్ మెంటు విషయములో మళ్ళీ నోటీసు యివ్వడం జరిగింది–యిండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్టు ప్రకారం–ఎడిషనల్ కమీషనరు ఆఫ్ లేబరు ద్వారా కన్సిలియేషను మీటింగు 9-11-81 నాడు జరిగింది. 13-11-81 నాడు రెండవ కన్సిలియేషను మీటింగు జరిగినా యింకా సెటిల్ మెంటుకు రాలేదు. ఆ రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వం ఏమి చర్య తీసుకోవాలో తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— మంత్రిగారు చాలా సానుభూతిగా సమస్యను చూస్తున్నందుకు సంతోషం. వారు ట్రేడ్ యూనియన్‌లో పని చేసినవారు, వారికి తెలియని విషయం కాదు. ఇప్పుడు వారిని అబ్జార్బ్ చేసుకోడానికి లేదని కాదు. వైజాగ్‌లో 50 కోట్ల రూపాయల పని తీసుకొని చేస్తున్నారు. నేను అనకూడదు కాని – భారత దేశం అంతా ఒకటే భారతీయులందరు ఒకటే–లోకలుగా పని చేసేవారికి పని కల్పించిన తరువాత యితర రాష్ట్రాల వారిని తీసుకోవచ్చు. కాని దురదృష్టవశాత్తు యితర రాష్ట్రాల నుండి బీహార్, ఒరిస్సాల నుండి తీసుకురావడం, ఇక్కడ వున్నవారికి పని లేదని చెబుతున్నారు, అది మంచి వాదన కాదు. పైగా కన్సిలియేషను వ్యవహారములో మీరు చొరవ తీసుకొని మేనేజ్ మెంటును ఒప్పిస్తే తప్ప అది రావణాసురుడి కాష్టం లాగా అట్లాగే వుంటుంది. మీకు తెలిసిన విషయం, ఇప్పటికే అక్టోబరు 25వ తేదీన సిరంజు అనే నిరుద్యోగి ఉపవాసానికి గురై చచ్చిపోయాడు, వారందరు వుపవాసాలు చేస్తున్నారు. మీ శక్తియుక్తులను మీ పలుకుబడిని వుపయోగించి చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటస్వామి :— వారిని, నా లెవెలులో పిలిపించి మాట్లాడుతాను. అందులో వుంటే, వాచ్ మెన్, స్వీపర్సు, ఎటెండర్సుకు మళ్ళీ వైజాగ్‌లో ఎపాయింటు మెంటు యిచ్చే విషయములో మాట జరుగుతుంది, ఆ రిపోర్టు వచ్చిన తరువాత యిండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్టు ప్రకారముగా కోర్టుకు పంపించాలనే విషయం వుంది. దాని మీద ఆలోచన చేస్తాము.

## Papers laid on the Table

### Amendments to A.P. General Sales Tax Rules, 1957

The Minister for Commercial Taxes (Sri M. Manik Rao) :— Sir, I beg to lay on the Table a copy of the notification issued with G.O. Ms. No. 1346, Revenue, dated 25-8-1981 amending the Andhra Pradesh General Sales Tax Rules as required under Section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act, 1957.

Sri M. Manik Rao :— Sir, I further beg to lay on the Table a copy of the notification issued with G.O. Ms. No. 1366, Revenue, dated 27-8-1981 amending the Andhra Pradesh General Sales Tax Rules as required under section 39 (4) of the Andhra Pradesh Genera Sales Tax Act, 1957.

శ్రీ వి. వెంకట్రామ్ రెడ్డి :—అధ్యక్షా, 1966 వ సంవత్సర ఆంధ్ర ప్రదేశ అధికార భాషా చట్టములోని 5(1) సెక్షను క్రింద జారీ చేయబడిన సాధారణ పరిపాలన (ఓ.ఎల్. 1) శాఖ వారి 4-8-1981 తేదీగల జి.ఓ.ఎం.ఎస్. నెం. 408, ప్రతిని సదరు చట్టములోని 8(2) విభాగం క్రింద విలసిన రీతిగా సభా సమక్షము ముందు వుంచబడుతున్నది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, తమరి అనుమతితో. తెలుగు భాషా సంఘం నియామకం గురించి, వారికి యిచ్చినటువంటి పవర్సు ఏమిటి? తెలుగు వాడకాన్ని సమీక్షించి ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయవచ్చునన్నారు. వావిలాల గోపాలకృష్ణయ్యగారి కమిటీ రిపోర్టులోని సిఫారసులు యింత వరకు అమలు జరుగ లేదు. వారికి స్పష్టమైనటువంటి అధికారాలు యిచ్చి చర్య తీసుకోడానికి చూడాలి. లేకపోతే తెలుగుకు వచ్చిన తెగులు అలాగే వుంటుంది. అందుకని మంత్రిగారు సరైన చర్య తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ వి. వెంకట్రాం రెడ్డి :—ఇప్పటికే చాలావరకు ఆ సూచనలు అమలు చేయడం జరిగింది. యింకా చేస్తున్నాము. సభ్యుల సూచనలు ఏమైనా వుంటే వ్రాతపూర్వకంగా యిస్తే బాగుంటుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—వావిలాల గారి కమిటీ సిఫారసులను ప్రభుత్వం యింకా అమలు జరుప లేదు.

శ్రీ వి. వెంకట్రాం రెడ్డి :—ఇప్పటివరకు చాలా చేశాము. ఇప్పటికి చేస్తున్నాము. మీ సూచనలు ఏవైనా వుంటే పాటిస్తాము.

Sri M. Venkaiah Naidu :—The power to implement these decisions rests with General Administration Department. జి.ఎ.డి. వారు దాని మీద చర్య తీసుకోవాలి. విద్యా మంత్రిగారికి వున్న అధికారాలు చాలా తక్కువ. ముఖ్యమంత్రిగారు కూడ తెలుగులో మాట్లాడుతున్నారు. అందుకని ముఖ్యమంత్రిగారు దీనిని చాలా సీరియస్‌గా తీసుకోవాలి. మంత్రులు వేసే నోటింగ్సులో 90 పర్సెంటు యింగ్లీషులో వుంటున్నవి. వారే ఆదర్శంగా వుండకపోతే ఎట్లా? అధికార భాషా సంఘానికి కొన్ని అధికారాలు యిస్తారా?

శ్రీ వి. వెంకట్రాం రెడ్డి :—అధికార భాషా సంఘానికి ఏ మేరకు అధికారాలు యివ్వాలో ఆ మేరకు యివ్వడం జరిగింది. నవంబరు ఒకటవ తేదీ నుండి మున్సిఫ్ కోర్టుల్లో కేసుల న్యాయవిచారణ తెలుగులో పెట్టడం జరిగింది. క్రమేపి తెలుగును అధికార భాషా సంఘంవారి సూచనల ప్రకారం అమలులో పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవి చేస్తున్నాను. వావిలాల గోపాల కృష్ణయ్యగారి సిఫారసులేగాకుండా ప్రస్తుతం వుండే అధికార భాషా సంఘం యిచ్చిన సూచనలు కూడ అమలు చేస్తుందని మనవి చేస్తున్నాను. 17-9-1981 తేదీ గల ఆంధ్రప్రదేశ గెజిటు అసాధారణ సంచిక 1వ భాగము నందు ప్రచురిత మైన, విద్యాశాఖ వారి 17-9-81 తేదీగల జి. ఒ. ఎం. ఎస్. నెం 1036 ప్రతిని

భారత సంవిధానములోని 371–డి పరిచ్ఛేదపు (6) ఖండము క్రింద వలసిన రీతిగా సభాసమక్షముందుంచ బడుతున్నది.

Extension of clauses of the A.P Muttah' Jattu, Hamal and other Manual workers (Regulation of Employment and Welfare) Scheme, 1979

The Minister for Labour (Sri G. Venkataswamy) :—Sir I beg to Lay on the Table a copy of C.O.Ms. No. 590, Labour Employment, Nutrition and Technical Education (Lab. IV), dated 21st August, 1981 extending the clauses of the Andhra Pradesh Muttah, Jattu, Hamal and other Manual Workers (Regulation of Employment and Welfare) Scheme, 1979 as required under sub- section (2) of section 28 of the Andhra Pradesh Muttah, Jattu, Hamal and other manual workers (Regulation of Emloyment and Welfare) Act., 1976,

Mr. Speaker :—Papers laid.

## PAPERS PLACED ON THE TABLE

Statement placed in pursuance of the assurance given by the Minister (Marketing) while answering L A.Q.No 7846* on 28-4-1981.

The Minister for Labour (Sri G. Venkataswamy);—Sir, with your kind permission, on behalf of the Minister for Marketing, Warehousing and Weights and Measures, I beg to place on the Table a copy of the Statement showing the places where godowns are existing and under construction in pursuance of the assurance given by him while answering the supplementaries on L.A,Q. No. 7846 (Starred) on 28-4-1981.

Statement placed in pursuance of the Assurance given by the Minister (Textiles) while answering L.A.Q. No,7947* on 2-4-1981.

The Minister for Agriculture (Sri Ch.Venkata Rao):-Sir on behalf of tthe Minister for Handlooms and Textiles I beg to place or the table a statement showing the names of Primary Wool Weavers co-operative Societies affiliated to the Apex Society in pursuance of the assurance given by him while answering L.A.Q.No. 7947 (Starred on 2-4-1981.

Mr. Deputy Speaker :—Papers placed.

## BUSINESS OF THE HOUSE

11-00 a.m. శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—అధ్యక్షా, మనకు ఒక సాంప్రదాయం ఉంది. ఎవరైనా మంత్రిగా ఉన్నటువంటి వ్యక్తి మంత్రి పదవికి రాజీనామా ఇస్తే ఆయన ఈ హౌసులో దానికి గల కారణాలు చెప్పాలి. వారిని ముఖ్యమంత్రిగారే తీసివేస్తే ముఖ్యమంత్రిగారు ఏకారణాలచేత తీసివేసారో చెప్పవలసిన అవసరం ఉంది. శ్రీ నాదెండ్ల భాస్కరరావుగారిని ముఖ్యమంత్రిగారు మంత్రివర్గం నుంచి తీసివేసారో లేక ఆయనే రాజీనామా ఇచ్చారో తెలియదు. దానికి గల కారణా

కారణాలను ముఖ్యమంత్రిగారు తెలియజేస్తారా? సభాసాంప్రదాయం ప్రకారం చూస్తే ఆ విధంగా చెప్పే ఆనవాయితీ ఉంది.

Mr. Deputy Speaker :—Under what rule are you raising this issue in the House?

Sri M. Venkaiah Naidu :—Under the convention of the House.

రాష్ట్ర ప్రభుత్వం పరువుపోతుంది. ఒక సినిమాహాలులో ఇద్దరు మంత్రులు చెప్పులతో కొట్టుకునే పరిస్థితి వచ్చింది. అసలు మంత్రులిద్దరూ ఆ విధంగా కొట్టుకున్నారా లేదా అనే విషయం ఈ హౌసుకు చెప్పవలసిన అవసరం ఉంది. తరువాత ముఖ్యమంత్రిగారు ఆ ఇద్దరి మంత్రులకు సర్దుబాటు చేసారని పత్రికలలో వచ్చింది. అది నిజమేనా? ఇప్పుడు శ్రీ నాదెండ్ల భాస్కరరావుగారు కాని ముఖ్యమంత్రిగారు కాని స్టేటుమెంటు చెయవలసిన అవసరం ఉంది.

Mr. Deputy Speaker :—Raising all those things at a random by a Member without notice, is not fair.

Sri M. Venkaiah Naidu :—I am bringing this to the notice of the Chair and it is upto the Chair either to allow or disallow or the Chair might bring this to the notice of the Chief Minister.

Mr. Deputy Speaker :—The rule position is "A member who has resigned the office of Minister may, with the consent of the Speaker make a personal statement in explanation of his resignation." I did not get anything and there is no need for you. . . .

Sri M. Venkaiah Naidu :—Sir, I wanted to know from the Chair and I am now informed by the Chair that he has not sent any letter in this regard.

శ్రీ టి. అంజయ్య :—శ్రీ వెంకయ్యనాయుడుగారికి వేరే పనిలేదు. అన్ని పార్టీలోను కొట్లాటలు ఉంటాయి. వారి పార్టీలలోనూ ఉంటాయి. వారి పార్టీలో లేవా? వెంకయ్యనాయుడుగారిని వచ్చి మాపార్టీలో చేరమనండి. ఇప్పుడు మా పార్టీ గొడవ వారికెందుకు?

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—అంత ఖర్మ నాకు పట్టలేదు.

శ్రీ జి. లచ్చన్న :—మా పార్టీ విషయం ఇతర పార్టీలకు ఎందుకని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. వారిది మా పార్టీలాంటి సాధారణ పార్టీ కాదు. వారిది 6 కోట్ల మంది ప్రజలను పాలిస్తున్న పార్టీ. అందుచేత దాని పుట్టుపూర్వోత్తరాలు చెప్పకపోతే ఎలాగ? అందుచేత ముఖ్యమంత్రిగారు ఆవిధంగా చెప్పడం సవ్యమైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. 6 కోట్ల మంది ప్రజలను పాలిస్తున్న పార్టీ రోజూ తగవులాడుకొంటూ ఉంటే ప్రజలు ఏమి కావాలి? అధ్యక్షా, అందుచేత మీరైనా అది మాకు చాలా అవసరమని ముఖ్యమంత్రిగారికి చెప్పాలి.

శ్రీ టి. అంజయ్య :— శ్రీ అచ్చన్నగారికి కూడా ఇన్విటేషను ఇస్తున్నాను. వారు 6 మాసాలు ఈ పార్టీలో 6 మాసాలు ఆ పార్టీలో ఉంటే బాగుంటుంది.

శ్రీ జి. అచ్చన్న :—ఒక సినిమా హాలులో ఇద్దరు మంత్రులు చెప్పులు తీసుకొని కొట్టుకున్నారంటే ప్రజలు ఏమనుకోవాలి ?

శ్రీ టి. అంజయ్య :—మీరు పిక్చరు చూసి ఉండవచ్చు. పిక్చరు చూసి చెబుతున్నారు. పిక్చరలో అంతా కొట్లాడుకుంటారు. గన్స్‌తో కూడా కొట్లాడు కుంటారు. అది చూసి చెబుతున్నారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—ఇద్దరు మంత్రులు చెప్పులతో కొట్టు కున్నారని ఈనాడు పత్రికలో వచ్చింది.

వైజాగ్ స్టీలు ప్లాంటు గురించి డిస్కషను ఈవేళటి ఎజెండాలో ఉంది. ఇది రేపటికి వాయిదా వేయండి.

శ్రీ జి అచ్చన్న :—ఈ విషయం బి. ఎ. సిలో కూడా అనుకున్నాము. అందుచే వైజాగ్ స్టీల్ ప్లాంటు గురించి డిస్కషను రేపు తీసుకుంటే బాగుంటుంది.

Mr. Deputy Speaker :—I am postponing the half-an-hour discussion on the Steel Plant to to-morrow.

(Sri G. Mallikarjuna Rao in the Chair).

## SHORT DISCUSSION ON LAW AND ORDER SITUATION IN THE STATE

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట) :—అధ్యక్షా, ఈ శాంతిభద్రతల సమస్య మీద చర్చ ప్రారంభించేముందు ఒక విషయం చెప్పదలచుకున్నాను. తిరుపతి దేవస్థానంలో పోలీసులు జరిపిన దౌర్జన్యం మీద న్యాయ విచారణ జరిపించడానికి ఈ ప్రభుత్వం అంగీకరించింది. కాబట్టి తత్సంబంధమైన మంత్రులకు అభినందనలు తెలుపుతున్నాను. ఆ స్పిరిట్‌లోనే ఇప్పుడు మేము చెప్పే విషయాలలో కూడా ఎంతవరకు మంచి ఉందో, ఎంతవరకు చెడు ఉందోనని నిష్పక్షపాతంగా ఆలోచించి జరిగే తప్పులను అరికట్టడానికి శాంతిభద్రతలను పరిరక్షించడానికి కావలసిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. మాకు శాంతిభద్రతల విషయంలో ఇంతకుముందే ఒక నోటు ఇచ్చారు. ఆ నోటు మొత్తం వాస్తవానికి దూరంగా ఉంది. ఇందులో తీవ్ర స్వభావం కలిగిన నేరాలు, హత్యలు, మానభంగాలు—ఇలాంటివన్నీ తగ్గు ముఖంలో ఉన్నాయి, శాంతిభద్రతల పరిస్థితి మెరుగుగా ఉందనే అభిప్రాయం వచ్చేటట్లు చెప్పారు. నిజంగా వాస్తవ పరిస్థితి దీనికి పూర్తి విరుద్ధంగా ఉంది. ఇందులో చూపించిన లెక్కలకు నాలుగు రెట్లు హత్యలు, మానభంగాలు, దోపిడీలు మొదలైనవన్నీ జరిగాయి. ఈ విధంగా తక్కువ చేసి చూపించడం ఆ డిపార్టుమెంటుకు ఏవిధంగా గౌరవప్రదమో చెప్పండి. ఈ విధంగా తక్కువ చేసి చూపించడ

మంచి పద్ధతికాదు. నేను మొట్ట మొదటగా ఒక విషయం మనవిచేస్తాను. శాంతిభద్రతలను పరిరక్షించవలసిన పోలీసుల పరిస్థితి ఎలాగున్నది ? ఈ మధ్య పోలీసులు ఆందోళన చేసిన విషయం మనకందరికీ తెలిసినదే. వారిలో క్రమశిక్షణ కావాలని పట్టుపట్టేవారిలో మేము మొట్టమొదటివారం. పోలీసులకు ట్రేడ్ యూనియన్ హక్కులు ఇవ్వకూడదనే వారిలో కూడా మేము మొట్టమొదటి వారం. సామాన్య ఉద్యోగుల మాదిరిగా తక్కువ జీతాల సమస్య, ధరల పెరుగుదల సమస్యలతో వారు బాధ పడుతున్నారు. ఉద్యోగాల అపాయింటు మెంట్సులో, టాన్స్‌ఫర్సులో ఇళ్ళ సౌకర్యాలలో, ప్రమోషన్సులో, ఇతర సర్వీసు కండిషన్సులో ప్రభుత్వం న్యాయంగా ఉండాలని వారు కోరుతున్నారు. జమీందార్ల దగ్గర వెట్టిచాకిరీ చేసే పాలేళ్ళ క్రింద ఉండడానికి వారు సహించడం లేదు. వెట్టి చాకిరి ఉండకూడదు అని అంటున్నారు. మేము పోలీసులు ప్రజల మీద దౌర్జన్యము చేసినపుడు వాటిని తగ్గించాలని కోరే వారము. వారు నేరము చేస్తే వారి వీపు మీద కొట్ట మంటాము గాని ఆకలి కోసము అడిగినప్పుడు పొట్ట మీద మాత్రము కొట్ట వద్దని అంటున్నాము. వారికి ఉన్న జీవిత సమస్యలు పరిష్కరించమని మేము కోరుతున్నాము. పని భారము తగ్గాలి, రిస్కు ఎలవెన్సులు వగైరా ఇవ్వాలి అనే సమస్యలు వారిని బాధిస్తున్నాయి. అటు వంటి సమస్యలు ప్రభుత్వము దృష్టికి తీసుకురావడానికి వాళ్ళకు ఏదైనా ఒక వేదిక అవసరం. అందుకోసమే పోలీసు ఎన్.జీ.వోస్ ఎసోసియేషన్—అది ఒక ట్రేడు యూనియన్ సంస్థ కాదు, లేదా దానికి ట్రేడు యూనియను లాంటి హక్కు కావాలని కూడా కోరేవారము కాదు, ట్రేడు యూనియన్ హక్కులు వద్దు అనే వారిలో మేము ప్రధములము అనే సంగతి ఇది వరకే మీకు మనవి చేశాను. కాని వారు ప్రభుత్వ అధికారుల దగ్గర ప్రభుత్వం దగ్గర వారు రిప్రజెంటు చేసుకోవడం కోసం వాళ్ళకు ఏదో ఒక రకమైన సంస్థ అవసరం. ఈ సందర్భంలో నేను ఒక విషయం మనవి చేస్తాను. ఇటీవల ఒక అధికారి ఒక ప్రకటన చేశారు. డి. జి. పి. దగ్గర మొదలుకొని కాన్‌స్టేబులు వరకు అందరము ఒకే సంఘములో ఉండాలి అనేటటువంటిది. అంటే తోడేళ్ళు, గొర్రె పిల్లలు, మేక పిల్లలు, పెద్ద పులులు, ఎలుకలు, పాములు, కప్పలు అన్ని కలిసి ఒకే సంచిలో ఉండాలి అని అంటున్నారు. అది ఎట్లా న్యాయం ? 11-30 a.m.

శ్రీ టి. అంజయ్య :—పోలీసు వారిని అందరిని ఎలుకలు, నక్కలు కుక్కలు అంటున్నారు. అది మంచిగా లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :—నేను నక్కలు కుక్కలు అనలేదు. అంటే పరస్పర విరుద్ధమైన ప్రయోజనాలు కలిగినటువంటి వారు అంతా ఒక గూటిలో ఉండడం ఒక సంఘంలో ఉండడం మంచిది కాదు అని చెప్పాను తప్ప నక్కలు కుక్కలు అనే పదాన్ని మీరు నానోటిలో పెడుతున్నారు నేను అనని. పదాన్ని కాని నేను అనేటటువంటిది కాదు. ఇకపోతే ఇప్పటికి మనందరికి తెలిసిన విషయమే. అనేక మంది అనేక సంఘాలు పెట్టుకున్నారు. ఐ. సి. ఎస్. ఆఫీసర్లకు ఒక

సంఘము. పోలీసు సబార్డినేటు ఆఫీసర్సు అనేది పోలీసు ఎన్. జి. ఓ. ఆ అసోసియేషన్ అనేది పెట్టుకున్నారు. ఈ సందర్భంలో హైకోర్టులో దానిమీద చాల విస్తృతమైన వాద వివాదాలు కూడా జరిగాయి. ఇప్పుడు హైకోర్టు వారు కూడా అనేక రకాల డైరెక్షన్స్ ఇచ్చారు. నేషనలు పోలీసు కమిషన్ వారు చాల సూచనలు చేశారు. ఏ కేటగిరికి సంబంధించిన వారు ఆ కేటగిరిలో వారు యూనియన్ పెట్టుకోవచ్చు అనేటటువంటిదే దాని యొక్క సారాంశం. ఇవి అన్ని ఉన్నప్పుడు పక్షపాతంగా ఒక యూనియన్‌ని మాత్రం భుజాన వేసుకుని దానిని పెట్టి ప్రోత్సహించి ఇంకొక యూనియన్‌ని నిర్లక్ష్యం చేయడం లేదా కక్ష సాధింపుతో వారి మీద వ్యవహరించడం అనేది మంచిది కాదు. మనందరికి తెలుసు. గత రెండుసార్లుగా దేశం అంతటా పోలీసులు తమకు ఉన్న బాధలను వ్యక్తపరచుకోడానికి రకరకాల పద్ధతిలో ఆందోళన ప్రారంభించారు. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా హౌసులో కొన్ని హామీలు కూడా ప్రకటించారు. దురదృష్టాన అవి అన్నీ కాగితము మీద ఉండి పోయినాయి. వాటిని అమలు జరపడం ఈ రోజువరకు జరగలేదు. ఇప్పుడు ఒక విషయం మాత్రం మనం చూడాల్సి ఉంటుంది. ఇటీవల ప్రారంభించిన ఆందోళనలో ప్రధానంగా వ్యక్తమయిన నినాదాలు రెండే రెండు. ఇచ్చిన హామీలు అమలు పరచండి, మా ఎసోసియేషనుని గుర్తించండి. ఇది నిజంగా శాంతి యుతంగా జరుగుతున్న ఆందోళన. ఇందులో ఒక విషయం మాత్రం మనవి చేయవలసి ఉంటుంది. ఈ ఆందోళన పరిష్కరించడానికి ప్రభుత్వానికి పద్ధతులు లేవా? ఇది వరకు పరిష్కరించలేదా? కాని ఈ సారి ఎందుకు ఈ రకంగా చేసారు? కావాలని వారిమీద దమనకాండను ప్రయోగించి పరిస్థితిని విషమింప చేశారు. ఆ బాధ్యత మీది అనే సంగతి మనవి చేస్తున్నాను. వారిని అణచడానికోసం బోర్డరు సెక్యూరిటీ ఫోర్సు తెస్తారా, సెంట్రల్ రిజర్వు పోలీసుని పిలుస్తారా? అంతేకాదు కర్నూలులో జరిగిన దురదృష్ట సంఘటన. దానిమీద ఇప్పటికి సరిఅయిన విచారణ జరపలేదు. ఏ నాడో బహిరంగంగా జరపవలసిన విషయం. చచ్చిపోయాడు ఆ కాన్‌స్టేబులు. రైఫిల్ గుండు వల్ల చచ్చాడా? రివాల్వర్ గుండుతో చచ్చాడా? ఈ రోజువరకు తేల్చరేమండి దాని విషయమై? రకరకాల వదంతులు వస్తున్నాయి. ఒక సెక్షన్ పోలీసులు మరొక సెక్షన్‌కి వ్యతిరేకంగా ఉపయోగించడం అనేది మాత్రం మంచిది కాదు. దీని వెనుక ఒక పెద్ద కుట్ర ఉంది. దీనిని కనుక వారు కనిపెట్టి పరిష్కరించుకుంటే వారికి క్షేమం దేశానికి క్షేమంగా ఉంటుంది. ఏదో రకంగా యూనియన్ నాయకులను జాతీయ భద్రతా చట్టము క్రింద అరెస్టు చేశారు. ఆ చట్టము కేవలము గూండాలకోసము

స్మగ్లర్ల కోసము అని అప్పుడు చెప్పారు. కాని చేసినది ఏమిటి? వారి న్యాయమైన హక్కుల కోసము ఏదో మీ దగ్గరకి వచ్చి రిప్రజెంటు చేస్తేనో లేకపోయినట్లయితే ఒక డిమాన్‌స్ట్రేషను చేస్తేనో లేకపోయినట్లయితే ఒక టెంటు పెట్టుకుని కూర్చుంటేనో అటువంటి వారిని జాతీయ భద్రతా చట్టము క్రింద అరెస్టు చేయడం అది హాస్యాస్పదం. సహించరానిది. హావుసు:, దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను మీ అంతట మీరే ధిక్కరించుతున్న నేరను అవుతుంది. పైగా పట్టుకున్న డెటెన్యూలను మీరు చేసింది ఏమిటి? వారికి బి. క్లాసు ఇవ్వలేదు. సి. క్లాసు ఇచ్చారు. ఇందులో విచక్షణ చూపెట్టారు. పైగా వారిని చిత్రహింసలు పెట్టారు. మిగతా మరణ శిక్షలకు గురి అయి శిక్ష అనుభవిస్తున్న గూండాలతో ఈ ఎన్. జి. ఓ. ల నాయకులను జైలులో పెట్టి బాగా చిత్రహింసలు పెట్టి వారిచేత మాకు ఎన్.జి.ఓ., పోలీసు అసోసియేషనుకు ఏ విధమైన సంబంధంలేదు, ఇక మేము దానిలో సభ్యులుగా ఉండము. స్ట్రయికులో పాల్గొనము అని వారిచేత సంతకాలు చేయించుకునేంత నీచానికి దిగజారి పోయారు. పైగా వారిని రక్తము కారేటట్లు కొట్టారు, ఇదిగో రాజమండ్రి జైలులో రక్తము కారేటట్లు పోలీసులు కొడితే రక్తముతో తడిసిన గుడ్డ జైలు గుడ్డ ఇది ఇది నేను స్పీకరుగారికి వారి ద్వారా ముఖ్యమంత్రి గారికి చూపుతున్నాను ఇది ఏమి పద్ధతి ? దీనివల్ల ఏమి ఉపయోగము ? ఈ రకంగా డిటెన్యూలను కొట్టి కాగితాలమీద రాజీనామాలు తీసుకుని మీరు ఏమి సాధిస్తారు ? అంతేకాదు వారిని ఎక్కడ అరెస్టు చేశారో ఎవరికి తెలియదు. వారి కుటుంబాలను నిలువ నివ్వేరు. అనేక మందిని సస్పెండు చేశారు. ప్రభుత్వ క్వార్టర్సులో ఉండే వారిని ఉండనీయకుండా తరిమివేశారు. స్త్రీలమీద దౌర్జన్యాలు చేస్తూ ఉన్నారు. ఈ విషయాలు నేను పత్రికా ప్రకటన చేసినప్పుడు పోలీసు డిపార్టుమెంటు నుంచి దానిని ఖండిస్తూ ఒక ప్రకటన వచ్చింది అట్లా చేయలేదు. వారి కుటుంబాలను ఇబ్బంది పెట్టలేదు అన్నారు. నా దగ్గర ఆధారాలు ఉన్నాయి. కృష్ణారెడ్డి అనే ఎన్.జి.ఓ ల అధ్యక్షుడు 26-10-1981 తారీఖు నాడు రాజమండ్రి జైలు నుంచి చీఫ్ సెక్రటరీకి వ్రాశారు అయ్యా, నా కుటుంబాన్ని ఇంటినుండి తరిమి వేస్తున్నారు అని. కర్నూలులో జ్ఞానప్ప, అబ్రహామ్, రత్నం, లూకా అనే అనేకమంది కుటుంబాలను ఇళ్లలో లేకుండా తరిమివేశారు. అసలు అరెస్టు అయినది ఎంతమంది ? ప్రభుత్వం చాల తక్కువ సంఖ్య అంటుంది. నాకు తెలిసిన సమాచారం ప్రకారం 350 మందికి పైగా అరెస్టయినారు. అంతేకాదు మేము వారి పట్ల కక్ష సాధింపు ధోరణిలో వ్యవహరించము అన్నారు. కాని కక్ష సాధింపు ధోరణిలోనే జరుగుతూ వుంది. మునీరుద్దీన్ అనేటటువంటి ఎన్.జి.ఓ.ల నాయకుడు తాను ఆత్మాహుతి చేసుకుంటాను అంటే కమిషనరుగారు ఒక ప్రకటన ఇచ్చారు, వద్దు, నువ్వు రా, నీకు ఏ రకమైన హాని కలుగచేయము అన్నారు. అతనిని పట్టుకుంటే ఐదు వేలో ఎంతో

బహుమానం ఇస్తామని కూడా ప్రకటించారు. అతను ఆ హామీ పురస్కరించుకుని వస్తే ఆతనికి మీరు ఇచ్చినది ఏమిటి? సస్పెండు చేశారు. నానా రకాల బాధలు పెట్టారు. పోలీసు విచ్చలవిడిగా క్రమశిక్షణ లేకుండా వ్యవహరిస్తే బాగుంటుందంటారా? నేను మొదలే మనవి చేశాను. క్రమశిక్షణ ఉండాలి అనే వారిలో మేము ప్రథములము అని. ముఖ్యమంత్రి గారికి ఒకటి మనవి చేస్తున్నాను. కొత్త దాసు యొక్క ఉదంతం: హైదరాబాదు నగరంలో వచ్చినప్పుడు కమిషనరు గారు, డి.జి.పి. గారు, డిప్యూటి కమిషనరుగారు అసిస్టెంటు కమిషనరు గారు ఒకరిమీద ఒకరు పడి బజారున పడి పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తూ ఉంటే ఏమైంది మీ క్రమశిక్షణ? ఆనాడు మీరంతా ఎందుకు మాట్లాడలేదు? అంతేకాదు నగరంలో దొంగలు, హంతకులు కూసికోరులు రక్షింపబడుతూ ఉంటే ఎవరూ మాట్లాడరేం? హత్యలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా ఉన్న అధికారులకు మీరు ప్రమోషనులు ఇస్తున్నారే? అప్పుడు ఎటు పోయింది ఈ క్రమశిక్షణ? మెంబర్ల కొడుకులు మంత్రుల కొడుకులు హత్యలు చేసినా ఫరవాలేదు. వారికి బెయిలబుల్ కేసులు హత్యా కేసులు పెట్టేది లేదు. అప్పుడు ఎటుపోయింది మీ క్రమశిక్షణ?

11-20 a. m. రమీజాబీ కేసులో నిందితులను విడుదల చేస్తూ నాందేడు కోర్టు తీర్పు యిస్తే ఆ తీర్పును హర్షించి అది న్యాయానికి విజయం అని పొగిడిన పోలీసు సబార్డినేట్ ఆఫీసర్స్ యూనియన్ అది క్రమశిక్షణను పాటించేది అయిందా? దానికి యీ రోజున మీరు మద్దతు యిస్తారన్న మాట. చాదరఘాట్ దగ్గర ఒక హరిజనుని చావగొట్టి చంపినటువంటి పోలీసు అధికారి మీద చర్య తీసుకుంటే ఆ యాక్షన్‌ను రద్దు చేసి ఆయనను వెంటనే రీయిన్‌స్టేట్ చేసే దాకా మేము ఊరుకోము అని ఆందోళనకు దిగినటువంటి సబార్డినేట్ పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ అది క్రమశిక్షణను పాటించేది అయింది అన్న మాట. ఈ క్రమశిక్షణ యే రకంగా ఉంటుందో చెప్పడానికి మరికొన్ని ఉదాహరణలు చెప్పవలసి ఉంది. నోట్లో మూత్రం పోసి కొట్టి తుపాకులు గూండాలకు యిచ్చి వారి వెంబడి ఉండి హత్యలు సాగించినటువంటి వెంకటేశ్వర్లు అనేటటువంటి సబ్ యిన్స్‌పెక్టరులాంటి వారి మీద చర్య తీసుకోకుండా వారికి యింకా ప్రమోషన్స్ యిచ్చి ప్రోత్సహిస్తున్నారు. అది క్రమశిక్షణా? భద్రగిరి పోలీసు స్టేషను, కర్నూలులో అక్కడ సబ్ యిన్స్‌పెక్టరు గోకెరు, మల్లేరు వీరిని చావగొట్టినటువంటి వారి ఫోటోలతో సహా నేను హౌస్‌లో పెడితే యీ రోజువరకు మీరు యే చర్య తీసుకోలేదు. అది క్రమశిక్షణ అన్నమాట. చిలకలగూడా పోలీసు స్టేషను సబ్ యిన్స్‌పెక్టరు రామానుజం అనే వ్యక్తిని కొట్టి చంపించారని అతనియొక్క ఫోటోలు మీ ముందు పెడితే యీ రోజువరకు చర్య తీసుకోలేదు. ఇది క్రమశిక్షణా? యీసుకొండ సబ్ యిన్స్‌పెక్టరు పరకాలలో ఒక వ్యక్తిని చావగొట్టారని నిర్దుష్టంగా ఆధారాలతో చెప్పినా మీరు చర్య తీసుకోరు. ఇది మీ క్రమశిక్షణా? క్రమశిక్షణ అనేదానికి అర్థం యేమిటి? మా అసోసియేషన్‌ను గుర్తించండి లేకపోతే మా జీవిత సమస్యలు పరిష్కరించండి అంటే అది గూండాయిజం అయిందా? అది

క్రమశిక్షణా రాహిత్యం అయిందా? కాని మందిని చావగొట్టి హత్యలు చేసి మాన భంగాలు చేస్తే అటువంటి వారిని రక్షిస్తే అటువంటి వారికి ప్రమోషన్స్ యిస్తే, అటువంటి వారికి ఎక్స్‌టెన్‌షన్స్ యిస్తే అదంతా క్రమశిక్షణలో ఒక భాగం అయింది అన్న మాట. అది యీ ప్రభుత్వం యొక్క డిక్షనరీలో క్రమశిక్షణకు ఉన్నటువంటి అర్థం అన్న మాట. బండిని ముందుపెట్టి గుర్రాన్ని వెనక్కు పెట్టితే అది పరిష్కారం అయ్యేది కాదు. అధికారులు తమ ఫ్యూడల్ అహం భావ ధోరణిని పూర్తిగా మానుకోవలసి ఉంది. ప్రభుత్వం కూడా యీ పోలీసు డిపార్టుమెంటుకు ఒక పని ముట్టుగా దోపిడీ వర్గాలయొక్క గూండాలను కాపాడే టటువంటి సంస్థగా లేదా దోపిడీ వర్గాల గూండాలతో వారు కూడా గూండా

(Mr, Deputy Speaker in the Chair)

చర్యలకు పూనుకొని సాగించే పని ముట్టుగా చెసేటటువంటి పద్ధతులను యీ ప్రభుత్వం మానుకోవలసిన అవసరం ఉంది. ఆ దృష్ట్యా నేను వినియపూర్వకంగా మనవిచేసేదేమిటంటే మీరు యిచ్చిన హామీల ప్రకారంగానే యీ పోలీసు ఎన్.జి.ఓ.ల అసోషియేషన్ నాయకుల ఎడల కాస్త మర్యాద, కొద్దిగా మానవ కారుణ్య దృష్టితో వ్యవహరించాలని కోరతున్నామ. సస్పెండు అయిన వారిని డిస్‌మిస్ అయిన వారిని అందరిని రీయినిస్టేట్ చేయండి. ఆ చర్యలను అన్నీ రద్దు చేయండి. జైళ్ళలో ఉన్న వారిని అందరిని విడుదల చేయండి. బయటకు వెళ్లగొట్టిన కుటుంబాలను తిరిగి వారి క్వార్టర్స్‌కు పంపించెటటువంటి యేర్పాట్లు చేయండి. అదే రకంగా వారి అసోషియేషన్‌ను గుర్తించండి. దీనితో పాటు యీ పోలీసుల అశాంతికి ఆందోళనకు వారి మీద మీరు జరిపిన అత్యాచారాలు వీటి అన్నిటిని విచారించడానికి ఒక హౌస్ కమిటిని వేయండని కోరుతున్నాను. అది భవిష్యత్తులో పోలీసు డిపార్టుమెంటు ప్రజలకు అనుకూలంగా యెలా ఉపయో గించాలి, వారిలో అశాంతి లేకుండా ఉండడం యెట్లా, నేరాలు చేస్తే అధికా రులను అదుపులో ఉంచడం యెటా వగైరాలు అన్ని సమస్యలను అన్ని దృక్కో ణాల నుంచి విచారించి చేస్తే మీకు తగినటువంటి సలహాలు యిస్తుంది, ఉపయోగ పడు తుంది. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు యిది బాగా తోడ్పడుతుందని మనవిచేస్తున్నాను. రెండవది యిప్పుడు శాంతి భద్రతల విషయం వచ్చేప్పటికి అందులో మొదటి పాయింట్ యెమిటంటే యీనాడు సామాన్య ప్రజలకు రక్షణ ఉందా? మీరెక్కడయినా చూడండి మానభంగాలు, హత్యలు, దోపిడీలు, లూటీలు, జేబు కొట్టడాలు, మెళ్ళమీద ఉన్న ఆభరణాలను అపహరించడం, కార్లు యెత్తుకొని పోవడం, సైకిళ్ళు యెత్తుకొని పోవడం యివన్నీ విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ఇవి సిటీల్లో జరుగుతున్నాయి, గ్రామాలలో జరుగు తున్నాయి, క్రొత్త పద్ధతులలో జరుగుతున్నాయి. జీపులలో వచ్చి చేసి పోతున్నారు. పట్టపగలు జరుగుతున్నాయి. వేళపాళ లేదు. ఇది బందిపోటు దొంగల హయాం కన్నా, పిండారీల హయాం కన్నా మరింత దారుణంగా దుర్మార్గం అయిపోతోంది. ఒక్కొక్క సంఘటన చెప్పాలంటే చాలా టైము పడుతుంది. పట్టణాలలో, హైదరాబాదు రాజధానిలో యీ నేరస్థుల సంఖ్యకు అంతులేకుండా పోతోంది. అట్లాగే బస్సులలోను, రైళ్ళలోను యెక్కడ చూచినా అంతులేకుండా యీ నేరాలు జరుగుతున్నాయి. ఒకవైపు దొంగలు,

మరోకవైపు గూండాలు చేస్తున్న మాట నిజమే. కాని వారికి పోలీసు మద్దతు అధికంగా ఉందని చెప్పకతప్పదు. ఈ సందర్భంలో మీకు ఒక మనవి చేస్తున్నాను. పోలీసు డిపార్టుమెంటులో కొంత మంది నిజాయతీపరులైన ఆఫీసర్స్ ఉన్నమాట నిజమే. వారు వారి విద్యుక్త ధర్మాన్ని నిష్పక్షపాతంగా అమలు జరుపుతున్న మాట నిజమే. కాని అటువంటి వారి సంఖ్య చాలా తక్కువ. పైగా వారు నానా విధాలుగా కష్టాలకు గురి అవుతున్నారు. ఈపరిస్థితులలో యిక్కడ జరుగుతూ ఉండే నేరాలకు మద్దతు ఉంది. ఉదాహరణకు ఇబ్రహింఖాన్ సంగతి చూడండి. అయన పెరు మోసిన ఒక దొంగ, సుమారుగా మాకు అందిన సమాచారం ప్రకారంపదకొండుకోట్ల రూపాయలువిలువగల ఆస్తులుదురపహరణ అనండి, మోసం అనండి యేమైనా అనండి జరిగింది. గూండ యిజం జరిపినటువంటి వారిమీద సి.బి. సి.ఐ.డి. రిపోర్టు యిచ్చింది. ఈరోజు వరకు చర్య తీసుకో లేదు. తమ అనుమతితో ఒక రిపోర్టు మీకు చదివి వినిపిస్తే తెలుస్తుంది. ఈనేరాలకు యెవరు ప్రధాన బాధ్యులో, యీనేరాల వెనుక యెవరు ఉన్నారో, యీ నేరాలుయెందుకుపెరుగుతున్నాయో అంటె 1976 అక్టోబరు 20వ తారీఖున ఒక విచారణ అధికారి ఒక అసిస్టెంటు పోలీసు కమీషనరు, ఆనాడు పోలీసు కమిషనరు గారికి ఒక రిపోర్టు పంపించాడు. అందులోని విషయాలలో ఒక విషయం మాత్రంమీకు మనవిచేయవలసి ఉంది. అయన యెన్నెన్ని కేసులు యేరకంగా యేపోలీసు స్టేషన్‌లో ఎట్లా రిజిష్టరు చేయకుండా ఉన్నారు యేమి టనే సంగతి అంతా వివరిస్తు చేప్పిన విషయాన్ని మీకు మనవిచేస్తున్నాను. It is also seen from this register that apart trom the above offences, several other offences of theft of cycles etc., were entered in it but were not registered. కేసులు రిజష్టరు. చేయరు. పైగా రూ, 5,000 లుపోతె ఆడబ్బుపోయిన వారిని పిలిచి వారికి రూ. 100 లువారి చేతిలో పెట్టి .5000లు ముట్టినట్లుగా రశీదు తీసుకొని మరల యీవిషయం ఎక్కడ చెప్పవద్దు అన్నారు. ఇటువంటి వాటికి ఆధారాలు ఉన్నాయి. అంతే కాదు యివన్ని బయట పెట్టి విచారణచేస్తూ వుంటే ఇది చాలా సీరియస్ విషయం. ముఖ్యమంత్రిగారు వినాలి.

At this stage it is necessary to mention here that the conducet ing of the present enquiry by me was resented by the Senior offfcers of the City Crime Branch and their Subordinate Officers. As a matter of fact there was total hostility and efforts were made to stiflee the enquiry by effective interference when the pick pockets were called for enquiry, complaints were made in the courts and search warrents were got issued. The Crime Branch Staff approached other known pick-pockets and made them to become scarce, that is the reason as to why the other important pick-pockets could not be traced and examined. With regard to the pick pocketers whose statements were recorded in the present enquiry Haebus Corpus petitions were filed against me and others with fake allegations that I caused their disappearence. When this effort failed in the High Court, (Mohd. Yousuf) they filed a pivate complaint alleging wrongful confinement, torture and extortion

against me and others and the same was referred U/S 156 (3) Cr PC by the Court to the Dy. Commissioner of Police, Crimes for investigation. డిప్యూటీ కమీషనరులాంటి వారు కూడా రికార్డు చూపించలేదు. పోలీసు స్టేషన్‌లోకి రానివ్వలేదని చివరకు ఒక మాట అన్నారు అక్కడ యీ పోలీసు క్రైమ్ బ్రాంచి వారు అంతా నేరస్థులతో కుమ్మక్కు అయి ఉన్నారని. ఇదంతా చదివితే టైము అయిపోతుంది. వారందరిని కూడా మార్చినా తప్పు లాభం లేదు. ఆయన ఒక మాట అన్నారు.

In these circumstances this enquiry could not be carried on to its logical end it had to be stopped halfway. However, as per the evidence on record the following acts of commission and omission and mis-conduct on the part of the crime branch officers have come to light. అంటూ, ఏ ఆఫీసరు ఏ రకంగా చేశారో అనేక ఉదాహరణలు ఇందులో ఇచ్చారు. దీని అర్థమేమవుతుంది? నేరస్థులను రక్షిస్తున్న ఇక్కడున్న క్రయిం బ్రాంచి అధికారులు, పోలీసు డిపార్టుమెంట్ వారే ఈ విధంగా చేస్తున్నారని వారు స్పష్టంగా అందులో చెప్పారు. ఇటువంటి దీని మీద మీరు ఏమి చర్య తీసుకొన్నారు, ఈ నేరాలు ప్రతిచోట జరుగుచున్నాయి. పోలీసు డిపార్టుమెంట్ ఒక వైపు గ్రామాల్లో భూస్వాములతో, పట్టణాలలో పెట్టుబడిదారులతో కలిసి గూండాలను తయారుచేసి, ప్రజాస్వామ్య ఉద్యమాన్ని అణచడానికి పూనుకొంటూ వుంటే, మరొకవైపున ఆ భూస్వాముల యొక్క గూండాలకు పత్తాసుగా నిలుచుకుంటున్నారు. వెనక బ్రిటీషు, నైజాం కాలంలో జరిగిన ధోరణిలో వీళ్ల వ్యవహారము జరుగుచున్నది. పేద, న్యాయం, నీతి, ధర్మం, వారికేమీ అవసరం లేదు. భూస్వాములకు సేవ చేయడం, అధికారంలో వున్న పార్టీకి వుపయోగపడడం, లంచాలు తీసుకోవడం తప్ప, మరొకటి వారికి లేదు.

నా కాన్‌స్టిట్యూయెన్సీ గురించి నేను మరీ మరీ చెప్పడం బాగుండదు. 11-30 a.m. ఈ సందర్భములో కొన్ని ఉదాహరణలు చెప్పదలచుకొన్నాను. ఈ రోజు పరిస్థితి ఏమిటి? ఈ రోజు నరసంపేటలో స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి ఏర్పడింది. రేపులు, దొంగతనాలు జరగని దినం లేదు. గలబా లేని రోజు లేదు. ప్రజాసేవ చేసే డాక్టర్లు వుండలేని పరిస్థితి వుంది. బిజినెస్ వాండ్లు వుండలేని పరిస్థితి ఏర్పడింది. అధికారుల యొక్క ఎఫిషియెన్సీ ఈ విధంగా అక్కడ నడుస్తున్నది. ఒక వైపు భూస్వాములు కావాలని, ఈ భూస్వాములు కాంగ్రెసులో కొన్ని గ్రూపులను వుపయోగించి మా పార్టీ ఉద్యమాన్ని అణచడానికి ప్రయత్నము చేస్తున్నారు. పోలీసులు వారికి సంపూర్ణ మద్దతు యిస్తున్నారు. ఒక కాంగ్రెసు గ్రూపుతో మీరు యింకొక కాంగ్రెసు గ్రూపు వాని మీద అదే నక్షలైట్లను ఉపయోగించినపుడు వాళ్లను పట్టుకొని కాల్చివేస్తున్నారు. ఎందుకీ విచక్షణ? మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, జనతా పార్టీ, ప్రతిపక్షాల వారి మీదకు నక్సలైట్లను తోలుతారా. పెరకల్ల జగన్నాధం అనే మా జిల్లా కమిటి నాయకుడు మానుకోట తాలూకా, సత్తూరు గ్రామం వారిది. అయనను

ముక్కముక్కలుగా నరికారు. నక్సలైట్లు కాంగ్రెసు వారు కలిసి వాళ్లందరికి పోలీసు స్టేషన్‌లో రక్షణ ఇస్తున్నారు. వాళ్లు పోలీసు స్టేషన్‌లో వున్నారు. నాగేశ్వర రావు అనే ఒక నక్సలైట్ ఒక కాంగ్రెసు నాయకుణ్ణి చంపడానికి పోతే తరువాత ఆయనను పట్టుకొని పోలీసులు కలిసి, హింసించారు. అదే కాంగ్రెసు, నాయకుడు చేస్తే నక్సలైట్లు చావగొట్టారు. అది పోలీసులకు చెల్లుతుంది. ఉప్పుగూడెం అనే గ్రామములో కాంగ్రెసులో ఒక గ్రూపు, మరొక కాంగ్రెసు గ్రూపులో వున్నవాణ్ణి చావగొట్టిస్తే, అధికార పక్షములో వున్నవారు ఇన్‌ఫ్లూఎన్స్ చేస్తే, అక్కడ చనిపోయిన వారి యొక్క వ్యతిరేక గ్రూపువాండ్లు చనిపోయిన వారికి సంబంధించిన వారి ఆస్తులను ధ్వంసముచేసి, సర్వనాశనముచేసి, లక్షల రూపాయలు నష్టము చేశారు. అయితే మా పార్టీ కార్యకర్తలు చచ్చినచోట క్యాంపులుపెట్టి మా కమ్యూనిస్టులను ఇండ్లనుండి బయటకు పోనీయకుండా చేశారు. శాంతి భద్రతలను కాపాడే పద్ధతి ఇదేనా? నేరస్తులను అదుపులో పెట్టే పద్ధతి ఇదేనా? అంతేకాదు నక్సలైట్లను మేము అణచుతాము, నక్సలైట్లను మేము అదుపులో పెడతాము. వరంగల్, నల్గొండ జిల్లాలలో నక్సలైట్ల కార్యకలాపాలు పెరగడానికి ప్రధాన బాధ్యులు కాంగ్రెసు (ఐ) వారు. ప్రతిపక్షాలను అణచడానికి, మార్క్సిస్టు కమ్యూనిస్టులను అణచడానికి, వీరికి అన్ని రకాల రక్షణ, డబ్బులు, ఆయుధాలు, మందుగుండ్లు, సప్లయి మీరు చేశారు. ఎవరయితే మీ వెనకాల వుంటూ, మరొక గ్రూపులో చేరి, మీ గ్రూపులో మరొకరిని చంపితే పోలీసులు ఏమి చేస్తున్నారు? అప్పటికప్పుడు కాల్చేస్తున్నారు. ఇప్పటి వరకు నాకందిన సమాచారం ప్రకారంగా 11 మందిని పైగా ఈ విధంగా.. ...(బెల్) ఈ రకంగా జరుగుతున్నదని మేము షనవి చేస్తున్నపుడల్లా ముఖ్యమంత్రి గారు ఏమంటున్నారంటే నేను ఆరు అణాల కూలి నుండి వచ్చానని అంటున్నారు. సంతోషమే. కూలీ వర్గము నుండి వచ్చారు, మంచి వారు. 5వ తేది వరంగల్ పర్యటన వెళ్ళారు. ఎల్లంపేట గ్రామములో ఒక సర్పంచి వెనకబడిన కులస్థుడు, కాంగ్రెసు (ఐ) పార్టీకి చెందినవాడు. చేతులు విరిగాయి. ఆయన వచ్చి అయ్యా మంత్రిపల్లెలో వున్న ఎస్.ఐ. కొట్టాడంటే హృదయం ద్రవించి, వెంటనే ఎస్.ఐ. ని సస్పెండు చేయండి, డిస్మిస్ చేయండని ఆర్డరు ఇచ్చారు. 2 వేలు రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని ప్రకటించారు. ఆ విధంగా 5 నిముషములలోనే మంత్రిపల్లె దేశముఖ్ గారు చెవిలో ఏమి ఏమి గుసగుసలాడారో, ఈ రోజు వరకు ఎస్.ఐ. మీద చర్య లేదు. దెబ్బలుతిన్న కాంగ్రెసు (ఐ) సర్పంచికి ఎక్స్‌గ్రేషియాగా ఒక పైసా ముట్టలేదు. ఫలితం ఏమి? ఎల్లంపేటలో అక్కడ దేశముఖ్‌కి బలం వుంది. ఇపుడు ఆ ఊరిలో 40 కుటుంబాలు వూరిలో లేకుండా పోతున్నాయి. నోటిలో మలం పెట్టి కొట్టి భూస్వాములు దౌర్జన్యం సాగిస్తున్నారు. అయ్యా, తమరు కూలీగా వుండి, ఆరు అణాలు కూలీ తీసుకొని పనిచేసే కూలీల తరఫున పని చేస్తున్నారా? లేక ఆరు

అణాలు మాత్రమే కూలీ రేటు యిచ్చి, దోచుకునే భూస్వాముల తరఫున పని చేస్తున్నారా అని అడుగుతున్నాను? మీరు చర్యలు తీసుకుంటే.........(బెల్) ఈ సందర్భంలో యింకొకటి మనవి చేయక తప్పదు. మతకలహాల హిందూ ముస్లింలు ఐక్యంగా వుండాలని కోరేవాడిని నేను. రమీజాబీ కేసు సందర్భములో హిందూ ముస్లిములు అనే భేదము లేకుండా ఏకంగా వున్నారు. కాని బలమైన అభిప్రాయాన్ని, ఆరోపణలను నేను అనేకసారులు చేశాను. ఇప్పుడూ చెబుతున్నాను. ఏమిటంటే హిందూ ముస్లింలు ఐక్యంగా వుంటే ఈ ప్రభుత్వానికి వారి హక్కులకోసము పోరాడే ఉద్యమాలు తమకు ముప్పు వస్తుందనే అభిప్రాయముంది. మత కలహాలు పెరగడానికి సి.ఐ.డి. పాత్ర కూడా వుంది. వారికి ఎక్కడ ఏమి జరుగుచున్నదో తెలుసు. హిందూ మతోన్మాద శక్తులు, ముస్లిం మతోన్మాద శక్తులు వారి కార్యకలాపాల విషయం చాటు ముచ్చట ఏమీ కాదు. పోలీసులు వాళ్ళను కావాలని ఎటు ఎగ రేసేదాన్ని అటు ఎగరెసి, ఇంత దారుణమైన స్థితికి తీసుకొని రావడం జరిగింది. ఈ సందర్భములో మంత్రులకున్న ధోరణిని ఖండిస్తున్నాను. హిందూమతమునే కావాలని ప్రేరేపించి, ప్రోత్సహించేటటు వంటి ధోరణి తాము అధికారములో వున్నంతకాలము మానుకోవాలి. బయటకు పోయిన తరువాత మీరు ఏమైనా చేసుకోండి. చార్మినార్‌కు హిందూ దేవాలయం వుండడం అనేది ఎవరు ఏ రూపంలో సమర్థిస్తారు? పైగా రోజూ ఒక్కొక్క మాట వస్తూ వుంటే మీరు ఎట్లా అనుమతిస్తున్నారు? వాటికి మీరు ఎట్లా ప్రారంభోత్సవం చేస్తున్నారు? ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరించవలసి వస్తుంది. (బెల్) నా సూచన ఏమిటంటే పోలీసు వైఖరిలో పూర్తిగా మార్పు రావాలి. పేద ప్రజలకు దళిత వర్గాలకు అనుకూలంగా సహాయం చేయాలనే వైఖరి తీసుకొని రావలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా నిలబడాలి. పోలీసు జులుం ఎక్కడయితే తీవ్రంగా వుంటుందో నేషనల్ పోలీసు కమీషన్ చెప్పిన సూచనల ప్రకారంగా ఎక్కడెక్కడ అవసరమో అక్కడ జుడిషియరీ ఎంక్వయిరికి సిద్ధపడాలి. పోలీసు మీద పబ్లిక్ కంట్రోల్, దానికి అవసరమైన మెకానిజం ఏర్పాటు చేయాలి. అది జరిగినపుడే అంతా సాధ్యమవుతుందని చెబుతున్నాను. శాంతి భద్రతల పరిస్థితి నానాటికి తీసికట్టు నాగంబొట్టు' లాగా క్షీణించి పోతున్నది. ఆత్మవంచన పరవంచనకరంగా వుంది. ఈ తీవ్రమైన పరిస్థితి నుండి బయట పడడానికి నేరస్థుల మీద కఠినమైన చర్యలు తీసుకోవలెను. పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించి అవసరమైతే ప్రతి పక్షాల సలహాలు తీసుకోవలెను, పోలీసు బలం మీద పబ్లిక్ అదుపు, చేస్ అండ్ మీన్స్ వుండాలని చెబుతున్నాను.

శ్రీ డి. సురేందరరావు (జగిత్యాల):—అధ్యక్షా, లా అండ్ ఆర్డరు సందర్భములో యావత్తు దేశములో ఒక విధమైన అభిప్రాయం ఏర్పడింది. కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించబడ్డ జగిత్యాలకు సంబంధించి, జగిత్యాల శాసన సభ్యుడిగా నాకున్న అనుభవాన్ని, బాధలను ఈ సభ ద్వారా తెలియజేయాలని అనుకొంటు

న్నాను. ఎప్పుడయినా ఈ రాష్ట్రము నుండి బయటకు వెళ్లినపుడు, లేదా ఇతర
రాష్ట్రాల నుండి ఈ రాష్ట్రానికి రావలసిన సందర్భములో ప్రతి ట్రెయిన్
కంపార్ట్‌మెంట్ మీద జగిత్యాల–సిరిసిల్లలను కల్లోలిత ప్రాంతాలుగా ఎత్తి
వేయాలి, భూస్వాముల దౌర్జన్యం నశించాలి బోర్డు చూచినపుడల్లా నాలో
కలుగుతున్నది ఏమిటంటే ఇక్కడి వాతావరణం ఈ రకంగా మారడానికి ఏమి
కారణం, ఇంకా ఇది ఏ విధంగా మారుతుందోననే భయంతో, కొన్ని
నిష్పక్షపాతమైన విషయాలను మీ ముందు చెబుతున్నాను. నేను
కొన్ని విషయాలు యిక్కడ నిష్పక్షపాతంగా చెప్పడానికి ప్రయత్నం
11-40 a.m చేస్తాను. లా అండ్ ఆర్డర్ అనేది కేవలం పోలీసుల మీదనే ఆధారపడి ఉంటుంటే
అది భ్రమే అవుతుంది. ఈ లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ బాధ్యత పోలీసుల
మీద 25 శాతం ఉంటే మిగతా ప్రజలమీద అది 75 శాతం ఉంది. ఉదాహరణకు
కొన్ని విషయాలు నేను చెప్పదలచుకున్నాను. ప్రతీ సమాజంలో మంచివారు
చెడువారూ ఉన్నట్లే పోలీసులలో కూడా మంచివారు చెడువారూ కూడా
ఉన్నారు. మా జగిత్యాల ప్రాంతం కల్లోలిత ప్రాంతం కావడానికి ముఖ్యంగా 100
కి 99 పాళ్లు రెవెన్యూ డిపార్టుమెంటుకు బాధ్యత ఉంది. ఈ రెవెన్యూ ఆఫీసర్సు
ఆ ప్రాంతంలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలియ
జేస్తున్నాను. ఇంతకు పూర్వం కరీంనగర్‌లో శాంతిభద్రతలకు నష్టం వాటిల్లిందంటే
దానికి కారణం హరిజనులకు కేటాయించిన యిళ్ల స్థలాలలో వారు గుడిసెలు
వేసుకుంటూ ఉంటే అక్కడ ఒక పోలీటెక్నిక్ కాలేజీ కట్టడానికోసం రెవెన్యూ
డిపార్టుమెంటువారు ఆ స్థలాలను ఖాళీచేయించడం జరిగింది. అందువల్ల హరి-
జనుల భూమిని ఖాళీచేయించే సమస్య అక్కడ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్‌గా
తయారు అయింది. మరొక రెండు విషయాలు మీ దృష్టికి తీసుకురాదలచు
కున్నాను. ముఖ్యంగా నేను జగిత్యాల శాసన సభ్యునిగా ఎన్నిక అయిన తర్వాత
హవుస్ సైట్స్ విషయంలో ఆలోచన చేస్తే 100 కి 50 కేసులు కోర్టులో స్టేగా
ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులలో కోర్టులలోని ఆ స్టేలు వెకేటు కావడంలేదు
అటువంటి పరిస్థితులలో ప్రజలకు ప్రభుత్వంపైన ఏమి నమ్మకం ఉంటుంది? పేద
లు అందరూ కూడా భూములు దొరుకుతాయనే ఆశతో ఉన్నపుడు వారికి ఆశలు
యీ ప్రభుత్వం కల్పించి తరువాత ప్రభుత్వం వారి విషయంలో ఏమీ చేయలేక
పోతున్నది. ఇపుడు యీ లాండు ఎసెస్‌మెంటు కమిటీలలో మీరు భూస్వా
ములను మాత్రమే మెంబర్లుగా వేస్తున్నారు. అందువల్ల
ప్రజలకు మనము చేసే విధానాలవల్లే వారికి మన మీద నమ్మకం కలుగు
తుంది. నా నియోజకవర్గములో దాదాపు 20 ఏళ్ళుగా వారి క్రింద ఉన్న
భూమిని భూస్వాములు అక్రమంగా 1979 లో ఆక్రమించుకొని అదే భూమిని
ఇతరులకు అమ్మినట్లు కూడా రికార్డులలో చూపించి యీ రకంగా రెవిన్యూ
డిపార్టుమెంటు వారితో కలిసి అన్యాయాలు చేస్తూంటే యీ రెవిన్యూ
డిపార్టుమెంటు ఏమి చేస్తున్నది. అక్కడ ప్రభుత్వ ఆదేశాలు ఏమిటంటే సహకార
రంగంలో ఉన్నవారిని ఎన్నికలు జరిపేటపుడు ట్రాన్స్‌ఫర్ చేయకూడదని
స్టాండింగ్ ఇనస్ట్రక్షన్స్ ఉంటే అక్కడ కలెక్టరు ఒక కో ఆపరేటివ్ సూపర్‌వైజరును

బదిలీ చేసారు. ఆయన మీద చార్జెస్ ఏమైనా ఉన్నాయా అంటే ఏమీలేవు. నేను ఎడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ మీద చేసాము అని కలెక్టరుగారు అంటున్నారు. రెండవ తేదీన ఆ సూపర్‌వైజర్ మీద రిప్రెజెంటేషన్స్ వచ్చాయి. 20, 25 మంది సర్‌పంచులు చేరి ఆ సూపర్‌వైజరుమీద ఒక జాలీ రిప్రెజెంటేషన్ తయారు చేయించి కలెక్టరుకు యిచ్చారు. దానిమీద కలెక్టరుకు కలెక్టరు ఎంక్వయిరీకి పెట్టారు. అట్లాగకనుక చేసే పద్ధతిలో నేను కూడా ఒక జాలీ రిప్రెజెంటేషన్‌ను మా సమితిలో ప్రసిడెంట్సు, సర్‌పంచులచేత కలెక్టరుమీద వ్రాయించి కంప్లయింట్ చేస్తే ఆ కలెక్టరును బదిలీ చేస్తారా అని అడుగుతున్నాను. సహకార రంగానికి సంబంధించినంతవరకూ అక్కడ ప్రెసిడెంట్సుమీద, కార్యదర్శులమీద, బ్యాంకుకు సంబంధించిన వారిమీద కంప్లెయింట్స్ వస్తే తప్పనిసరిగా దానిని విచారించ వచ్చును. కాని బ్యాంకులకు సంబంధంలేకుండా ఆ వాతావరణానికి సంబంధంలేకుండా ఆ ఏరియాకు సంబంధంలేకుండా ఉన్న వారిని ఒక జాలీ రిప్రెజెంటేషన్ తయారుచేసి కలెక్టరుకు యివ్వడం, ఆ కలెక్టరును ఒక టూల్‌గా, ఒక ఇన్‌స్ట్రుమెంటుగా తయారుచేసి యీ రాజకీయ వ్యక్తులు ఉపయోగించుకోవడం మంచిది కాదు. ఈ కలెక్టర్సు వేకెన్సీలు రాష్ట్రంలో చాలా చోట్ల ఉన్నపుడు అదే డిస్ట్రిక్ట్‌లో జాయింటు కలెక్టరుగా మూడు సంవత్సరాలుగా పని చేసిన జాయింటు కలెక్టరును కలెక్టరుగా ఎందుకు వేయాలి? అటువంటి పరిస్థితులలో లా అండ్ ఆర్డర్ ఉండాలంటే ఎట్లాగు ఉంటుంది. ఈ రకమైన వ్యక్తులు ఉంటే అక్కడ వాతావరణం కలుషితం కాకుండా ఎట్లాగు ఉంటుంది? నేను ఒక విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. నా కానిస్టిట్యుయన్సీలో 10 ఏళ్ళ క్రితం నుంచి ఒక సీడ్ ఫార్మ్కు సెంటరు ఏర్పాటు చేయాలని చూస్తున్నాము. దానికోసము 100 ఎకరాలు 90 మంది చిన్న రైతుల కోసము ఎక్వయిర్ చేస్తున్నాము. శాసన సభ్యునిగా నేను దీని విషయంలో చేయవలసిన దంతా చేసి యిక లాభంలేదని యీ భూమి సేకరణకు ముఖ్యమంత్రిగారికి విన్నపము చేసుకుంటే ముఖ్యమంత్రిగారు దీని విషయమై రిపోర్టు పంపండి అని కలెక్టరుకు పంపించారు. కాని దీనిమీద అక్కడ కలెక్టరు ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. ఇందులో భూస్వాములకు సంబంధించిన భూములు ఉండడంచేత ఆరు నెలలు అయినా కాని కలెక్టరు రిపోర్టు పంపకుండా జాప్యం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు యీ చిన్న రైతులకు సహాయం చేయడానికి దగ్గరలో ఏమైనా భూములు ఉంటే చూడవలసిందిగా కూడా చెబితే దీనిమీద కలెక్టరు ఏమీ యాక్షన్ తీసుకోలేదు. శాసన సభ్యునిగా నా అసమర్థతను, నా నిస్సహాయస్థితిని వ్యక్తము చేసిన తరువాత ఆ చిన్న రైతులు కోర్టుకు వెళ్ళడం జరిగింది. వారు కోర్టునుంచి స్టే తెచ్చుకున్నారు. తరువాత కూడా అక్కడ కోర్టు ఆర్డర్సు ఉన్నా స్టేటస్‌కో మైన్‌టైన్ చేస్తున్నారు. ఇట్లా పోలీసులు రెవిన్యూ అధికారులు కలిసి కోర్టు ఉత్తర్వులను కూడా ఖాతరు చేయకుండా ఉంటే ప్రభుత్వం మీద ప్రజలకు ఏమి నమ్మకం ఉంటుంది. ఈ వ్యవహారాలు అన్నీ కూడా నేను కల్లోలిత ప్రాంతం అయిన జగిత్యాల ప్రాంతానికి చెందిన శాసన సభ్యునిగా అక్కడ జరుగుతున్న స్టాబింగ్ ఇన్సిడెంట్సు చెప్పాలి. పోలీసులు క్రిమినల్స్‌ను వదలిపెట్టి నిర్దోషులను

బాధిస్తున్నారని చెప్పడానికి నేను ఒక ఇన్సిడెంటు ఉదాహరణగా చెబుతాను. మెట్టపల్లి ఎస్. ఐ. గారు ఒక వింతైన విషయం చేసారు. ఒక పల్లెటూరులో ఎవరో ఎవరినో తిట్టారు, కొట్టారు అని ఒక అతను కంప్లెయింటు చేస్తే ఆ కంప్లెయింటు చేసినవాడు ఎస్.ఐ. కి సంబంధించినవాడు కాబట్టి అందులో నిజా నిజాలు ఏమిటో తెలుసుకోకుండా 24 గంటలు ఒక వ్యక్తిని అతను ఏమీ నేరము చేయకపోయినా ఆ సబ్ ఇన్‌స్పెక్టరు లాకప్‌లో ఉంచాడు. ఎవరో పోలీసు కంప్లెయింటు చేసారని యిట్లా లాకప్‌లో పెడితే ప్రజలకు పోలీసులమీద ఏమి నమ్మకం ఉంటుంది. జగిత్యాల కల్లోలిత ప్రాంత శాసన సభ్యునిగా నేను కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. దీనిమీద తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—అధ్యక్షా, శాంతిభద్రతలు పరిస్థితిపైన ప్రభుత్వము వారు సమర్పించిన నోటు చాలా ఆశక్తితో చదివాను. కాని అందులో ఏమీ అసలు విషయాలు లేకపోవడం వల్ల పూర్తిగా నిరాశ పడవలసిన పరిస్థితి ఏర్పడింది. గత 1980–81 సంవత్సరమునకు సంబంధించి మాత్రమే అంకెలు కొన్ని పోల్చి తీసుకొని అందులో లూటీలూ, దుర్మార్గాలు పోల్చి గత సంవత్సరమునకు యీ సంవత్సరమునకు పోల్చి చూస్తే యీ సంవత్సరం మెరుగుపడిందని సంతోషపడే ప్రభుత్వ వైఖరిని, విధానాన్ని మొదలు నేను ఖండించవలసి ఉన్నది. నా అభిప్రాయంలో శాంతిభద్రతలంటే ఏదో పోలీసు కానిస్టేబుల్స్ చెప్పినట్లు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్సు మాట్లాడినది రికార్డులో వ్రాసుకొని దానిమీద నిన్నటికంటే యీ రోజు బాగుంది అని చెప్పుకోవడం యీ ప్రధాన సమస్య లా అండ్ ఆర్డరుకు ప్రభుత్వం న్యాయము చేసినట్లు కాదు. అసలు యీ శాంతి భద్రతలు పరిస్థితి అంటే దొంగతనాలు పట్ల ప్రభుత్వం పట్ల, పోలీసుల పట్ల ప్రజలకు ఎలాంటి భేదాభిప్రాయాలు ఉన్నాయి అనేది ప్రభుత్వం గ్రహించాలి. ఇందులో చాలా రాజకీయ సమస్యలు ఇమిడి ఉన్నాయి అందువల్ల యివన్నీ చాలా లోతుకు పోయి పరిశీలన చేయాలి. అట్లా చేయకుండా
1–50a.m. గత సంవత్సరం కంటే శాంతి భద్రతల పరిరక్షణలో యీ యేడు బాగుంది అనడం సబబుకాదు. అందులో ఏమాత్రం మార్పులు వచ్చినాయి అనే పద్ధతులలో లోతుకు వెళ్ళి పరిశీలించాలి. గాని ఏవో పైపై పూతలు పెట్టి గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి పోల్చి చూసినట్లయితే పరిస్థితి బాగా ఉన్నదని చెప్పే పద్ధతి ఏ మాత్రం న్యాయం కాదు. ప్రభుత్వం ఈ విధంగా కన్ను నీరు పెడ్చినట్లుగా పూడ్చినట్లుగా చేస్తున్నది తప్ప శాంతి భద్రతల సమస్య పట్ల లోతు అయిన ఆలోచన చేయకపోవడం చాల ప్రశ్నించదగిన విషయం.శాంతి భద్రతలకు సంబంధించినంత వరకు మీకు తెలియనిది కాదు,దీని వెనుక సాంఘిక అలజడి ఉంటుంది.దాని కారణంగా అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. సాంఘిక అలజడి సమస్యలు ప్రధానం అని అనుకొన్నప్పుడు ఈ సాంఘిక పరిస్థితి మెరుగు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం తీసుకొన్నటు వంటి దీర్ఘకాలికమైన చర్యలు ఏమిటి ? ఏ చర్యల ద్వారా పేద ప్రజలలో

దురలవాట్లు అయిన లూటీలకు, హత్యలకు, దొంగతనాలు యిలాంటి అశాంతి పరిస్థితులు తెచ్చిగొట్టే సాంఘిక శక్తులు ఉన్నాయో, ఆ సాంఘిక బలవాళ్లకు గురికావలసిన వారు ఉన్నారో. ఆ విద్యవల్ల, అజ్ఞానం వల్ల, సంస్కారం లేకపోవడం వల్ల, దళిత జాతి కావడం వల్ల, జీవహింసాత్మకం వల్ల, వాళ్ల మనస్సులలో మార్పులు తేవడానికి మన ప్రభుత్వాలు ఏ చర్యలు తీసుకున్నాయి ఏ విధమైన పరివర్తన సాధ్యమైనది ఆ దృష్టిలో పరిశీలన చేయడం అవసరంగాని అంత లోతుకు ఏ మాత్రం పోకుండా పై పైన మాటాడం హాస్యాస్పదం అవుతుంది గాని వాస్తవమైన పరిశీలన కాదు అని మనవి చేస్తున్నాను. నేను యిప్పుడు ఈ పరిమితమైన కాలంలో ఈ సమస్యయొక్క లోతు పాతు లోకి వెళ్లి కూలంకషమైన చర్చలో పాల్గొనడానికి సమయం లేకపోవడంవల్ల పాల్గొనడం లేదు. కొన్ని ముఖ్యమైన మౌలికమైన అంశాల వైపు ప్రభుత్వ దృష్టి ఆకర్షించి నా ఉపన్యాసాన్ని ముగిస్తాను. పోలీసుల ప్రవర్తన ఏమిటి? శాంతిభద్రతలను రక్షించవలసిన శాంతిభటుల యొక్క బాధ్యత నిర్వహించవలసిన పోలీసులలో శాంతి భటుల చైతన్యం ఎంతవరకు వచ్చినది అని చూస్తే చారిత్రికంగా మన దేశంలో సామ్రాజ్య వాదులు, స్థానిక నవాబులు, రాజులు, మహారాజులు కాలం నుంచి ఉన్నటువంటి డిపార్టుమెంట్, స్వాతంత్ర్యం వచ్చిన 33 సంవత్సరాల తరువాత కూడ వారి యొక్క విధులు బాధ్యతల గురించి ఎలాంటి పరివర్తన పోలీసులలో కలిగించాము కలిగింది అని చూచినట్లయితే యిప్పటికి కూడ కేవలం అధికార పార్టీ చేతులలో ఆయుధంలాగా వున్నది అధికారపార్టీ వారు ఏమి చేయమంటే అది చేస్తాము. ఎవరిని రక్షించమంటే వారిని రక్షిస్తాము, ఎవరిని భక్షించమంటే, ఎవరిని ముక్కలు చేయమంటే వారిని చేస్తాము. అధికారపార్టీకి దండాయుధంలాగా ఉంటాము అనే పద్ధతులలో పోలీసువారు ఉన్నారు. ఒక పోలీసు ఆఫీసర్ అన్నారు. We are an automatic vehicle ఎవరు డ్రైవ్ చేస్తే వారికి నడుస్తూ ఉంటాము ఒకసారి చెన్నారెడ్డిగారు డ్రైవ్ చేయవచ్చు, ఒకసారి అంజయ్య గారు డ్రైవ్ చేయవచ్చు. మరొకసారి మరొకరు డ్రైవ్ చేయవచ్చు మేము కళ్ళు లేని, చెవులు లేని, మెదడు లేని, వినలేని మూగంగా పని చేసే యంత్రాంగం. మా యంత్రాంగాన్ని ఎవరు అధికారంలో ఉన్నా ఉపయోగించవచ్చు. అనే పద్ధతిలో సాగుతోంది. ప్రజాస్వామ్య యుగంలో, ప్రజాస్వామ్య పరివర్తన తీసుకు రావలసిన బాధ్యతతో మనమందరం నడుస్తున్న సమయంలో యిటువంటి ఆలోచన పోలీసు డిపార్టుమెంటుకు, పోలీసు ఆఫీసర్స్‌కు పై నుంచి క్రింది వరకు ఉండడం న్యాయమేనా? సంఘ సంస్కరణలకు సంబంధించి చట్టాలను అమలు చేసే సందర్భంలో ఉదయించే సమస్యల పరిష్కారాల పట్ల సృజనాత్మకమైనటు వంటి మార్పులు తేవడానికి, తోడ్పడవలసిన, క్రియాశీలతత్వంతో ఉండవలసిన బాధ్యత పోలీసువారికి లేదా? లేకపోతే ఆఫీసర్స్ కలిగించడానికి ప్రయత్నం చేయకూడదా? ఆఫీసర్స్‌లో లేకపోతే మంత్రివర్గం దాని పైన తీవ్రమైన ఆలోచన చేసి ఈ మార్పులు కలిగించవలసిన బాధ్యత లేదా? ఆచరణలో చూస్తే అంజయ్యగారి ప్రభుత్వం సంవత్సరం తరువాత కూడ ఈ దిశలో మౌలికమైన

చెప్పుకోదగిన మార్పు వచ్చినదని చెప్పడానికి నా దగ్గర ఏమి ఆస్కారం లేదు. తార్కాణం లేదు. అనుభవాలు స్పష్టంగా కనబడుతున్నాయి. చిన్న ఉదహరణ మనవి చేస్తాను. విశాఖపట్టణం జిల్లాలో నక్కపల్లి తాలూకాలో చీడిక మొఖాసా వున్నది. ఆ మొఖాసాదారుకు వ్యతిరేకంగా గిరిజనులు భూ సమస్యపై పోరాటం చేశారు. ఆ విషయంలో పెద్ద పోరాటం జరిగింది. సెషన్స్ కోర్టులో తీర్పు అయిపోయింది. తీర్పు అయిపోయిన తరువాత భూస్వాములకు అనుకూలంగా పోలీసు డిపార్టుమెంటు ప్రెస్టేజి క్రింద తీసుకొని ఈ చీడిక కేసులో విడుదల చేయబడిన గిరిజనులు, రైతుల పైన హైకోర్టులో అప్పీల్ ఫైల్ చేస్తున్నారు. జరిగింది భూస్వాముల వ్యతిరేక పోరాటం. భూసామ్య చౌర్జన్యానికి వ్యతిరేకంగా సాగిన పోరాటం. సెషన్స్ కోర్టులో వారు గెలిచారు. గెలిచిన తరువాత ప్రభుత్వం యొక్క సాంఘిక దృష్టి ఏమిటి? పోలీసు డిపార్టుమెంట్ యొక్క అవుట్ లుక్ ఏమిటి? గిరిజనుల పక్షమా. భూస్వాముల పక్షమా అంటే పూర్తిగా భూస్వాములపక్షమునను సరించి కోర్టువిడుదలచేసిన తర్వాతకూడావారు కేసును హైకోర్టులో అప్పీల్‌చేయడానికినిర్ణయించుకొని మళ్ళీ గిరిజనులను ఈ కేసులలో లిటిగేషన్‌లో త్రిప్పుతున్నారు అంటే పోలీసు వారి వైఖరి ఏమిటో దీనిద్వారా స్పష్టం అవుతున్నదని మనవి చేస్తున్నాను. భీమునిపట్టణం తాలూకాలో చిన్నాపురం గ్రామంలో అక్కడ రైతులు భూస్వాములకు వ్యతిరేకంగా విశాఖ జిల్లాలో పెద్ద ఎత్తున పోరాడినారు. మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికలలో రైతులు గెలిచినారు. భూస్వామ్య వ్యతిరేక పోరాటానికి ఫలితంగా గెలిచిన తరువాత ఈ రైతాంగం పైన కక్ష సాధించుకోడానికి మొత్తం గ్రామంలో ఉన్న 200 కుటుంబాలను బలహీనపరచి భయపెట్టి గ్రామం నుంచి తొలగించడానికి భూస్వామి ప్రయత్నం చేస్తే వారికి తోడ్పడుతున్నది ఎవరు? పోలీసు. నవంబరు 10వ తారీకు నాడు ఆ భూస్వామి ఆయన గుండాల సహాయంతో చిన్నాపురం గ్రామాన్ని తగులబెడితే 150 యిల్లు దగ్ధం అయిపోయినాయి. అంతకుముందు, ఆ తరువాత పోలీసు వారి ప్రవర్తన భూస్వామి పక్షంగా సంతోషంగా, సంతృప్తిగా ఉన్నారుగాని కేసు పెట్టడానికి, ప్రజల పక్షంగా నిలబడి రక్షించడానికి, వారిని అరెస్టు చేయడానికి కఠినమైన చర్య తీసుకోడానికి పోలీసువారికి ఉత్సాహం లేదు. ధైర్యంలేదు. ఆ భూస్వామిదే అధికారం. అధికార పార్టీ సపోర్టు. అందుకొరకు అంతకంటె మించి చేయరు. ప్రజలు వాళ్ళ కళ్ళలో కనబడడం లేదు. అని చెప్పడానికి మరొకసారి ఈ సంఘటన నగ్నంగా అర్థం చేస్తున్నదని చెపుతున్నాను. మచ్చుగా రెండు మూడు రోజులలో వచ్చినవార్తలుమాత్రమే చెపుతున్నాను. పోలీసువారివైఖరిలో మార్పు వచ్చినదా లేదా అని మీరే నిర్ణయానికి రండి. డోర్నకల్‌లో మాత్యు అనే క్రిస్టియన్ యువకుడు, శరాబిన్ అనే ముస్లిం యువతి పరస్పరం ప్రేమించుకొని పెండ్లి చేసుకొని కొత్తగూడెం వెంకటేశ్వరాలయంలో పుస్తెలు కట్టుకొని మట్టెలు పెట్టుకొని శుభలగ్నం చేసుకుంటే ఎవరో కంప్లయింట్ చేసినంత మాత్రాన ఆ యువతిని ఆ యువకుడిని పట్టుకువచ్చి డోర్నకల్ పోలీస్ స్టేషన్ సబ్ యిన్‌స్పెక్టరు 50 వేలు దొంగతనం చేసినారని మాత్యుపైన కేసుపెట్టి

చిత్రహింసలు పెట్టి ఆమె మట్టెలు లాగివేసి పుస్తెలు తెంపివేసి ఆ స్త్రీని కొట్టి, ఆపిల్లవాడిని బాగా చితకకొట్టి నానా గందరగోళం చేసిన సబ్ యిన్స్పెక్టరు గతి ఏమిటి ? ఎందుకు చేసినాడు ? ఏ సాంఘిక విలువను సృష్టించడానికి చేశారు ? వర్ణాంతర వివాహం చేసుకొన్న పాపానికా ? కుల మత విభేదాలను వ్యతిరేకించిన పాపానికా ? ఉత్సాహంగా యువకులు నూతన దృష్టితో, నూతన పద్ధతిలో సంఘంలో, సమాజంలో కలిసి బ్రతుకుదామని ముందుకు వచ్చినందుకు స్వతంత్రంగా స్వేచ్ఛగా పెళ్ళి చేసుకొన్నందుకు వారిపైన యిటువంటి చర్య తీసుకోవడంలో అర్థం ఉన్నదా ? ఎవరు దీనికి బాధ్యులు ? ఏమిటి అని ఆ సబ్ యిన్స్పెక్టర్ను అడిగితే నాకు ఎవరో చెప్పినారు, కొట్టమన్నారు, కొట్టినాను, తిట్టమన్నారు, తిట్టినాను, యిప్పుడు వద్దు అంటే ఊరుకుంటాను అంటాడు. కొట్టాడు, ఎముకలు విరిగినాయి, వీపుమీద వాతలు వచ్చినాయి. రక్తం కారింది. ఇటువంటి పోలీసు సబ్ యిన్స్పెక్టర్ చేతులలో మన ప్రజలను అప్పజెప్పితే, మన దేశాన్ని అప్పజెప్పితే ఏ సాంఘిక విలువలను కాపాడుతారు? హిందూ ముస్లిం ఐక్యతను కాపాడుతారా ? కుల మత వ్యతిరేకత కాపాడుతారా ? వర్ణాంతర వివాహాలను రక్షిస్తారా ? విద్యార్థులను గౌరవిస్తారా ? వారికి ఏమి బాధ్యత వున్నట్లు కన బడడం లేదు.

శ్రీ టి. అంజయ్య :— ఆ ఇన్ఫర్మేషన్ మొదటే నాకు యిస్తే నేను 12-00 noon మాట్లాడే వాడిని గదా.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ఇప్పుడే తెలిసింది. ....

శ్రీ టి. అంజయ్య :— మీరు ఎప్పుడయినా రిప్రజెంట్ చేశారా? ఒక రిప్రజెంటేషన్ యివ్వలేదు, మాట్లాడుతున్నారు. మీరు మాట్లాడాలని అనుకుంటే మాట్లాడండి......

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— భూస్వాముల విషయమై మీ వద్ద రిప్రజెంటేషన్ వుంది. యిప్పుడు, యీ విషయమై మీపై కంప్లెయింట్ చెయ్యడం లేదు, అక్కడ జరిగిన విషయం గురించి చెబుతున్నాను......

శ్రీ టి. అంజయ్య :— ఇంత సీరియస్గా జరిగినప్పుడు ఫోన్ చెయ్యవచ్చు గదా. మీరు మాట్లాడడం కోసం మాట్లాడదలచుకుంటే మాట్లాడండి. ఇంత సీరియస్ మాటర్ వున్నప్పుడు ప్రభుత్వానికి చెప్పలేదంటున్నారు, కళ్ళులేవని ఏమేమో మాట్లాడుతున్నారు, రిప్రజెంట్ చెయ్యకుండా మాట్లాడుతున్నారు.

సి హెచ్. రాజేశ్వరరావు :— ముఖ్యమంత్రిగారు నేను చెప్పేది పూర్తిగా వినకుండా తొందరపడి మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులు నేను చెబుతున్నాను, ఇది ప్రభుత్వం చెయ్యలేదని, లేక అంజయ్యగారే చేయిస్తున్నారని నేను వ్యక్తిగతంగా చెప్పడం లేదు. ప్రభుత్వం వారే పోలీసు సబ్-ఇన్స్పెక్టర్సుతో యిట్లా చేయిస్తున్నారని నేను అనడం లేదు. ఆక్టివ్గా యిట్లా జరుగుతున్నదని, యిటువంటి పరిస్థితులు వున్నాయని చెబుతున్నాను.

ఒకసంఘటన జరిగినప్పుడు దానినుంచి ఇన్‌ఫరెన్స్ లాగాలి, నేను వారిపై వ్యక్తిగతంగా యిట్లా చేయిస్తున్నారనడం లేదు.

శ్రీ టి. అంజయ్య :— అర్థం చేసుకోవాలి-అంటే ఎట్లా అర్థం చేసుకోవాలి? వారి స్పీచెస్ నుంచి అర్థం చేసుకోవాలా? మీరు ముందు రిప్రజెంట్ చేసి వుంటే ఇందుకో నిజానిజాలు తెలుసుకోవడానికి వీలుండేది, మీరు మాట్లాడాలని మాట్లాడుతున్నారేమో, నేను మాత్రం సీరియస్‌గా తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మేం రిప్రజెంట్ చేస్తున్నాం, నోటీసు యివ్వడం జరిగింది. మేమూ దీనిని సీరియస్‌గా తీసుకునే మాట్లాడుతున్నాం. సంఘంలో జరిగిన సంఘటన, పత్రికలలో వచ్చిన సంఘటన. ప్రతి విషయం ముందు మంత్రులకు చెప్పిన తరువాతనే యిక్కడ మేము మాట్లాడాలి-అని అంటే అది సరియైనది కాదు, సాధ్యమూ కాదు. వారు ఫెయిల్ అయినారని నేను చెప్పడంలేదు. జరుగుతున్న పద్ధతి, జరుగుతున్న సంఘటన గురించి నేను చెబుతున్నాను. ఇవాళపత్రిక లలో ఒకవార్తవచ్చింది. ఖమ్మంజిల్లా, తల్లంపాడుకు చెందిన ఒకపోలీసు సబ్-ఇనస్పెక్టరు-ఒక డాక్టరుగారి భార్య సినిమాచూసి రిక్షాలో ఇంటికి వెడుతుంటే సైకిలుపై వెంటబడ్డాడు. సబ్-ఇనస్పెక్టరు బాగా తాగి, రోడ్డు సైడు రోమియోగా ప్రవర్తించాడు. జనం బాగా బుద్ధి చెప్పారనుకోండి, అది వేరే విషయం. సబ్-ఇనస్పెక్టరు స్థాయిలో వున్నవారు సంఘంపట్ల తమ విధి ఏమిటో, బాధ్యత ఏమిటో, ధర్మమేమిటో గమనించకుండా ప్రవర్తిస్తూ వుండడం వలన ఇటువంటి సంఘటనలు రోజూ జరుగుతున్నాయి. పోలీసు ఆఫీసర్సు యీ విధంగా ప్రవర్తిస్తున్నారంటే ఏమనాలి? వీటిని తొలిగించడానికి, వీరిలో సంస్కారం తీసుకురావడానికి, పోలీసు కమిషన్ చెప్పినట్లుగా, సోషియో ఎకనమిక్ ఔట్‌లుక్ తీసుకొచ్చి వారి విధంగా ప్రవర్తించాలనే దానికి సంబంధించి వారు చెప్పిన విషయాలు, చేసిన సూచనలు అమలుజరుపడంలో, ఆ దిశలో ప్రభుత్వం ఏమి ప్రయోజనాలు సాధించిందో చెప్పవలసి ఉంటుందని నేను కోరుతున్నాను. ఆ దిశలో ప్రభుత్వం ఎన్ని విజయాలు సాధించింది? అది రెవ్యూ చేసుకోవాలి. ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయంటే—యీ సంఘం యెడల వారి బాధ్యత ఏమిటో వారు తెలుసుకోవాలి. నేనీ విషయాలు చెబుతున్నానంటే — పోలీసు డిపార్టుమెంటును నిరుత్సాహపరచడానికో, డిమోరలైజ్ చెయ్యడానికో చెప్పడం లేదు, అటువంటి దృక్పథానికి నేను వ్యతిరేకం, ఈనాడు యీ పరిస్థితులలో పోలీసు డిపార్టుమెంటును ఉద్ధరించుకుని, వారి వైఖరిలో మార్పు తీసుకురావాలని, సంస్కరించాలని, వారు సాంఘిక విలువలు కాపాడే విషయంలో, అందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకోవడంలో ప్రభుత్వం పూనుకోవాలని వారిని ఆ విధంగా ప్రవర్తించేటట్లు చేసే ఆ బాధ్యత ప్రభుత్వంపై ప్రతిపక్షాలపై వున్నదని నేను మనవిజేస్తున్నాను. అలాగే నక్సలైట్ ఉద్యమం గురించి చూసినప్పుడు—ఇప్పుడే మిత్రులు జగిత్యాల గురించి చెప్పారు. సిరిసిల్ల గురించి నాకు అనుభవం వుంది. సిరిసిల్ల నా నియోజకవర్గం. అక్కడ

అనేక మార్పులు తీసుకురావడానికి నేను కృషి చేశాను. ప్రభుత్వం చేస్తున్న కృషి కూడా నేను చూశాను. అనేక సందర్భాలలో అక్కడ రావలసిన మార్పుల గురించి ముఖ్యమంత్రిగారికి మనవి చెయ్యడం కూడా జరిగింది. అనేక విజయాలు సాధించాము. సమస్యల పరిష్కారంపై కేంద్రీకరించమని యీ సమయంలో మరొకసారి నేను మనవి జేస్తున్నాను. నేను ఉదాహరణ చెబుతాను, ఇది నేనెవరినో నిందించడంకాదు. ఇప్పటికీ సిరిసిల్ల, జగిత్యాల తాలూకాలలో-బలమైన నక్సలైట్ డెన్స్‌గా వున్న గ్రామాలలో—20 గ్రామాలలో హరిజనుల ఇళ్ళ స్థలాలకు సంబంధించి హైకోర్టులో స్టేలు వున్నాయి. ఈ ప్రభుత్వం చేసిందని అనడం లేదు. హైకోర్టు చేసిందని న్యాయమూర్తులను విమర్శించడం కాదు, పరిస్థితి అది. రెండేళ్ళ నుంచీ స్టేలు వున్నాయి. వారు వచ్చి రాత్రి పూట చెబుతారు— ఏమయ్యా రెండేళ్లు అయింది; లాండ్ ఎక్వయర్ చేశారు; భూమి ఇవ్వడం లేదు; చెప్పు యీ రాజ్యం ఎటువంటిది, యీ ప్రభుత్వం ఎటువంటిది, యీ ఎం.ఎల్.ఎ. ఎలాంటి వాడు ?— అని వారంటే-నిజమే, వారికి భూమి రాలేదు, ఇళ్ళ స్థలాలు గవర్నమెంటు ఎక్వయిర్ చేసింది; చెయ్యలేదని కాదు, అలా చెయ్యడానికి మేము సహాయపడ్డాం, ప్రభుత్వాన్ని ప్రోత్సహించాము; కాని, భూస్వాములు వెంటపడుతున్నారు; భూస్వాములు తమ వర్గ దృష్టితో యీ సంఘంలో—యీ గ్రామాలలో ఏమీ మార్పు రానివ్వకుండా ఆఖరికి హైకోర్టును గబ్బిలాల్లాగ పట్టుకుని వ్రేలాడుతూ ప్రజల యొక్క నిత్య జీవితావసరాలను పమ్మ్ర చెయ్యడానికి ప్రయత్నిస్తుంటే మనం కఠినమైన చర్య తీసుకోకూడదా ? ఈనాడు గవర్నమెంటు భూములు ఆక్రమించుకున్నవారున్నారు. సురేంద్రగారు చెప్పారు— జగిత్యాలలో విషయం. ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న భూస్వాములున్నారు. తహసిల్దార్లు ఏమి చేస్తున్నారు ? ఎందుకని చెయ్యడం లేదు ? రిప్రజెంట్ చేయలేదా ? ఒకసారి కాదు, పదిసార్లు చేశాము, సీరియస్‌గా చర్చించాము, ఐనాసరే, వారు లంచాలు తినడం తప్ప పైరవీకార్లతో స్నేహితం తప్ప ప్రజల సమస్యలను పరిష్కరించాలని యీ ప్రభుత్వోద్యోగులకు, పోలీసు ఆఫీసర్సుకు లేకపోవడంవలన విచ్చలవిడిగా అరాచక ప్రచారానికి అవకాశం కలుగుతున్నది, అందువలన, నక్సలైట్ ఉద్యమాన్ని అణచాలంటే తుపాకులతో కాల్చుతామని, చంపుతామని అంటే కాదు. ఇది ప్రధానంగా సాంఘిక సమస్య, ప్రతి సందర్భంలోనూ చెబుతూనే వున్నాం. ఈ అరాచకాన్ని హింసను ప్రోత్స హించే అవకాశం లేకుండా వుండడానికి ప్రయత్నించాలి. అందులో మా బాధ్యత వుంది, మేమూ చేసినాము, నేనిక్కడ స్పష్టంగా చెబుతున్నాను-సిరిసిల్ల తాలూకాలో గత మూడేళ్లలో గ్రామ గ్రామాన ప్రజలు ఏదో విధంగా ఎడ్జస్టు అవుతున్నారు; దీర్ఘకాలిక సమస్యలపై పోరాడుతున్నాం. జీతాలకోసం, భూముల కొరకు, ధరల గురించి పోరాడుతున్నాం. అనేక సమస్యలున్నాయి. అనేక ఆర్థిక సమస్యలపై పోరాడుతున్నాం, కాని, హింసను ప్రోత్సహించడానికి అవకాశం లేకుండా మేము పని చెయ్యడంవల్లనే ఈనాడు అక్కడ అరాచకత్వం తగ్గింది. అదేవిధంగా అనేక ప్రాంతాలలో జరుగుతున్నది—జగిత్యాలలో గాని, వరంగల్లులోగాని. పోలీసు అధికారులే కాదు, రెవిన్యూ ఉద్యోగులే

కాదు, వారు యిది అర్థం చేసుకోవడం లేదు. నేను మరోమాట కూడా చెబుతాను, అపార్థం చేసుకోకుండా ఆలోచించండి—యీ విషయంలో కాంగ్రెస్ పార్టీపై కూడా బాధ్యత వుంది; కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తల గురించి, వారి బాధ్యత గురించి నేను చెబుతున్నందుకు వారు అభ్యంతరం తెలుప వచ్చుగాని, ఇది ప్రధానంగా సంఘిక సమస్య, లా అండ్ ఆర్డర్ సమస్యలో కూడ భాగమై వున్నది కాబట్టి అన్నిచోట్ల దీని గురించి రాజకీయ పక్షాలు పని చేయవలసి వచ్చినప్పుడు—కాంగ్రెసు పార్టీ వారు బహిరంగంగానే భూస్వాముల ప్రక్కన నిలబడడం సమంజసమైనది కాదు; కనీసం ప్రజలలోకి పోయి చెప్పి సానుభూతితో పరిశీలించి పేదలకు న్యాయం జరగడానికి కృషి చెయ్యవలసిన అవసరం లేదా? శాంతిభద్రతల పరిస్థితి రోజు రోజుకూ దిగజారిపోతున్నది. తక్షణ చర్యలు, దీర్ఘకాలిక చర్యలను మేళవించి, ప్రజల సహకారం తీసుకుని, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకుని ప్రభుత్వం యీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వాన్ని విమర్శించడం ముందడుగు ఇంకా వెయ్యాలనే. అందువల్ల, ప్రభుత్వం ఇలాంటి అస్తవ్యస్తమైన నోట్లు ప్రవేశపెట్టడం గాక, లోతుకుపోయి, జిల్లాలవారీగా చర్చించి అవసరమైన నోట్ల జోక్యం చేసుకుని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

12-10 p.m. శ్రీ బి. మచీందర్ రావు:—అధ్యక్షా, వేరే రాష్ట్రాలలో కంటె మన రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి మెరుగ్గా ఉందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం పరిస్థితి తీసుకు చూసినప్పుడు హత్యా నేరాలనే తీసుకుంటే మన రాష్ట్రంలో 1354 నేరాలు జరిగితే మహారాష్ట్రలో 1687, బెంగాలులో 1406, యు.పి.లో 5122 జరిగాయి. డెకాయిటీ నేరాలను తీసుకుంటే మన రాష్ట్రంలో 306, మహారాష్ట్రలో 629, బెంగాలులో 1260, యు.పి.లో 3463 జరిగాయి. ఏ విధంగా చూసినప్పటికీ, మన రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితి మిగతా రాష్ట్రాల కంటె మెరుగ్గా వున్నదని చెబుతున్నాను. అరణాల కూలి చేసి పేద వారి కష్టాలు తెలిసిన కార్మిక నాయకుడు సంవత్సరం క్రితం రాజ్యం చేపట్టి నిండు హృదయంతో కుల, మత బేధాలతో నిమిత్తం లేకుండా అందరికి మేలు చేయాలని తలపెట్టి శాంతి భద్రతల పరిస్థితి కూడా మెరుగు చేస్తున్నందుకు నిజంగా అభినందించాలి. ఇటీవల పంచాయతీలకు పంచాయతీ సమితులకు జిల్లా పరిషత్తులకు మునిసిపాలిటీలకు సహకార సంస్థలకు జరిగిన ఎన్నికలలో, ఇంత పెద్ద ఎత్తున జరిగినప్పటికి, పెద్దగా దుర్ఘటనలు జరుగలేదు. మొన్న శాసన సభలో భక్తులపై తిరుపతిలో ఒక సబ్ ఇన్‌స్పెక్టరు అత్యాచారం చేసిన విమర్శ రాగానే అప్పటికప్పుడే న్యాయ విచారణకు మంత్రిగారు ఒప్పుకున్నారు. ఈ విధంగా ప్రభుత్వం చేస్తున్నప్పటికి ఏవో విమర్శలు చేయడం న్యాయం కాదు. నిర్మాణాత్మకమైన విమర్శలు చేయవచ్చును. ప్రతిపక్షాల వారు సక్రమమైన రీతిలో ప్రభుత్వానికి సహకారం ఇవ్వాలి. ముఖ్యమంత్రిపైన అఫీసర్లపైన దుష్ప్రచారం చేయడంవల్ల ప్రయోజనం లేదు. పోలీసు ఎన్.జి.వో.లు ఇటీవల సమ్మె చేసారు. శాంతి భద్రతలు కాపాడవలసిన పోలీసు ఉద్యోగులు వారి కాండక్టు రూల్సుకు వ్యతిరేకంగా సమ్మె చేసినప్పుడు తగిన విధంగా చర్య తీసుకునే

అధికారం డైరెక్టరు జనరల్‌కు ఉంటుంది. మిలటరీలో కోర్టు మార్షల్ చేసి శిక్ష విధిస్తారు. వారికేమైన ఇబ్బందులుంటే సక్రమమైన రీతిలో రిప్రెజెంట్ చేయవచ్చు. వాటిని పరిష్కారం చేయడం కూడా అవసరం. ఈ సంవత్సరం జంట నగరాలలో హిందువుల పండుగలు, ముస్లిముల పండుగలు పొలిటికలైజ్ చేసి పెద్ద ప్రదర్శనల మాదిరి చేస్తున్నారు. ఒక స్టేజిపై ముఖ్యమంత్రి మాట్లాడుతుంటే వారి ప్రసంగానికి అంతరాయం కలిగించడం, పురపాలక శాఖామాత్యులు మరొక చోట మాట్లాడబోతే మాట్లాడనివ్వకపోవడం—ఇటువంటివి జరగడం నిజంగా విచారకరమైన విషయం. ప్రైవేటు భూములను పోరంబోకులను పేద వారు ఆక్రమించుకుని గుడిసెలు వేసుకుంటున్నారు. సక్రమంగా వ్యవహరించి వేయవచ్చును. మధ్యవర్తులు ఇందులో పైసలు కలెక్టు చేస్తున్నారు. ఇటువంటివి సాంఘిక సంక్షేమ మంత్రిగారు పరిష్కారం చేసే ప్రయత్నం చేసారు. ఈ విధంగా పరిష్కారం అవుతున్నప్పుడు శాంతి భద్రతల సమస్య ఏర్పడదు. రాజకీయ నాయకులు శాంతి భద్రతలకు భంగం కలిగే రీతిలో పేద ప్రజలను ప్రోత్సహించడం విచారకరమైన సంగతి. జంట నగరాలలో యువకులలో అనేకరకమైన అవినీతి పనులు జరుగుతున్నాయి. సినిమాలలో బజార్లలో ఎన్నో జరుగుతున్నాయి. మత్తు పదార్థాలను త్రాగి కత్తులను పెట్టుకుని మత విభేదాలను రేకెత్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. అటువంటి వారికి బుద్ధి చెప్పాలి. నా నియోజకవర్గంలో అటువంటి దుర్ఘటన జరిగే పరిస్థితి వస్తే సమాధాన పరచి అందరూ ఒకటే అనే భావం కలిగించాం. ఏదైనా విషయం వచ్చినప్పుడు శాంతి భద్రతలకు సంబంధించి ముఖ్య మంత్రి దృష్టికి తెచ్చి సర్దుబాటు అయే స్థితి ఉండాలి కాని బజారులో మాదిరి వ్యవహరించడం మంచిది కాదు. ముఖ్య మంత్రి గారు చెప్పినట్లు, నిర్మాణాత్మకమైన సూచనలు చేసి ప్రభుత్వానికి సహకారం ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—అధ్యక్షా, శాంతి భద్రతల పరిస్థితి గురించి ఓంకార్ గారు రాజేశ్వరరావు గారు మాట్లాడారు. మేము ఏదైనా విషయం చెప్పినప్పుడు తమనే అన్నట్లుగా ముఖ్యమంత్రి గారు భావించరాదని మనవి చేస్తున్నాను. ఆయన ఒక సంవత్సరంగా అధికారంలో ఉన్నారు. మేము 30 సంవత్సరాలుగా కాంగ్రెసు పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంది కనుక దానిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతాం. అన్నీ అంజయ్యగారు వచ్చిన తరువాత జరిగాయని కాదు, ఆయనే అన్నింటికీ బాధ్యులని కాదు. మన రాష్ట్రంలోనే కాక వేరే రాష్ట్రాలలో కూడా ప్రజలను ఎన్‌కౌంటర్స్ పేరుతో చంపడం జరిగింది. మాజీ సిబిఐ డైరక్టరు డిసౌజ్ నేషనల్ పోలీసు కమిషన్ రిపోర్టులో చెప్పడం జరిగింది. థర్డ్ డిగ్రీ మెథడ్స్ గురించి, ఫేక్ ఎన్‌కౌంటర్స్ గురించి, మొన్ననే సూర్యాపేటలో రవీంద్రరెడ్డిని పోలీసులు చంపడం పట్ల చాలా పత్రికలు వ్రాసాయి, జార్జి ఫెర్నాండెజ్ వంటి నాయకుడు వెళ్లి చూడడం జరిగింది. ఆయనను మేజిస్ట్రేటు ముందు ప్రొడ్యూస్ చేసి

మేజస్ట్రేటు ఇల్లు దాటక ముందే మర్డరు చేసారు ఇటువంటి సందర్భాలలో ఐ.పి.డి.ఆర్ వంటి సంస్థలు ప్రజల హక్కుల కోసం పని చేస్తున్నాయి.

12-20 p.m. ఆ సంఘాల నిర్మాణమును కాంగ్రెసు పెద్దలు సహించలేక ఎన్‌కౌంటర్ పేరుమీద మొన్ననే మహబూబాబాద్‌లో రామారావు అనే విద్యార్థినిని చంపడం జరిగింది. ఒక్క మన రాష్ట్రములోనే కాదు. దేశములోనే పోలీసులలో లా అండ్ ఆర్డరు లేదు. మర్డర్సు ఎక్కువ అవుతున్నాయి. డెకాయిటీస్ పెరుగుతున్నాయి. అని మేము చెబితే మద్రాసులో కన్న మన దగ్గర తక్కువే అవుతున్నాయి. మహారాష్ట్ర కన్న మన దగ్గర తక్కువే అవుతున్నాయి అని హోంశాఖామాత్యులు చెబుతారు. ఒక రాష్ట్రం ప్రభావం ఇంకొక రాష్ట్రము మీద వుంటుంది. ఒకే సంవత్సరంలో ఉత్తరప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్ మీద 5000 మందిని చంపడం జరిగింది. ఎక్స్‌ట్రెమిస్ట్సని చంపవచ్చు. 1200 మంది లోక్‌దళ్ వర్కర్స్‌ని కూడ చంపారు. ఇదంతా కాన్స్పిరసీలాగ కన్పిస్తున్నది. ఎన్‌కౌంటర్స్ మీద చంపడం. పత్రికలలో చూసివుండవచ్చు. పోలీసు అడ్మినిస్ట్రేషన్ కూడ సెంట్రల్ సబ్జెక్టు చేయాలని. జైల్‌సింగ్ గారు ఒక స్లోగన్‌ని లేపారు. చాల రాష్ట్రాలు వ్యతిరేకించాయి. పోలీసు సేవ అనేది గ్రామ పంచాయతీలలో వుండే వ్యవస్థ అని అనుకొంటున్నాము. ఇందిరాగాంధి గారి చెప్పుచేతలలో ముఖ్య మంత్రులువున్నట్లు కన్పించడం లేదు. పోలీసు వ్యవస్థ తన చెప్పుచేతలలో వుండాలని, శాసన సభ్యుల నుంచి, సమితి ప్రెసిడెంట్ల నుంచి అందరూ తాను చెబితే వినేటట్లు కావలసిన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని పోలీసు వ్యవస్థను సెంట్రలైజ్ చేయాలని ఆలోచన వచ్చింది. అసలు మన కోరిక ఏమిటి? ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించుకోవాలని, పంచాయతీ రాజ్య సంస్థలను పెట్టుకొన్నాము. పంచాయతీ చట్టములో న్యాయ పంచాయతీలను ఏర్పాటు చేసుకొన్నాము. 20 సంవత్సరాల క్రితమే ఆ చట్టములో న్యాయ పంచాయతీ వ్యవస్థను పెట్టుకొన్నాము. రూల్స్ రూపములో ఇంకా రాలేదు. ఎన్‌కౌంటర్స్ పేరు మీద ఈ రాష్ట్రములానే కాదు, అన్ని రాష్ట్రాలలో కాన్స్పిరసీలాగా జరుగుతున్నది. దీనిని వ్యతిరేకించాలని కోరుతున్నాను. ఇదంతా ఆనెస్ట్, ఇండిపెండెంట్ పోలీసు ఆఫీసర్స్ లేనపుడు జరుగుతుంది. కాంగ్రెసు శాసన సభ్యులు, మంత్రుల కనుసైగలలో మెలగాలని పోలీసు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. పోలీసులు, రాజకీయ నాయకులు కలిస్తే దేశములో అరాచకము తప్పదు. ఇడీ అమీన్ వ్యవస్థ అదే. ఇరాన్‌లో పోలీసులు, రాజకీయ నాయకులు కలిసి ఎప్పుడైతే వ్యవహరిస్తున్నారో అప్పుడు సాంఘిక మర్యాదలు వుండవు. అక్కడ పోలీసు రాజ్యం ఏర్పడుతుంది. రాక్షస రాజ్యము ఏర్పడుతుంది. ఆ వ్యవస్థలో ఆనెస్ట్ ఆఫీసర్సు వుండగలరా? 10 రోజులు కూడా వుండలేరు. ఈ వ్యవస్థను ఇక్కడ చూస్తున్నాము. ఇండిపెండెంట్, ఆనెస్టు ఆఫీసరు పనికిరాడు. మంత్రులు బాహాటంగా చెబుతున్నారు. నీతి నిజాయితీ వున్న నాయకత్వము వుంటే అందరూ భయపడుతారు. రోజూ పేపర్సులో చూస్తూ వుంటాము. మంత్రుల కొట్లాటలు, చెప్పులు తీసుకొని బహిరంగ సభలలో, సినిమా

థియేటర్స్‌లో కొట్లాటలు జరుగుతూ వుంటే ఈ పోలీసు వ్యవస్థను చూసి ఎవరు భయపడతారు ?నీతి, నిజాయితీ గల నాయకత్వాను కోసము ప్రయత్నం చేయాలి.

శ్రీ టి. అంజయ్య :—సినిమా కథ గురించి కూడ మాట్లాడుతున్నారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—మీరు మంత్రిలను మందలించవలసిన అవసరం వుంది. ఉన్నత స్థానాలలోని వారిని చూసి మేము కూడ ఇట్లా ఎందుకు చేయ కూడదని విద్యార్థులు, సర్పంచులు అనుకోంటున్నారు. పోలీసువారు కూడ అదే అంటారు. ఒరిస్సా ఫారెస్టు మంత్రిగారు లక్ష్మీప్రియ అనే అమ్మాయిని రేప్ చేశారు. కర్నాటకలో ఇబ్రహింఖాన్‌గారి సంగతి ఏమిటి ? పోలీసు వారిని తప్పు పట్టి, నక్సలైట్స్‌ని తప్పు పట్టి ఈ విధంగా తప్పు చేస్తున్నారని అనడం కన్న ఉన్నత పదవులలో వున్నవారు ఆదర్శముగా వుండాలి. ఈ రాష్ట్రి ములో కూడ చాల మంది మంత్రుల విషయం వింటున్నాం. క్యారెక్టరు అసోసినేషన్ కాదు. మీరు స్టేటును తీర్చి దిద్దవలసిన నాయకులు. మంచి నాయకత్వము వుంటే రాష్ట్రము బాగుపడుతుంది. పోలీసు డిపార్టుమెంటులో చాల మార్పులు రావాలి. డి. జి. పి. సెలక్షన్ పొలిటికల్ సెలక్షన్ క్రింద తయారైనది. ఏ ముఖ్యమంత్రి వుంటే వారికి నచ్చిన వారిని, పోలీసువారి బాగోగులను చూడనివారిని డి.జి.పి.గా వేసుకోనడం మంచిది కాదు. యు. పి. యస్. సి. కి అప్పగిస్తే వారు డి.జి.పి.ని సెలక్టు చేస్తారు. వారు ఇండిపెండెంట్ ఆఫీసర్లను ఎస్.పి.లను గాని, కమీషనర్‌నిగాని సెలక్టు చేసుకోంటారు. పోలీసు డిపార్టుమెంటు యన్.జి.ఓలు సమ్మె చేశారు. వారిని రికగ్నైజ్ చేయలేదని వీరు అంటున్నారు. సమ్మె చేసిన వెంటనే వారి డిమాండ్లను కొన్ని ఒప్పు కొన్నారు. వారి యూనియన్‌ని రికగ్నయిజ్ చేస్తే ఏమి నష్టము వస్తుంది ? మేము ప్రతి సారి చెబుతున్నాము. పోలీసు డిపార్టుమెంటులో పెద్ద అధికారుల సంఖ్యను పెంచుతున్నారు. కాన్‌స్టేబుల్ జీతము వారికి తెలియనిది కాదు. కార్మిక వర్గానికి చెందినవారు. టీ కప్పులకు కూడ ఆశ పడి వుంటారు. ఆయనకు తగిన సౌకర్యాలను కల్గించరు. టి.ఎ:డి ఏలు పెంచరు. 24 గంటలు డ్యూటీ మీద వున్నపుడు బత్తా యివ్వరు. వీటిని ఆలోచిస్తే పోలీసు డిపార్టు మెంట్ బాగు పడుతుంది. పోలీసు ఎన్‌జి.ఓల యూనియన్‌ని గుర్తించక ఏమి చేస్తారు ? వారు సమ్మె చేసినపుడు బి ఎస్ ఎఫ్.ని తెచ్చుకోవలసివచ్చింది. వరంగల్లు, కరీంనగర్, ఆదిలాబాదు ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసు స్ట్రయిక్‌లో మీద వున్నారు. ఏమర్జన్సీ క్రింద మేము మాట్లాడము. పోలీసు డిపార్టుమెంటులో డీమోరలైజేషన్ వచ్చింది. దానిని కాపాడవలసిన అవసరం వుంది. సస్పెండ్ అయిన లీడర్స్‌ని వెంటనే రీ ఇన్‌స్టేట్ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. యతిరాజారావు (చెన్నూరు) :—అధ్యక్షా, పోలీసు డీమోర లైజేషన్, అవినీతి, యివి అన్నీ విన్న తరువాత ఈ డీమోరలైజేషను పోలీసుల్లో రావడానికి కారణం అక్కడ వున్న మార్క్సిస్టు పార్టీ అని నా ప్రథావమైన ఆరోపణ. ఎందుకంటే రాంగ్ ఎన్‌కౌంటర్స్, రియల్ ఎన్‌కౌంటర్సు, ఎటువంటి 12-30 p.m.

ఎన్‌కౌంటర్సు అయినా భార్గవా కమీషను ఏర్పాటు చేసి దాని ద్వారా విచారణ చేయించి-పోలీసువారు శాంతిభద్రతలను సక్రమంగా కాపాడేవారిని హానెస్టు పోలీసు ఆఫీసర్సును బయటకు లాగి అది ఇన్‌కెమెరాలో చేయాలని అప్పటి ముఖ్యమంత్రిగారు చెబితే కూడ అది కాదని దానిని బాయ్‌కాట్ చేసి నానా కల్లోలం సృష్టించి కమీషను కార్యకలాపాలు సాగకుండా చేసింది మార్కిస్టు పార్టీ. దాని కారణాలవల్ల మన రాష్ట్రములో శాంతి భద్రతలు లేకుండా పోయాయి యీనాడు. శాంతిభద్రతలు లేకుండా పోవడానికి యీ మార్కిస్టుపార్టీ వారు నక్సలైటు పార్టీ వారిని మొదటి నుండి కూడ ఎంకరేజ్ చేసి తమ వెంట వుంచుకొని ఎన్‌కౌంటర్సు చేయడం-నిజంగా నా నియోజక వర్గములో జరిగింది చెబుతున్నాను. అబ్దుల్ సలాం ఖాన్ గారు ఐ జీ.పిగా వున్నప్పుడు స్వయంగా వచ్చారు. అప్పిరెడ్డి అనే పేద రైతును కాచుగనే గ్రామములో హత్య చేస్తే అప్పుడున్న ముఖ్యమంత్రి వెంగళరావుగారు ఆర్డరు వేస్తే ఐ.జి పి గారు స్వయంగా వెళ్లి వారం రోజులు ఆ ఏరియాస్‌లో-వరంగల్, కరీంనగరం, ఆదిలాబాదు, ఖమ్మం-తిరిగినప్పుడు 6 గ్యాంగ్స్‌తో ఎన్‌కౌంటరు అయినప్పుడు అందులో ముగ్గురు చస్తే అది ఎన్‌కౌంటర్ కాదని భార్గవ కమీషను ముందు చార్జి పెట్టి పట్టుకొని చంపారని చెప్పడం జరిగింది. ఆ రోజు నుండి పోలీసుల్లో డీమోరలైజేషను మొదలైందని మనవి చేస్తున్నాను. ఏ పని చేసినా—ఒకవేళ మంచి పని చేసినా—దానికి ప్రత్యేకమైనటువంటి కలర్ యిచ్చి, ఎవరు ఎక్కడ చంపినా కాంగ్రెసువారు అని కలర్ యివ్వడం జరుగుతోంది. మేము యిక్కడ అలాంటి వారికి రక్షణ యిస్తున్నామని చెప్పడం కాదు. మేము సమర్థించడం లేదు. రాజేశ్వరరావుగారు చెప్పినట్లు, మేము కూడ సోషల్ జస్టిస్ కావాలని కోరుతున్నాము. గ్రామాల్లో వుండే నక్సలైటు సమస్య పోవడానికి పోలీసు బలగం చాలదు, క్యాంపులు పెట్టి ప్రతి పోలీసు స్టేషనులో వైర్‌లెస్ యివ్వడముతో సరిపోదు. మేము కూడ ఎన్నో సమావేశాల్లో—ప్రతి పక్షాలతో కూడ—అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న చెన్నారెడ్డిగారితోను యిప్పటి ముఖ్యమంత్రి అంజయ్య గారితోను స్వయంగా చెప్పడం జరిగింది. సోషల్ రిఫార్మ్స్ కావాలి ఎక్కడైనా ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు వర్గ పోరాటాలు వచ్చినప్పుడు అక్కడికి పోలీసు ఆఫీసరు రెవిన్యూ అఫీసరు కలసి వెళ్లాలి. ఎస్. ఐ. తహసిల్దారు సి.ఐ., ఆర్.డి.ఓ కలక్టరు, ఎస్. పి. యీ విధంగా గ్రామాలకు వెళ్లి అవి అన్నీ పరిష్కారం చేయాలని మేము సూచనలు చేశాము. ఈ సభా ముఖంగా తిరిగి అదే సూచన చేస్తున్నాను. సోషల్ రిఫార్మ్స్ తీసుకురావలసిన అవసరం ఎంతైనా వుంది. పోలీసు వ్యవహారం చూస్తే వెస్టు బెంగాల్‌లో జరుగలేదా! కేరళలో జరుగలేదా? మిత్రులు జనార్థనరెడ్డి గారు యు. పి. బీహార్ గురించి చెప్పారు. ఇందిరా గాంధీ గారి గురించి చెప్పారు. వెస్టు బెంగాల్‌లో ఎస్. ఐ ప్రక్కన కుర్చీ వేసుకొని ఒక మార్కిస్టు పార్టీ కార్యకర్త కూర్చు అతను చెప్పినట్లు తీర్మానం చేసి నడిపించిన సంఘటనలు ఎన్నో వున్నవని మన చేస్తున్నాను. అవసరమైతే ఒక హౌస్ కమిటీని వే

కు పరిశీలించండి లేకపోతే యింటలిజెన్స్‌కు సంబంధించిన ఆఫీసరును విధంగా జరుగుతుందో తెలుసుకోండి. కేరళలో కాంగ్రెస్ (ఎస్) రేకంగా వున్నా పార్టీ, మాతో ఓడిపోయిన పార్టీ, మాతో కలిసి మంది మీ యొక్క మార్క్సిస్టు పార్టీ చేసే దురాగతాలవల్ల పార్టీ లగిపోయి పరద్‌పవారు కాగన్నప్పటికి వేరే పార్టీ పెట్టుకొని తీసివేయడానికి ప్రయత్నం చేశారంటె—అధికారం కావాలని రావాలంటే అధికారం యిచ్చేవాడు—మీ మార్క్సిస్టు పార్టీ వారు చకాన్ని అణిచే విధంగా చేయడానికి సాహసం చేసున్నారంటే— దిస్తున్నాను. ఇవాళ నక్సలైటు కార్యక్రమాలను చూచినప్పుడు గొప్పతనాన్ని మెచ్చుకోవడం కాదు. ఆయన డిల్లీలో జాయింటు వుండేవాడు, మన ప్రభుత్వం కావాలని నాలుగు సంవత్సరాలి కున్నది. మన అవసరాల కోరకు తెచ్చుకున్నాము, ఆయన అవసరం . మనకు ఆయన అవసరం వుండి తెచ్చాము మార్క్సిస్టు పార్టీ వ కమ్యూనిష్టుపార్టీ వ్యవహారం మీద నక్సలైట్సు వ్యవహారం మీద న పుస్తకాలు థీసెస్ చాలా బ్రహ్మాండంగా వున్నాయని మనవి పోయిన ప్రభుత్వం ఇప్పుడు వున్న ప్రభుత్వం వాటి మీద సక్రమంగా ు. నేను ఒక ఆఫీసరును మంచి అని పొగడడం కాదు ఒక మంచి ప్పుడు ఆయన మంచి చెడ్డలు విచారించాలి. ఆ ఆఫీసరు ఏమి చేశాడు? జిల్లాలో నక్సలైట్సు ఆలజడులు, విశాఖపట్నము జిల్లాలో వుండిన అణచడానికి ఆయన డి.ఐ.జి, యింటలిజెన్స్‌గా వుండి చేసిన ను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఆయన అవసరం మన రాష్ట్రానికి క ప్రభుత్వము యిప్పుడున్న ప్రభుత్వం గుర్తించిందని సవినయముగా మనవి చేస్తున్నాను. మహబూబాబాదు గురించి మిత్రులందరు ఎన్‌కౌంటరు అన్నారు. అమృతరెడ్డి గారు అక్కడ సమితి టు. ఆయన యింటి మీద సాయంత్రం ఏడున్నర గంటలకు అన్నం ముందు వరండాలో యింకొక సమితి ప్రెసిడెంటు ముగ్గురు కూర్చుని వుంటే ఒక నక్సలైటు కొంత మంది మార్క్సిస్టు సహాయంతో ఆయన యింట్లో జొరబడి రివాల్వరుతో కాల్చడానికి కాడు. మహబూబాబాద్ పట్టణములో 20, 30 వేల జనాభా ులో.

మం. ఓంకార్ :—మార్క్సిస్టు అనే పదం ఉపసంహరించుకోవాలి.

(ఇంటరప్షన్స్)

న్. యతిరాజారావు :—సర్ ఐ యామ్ నాట్ యీల్డింగ్. వారు ను నేను మాట్లాడ లేదు, మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలు నక్సలైట్సు యింట్లో ప్రవేశించారు.

(ఇంటరప్షన్స్)

మార్కిస్టు పార్టీవారు మాట్లాడుతూ మీ కాంగ్రెస్ (ఐ) నక్సలైట్లు, కాంగ్రెస్ (ఐ) నక్సలైట్లు అని 15 సార్లు మాట్లాడినా మేము ఎవరము మాట్లాడ లేదు. ఒక మాట అంటే ఉలుకు ఎందుకు వచ్చింది? గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు ఎందుకు తడుముకోవాలి మీకు అంత భయం ఎందుకు? అవసరమైతే దానిని రిబట్ చేయండి మేము రిబట్ చేయడానికి సిద్ధంగా వున్నాము. మీరు చెప్పింది కాదని రుజువు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము మీరు యీ కార్యక్రమములో నాగేశ్వరరావుతో మీ కార్యకర్తలు కూడ అమృతరెడ్డిపై దాడి చేశారని నా చార్జి యీ సభాముఖంగా పెడుతున్నాను ఆయన భార్య అడ్డం వచ్చి రక్షించబట్టి పాపం బంగ్లా దూకి వెళ్ళిపోబట్టి అతను మిగిలిపోయాడు లేకపోతే చచ్చిపోయే వాడు దాని తరువాత జరిగింది అంతా పేపర్సులో వచ్చింది. ఎస్. పి. రిపోర్టు వచ్చింది. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ జరుగుతోంది. అది ఫేర్ ఎన్‌కౌంటరా, రాంగ్ ఎన్‌కౌంటరా, సైడ్ ఎన్‌కౌంటరా అనేది మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ ద్వారా నిరూపణ అవుతుంది తప్ప మీరు నేను యిక్కడ కూర్చుని నిరూపించేది కాదు. మీరు ఎన్‌కౌంటర్ అని చెబుతున్నారు లేకపోతే పోలీసు వారు పట్టుకొని కాంగ్రెస్ వారికి అప్పగించారని చెబుతారు, మేము అనేది ఒకటి,

12-40 p.m అది కాదు. అతను పారిపోతూ వుంటే నిజంగా కొంత మంది పట్టుకొని హత్య చేసిన మాట వాస్తవమని మనవి చేస్తున్నాను ప్రజలంతా కలిసి చంపారు కాంగ్రెస్ వారు పోలీసువారికి పట్టి ఇచ్చి చంపమని చెప్పలేదని మనవి చేస్తున్నాను. చెన్నూరులో మార్కిస్టు కార్యకర్త చనిపోవడం జరిగింది. అందులో కాంగ్రెస్ వారి పాత్ర కూడా ఉందని గౌరవసభ్యులు ఇంతకు ముందు చెప్పారు, అది నా నియోజక వర్గం. అక్కడ అతను సర్పంచ్‌గా పోటీ చేసి ఓడిపోయాడు. ఓడిపోయిన తరువాత అతనిని ఎందుకు హత్య చేయవలసి ఉంటుంది. ఒకవేళ గెలిస్తే మేము బలపరచిన క్యాండిడేటు ఓడిపోతే హత్యచేసారని చెబితే చెప్పవచ్చు కాని అటువంటిదేమీ జరుగలేదు. ఆ గ్రామస్థులంతా కలసి మార్కిస్టు పార్టీకి వ్యతిరేకంగా పోటీచేసారు ఆ సర్పంచి ఎలక్షనులో అన్ని పార్టీలవారు కలసి మార్కిస్టు పార్టీ మీద పోటీచేసారు. ఒక ఐక్య సంఘటనగా ఏర్పడి పోటీ చేయడం జరిగింది. ఆ ఐక్య సంఘటనవారు గెలిచిన తరువాత అతను చనిపోవడం జరిగింది. వరంగల్‌నుంచి కొంతమంది విద్యార్థులు వచ్చి చంపామని ఒక స్టేటుమెంటు ఇచ్చారు. ఇది గమనించాలని మనవిచేస్తున్నాను ఎల్లంపేట గురించి ఈ సభలో ప్రస్తావించడం జరిగింది. నిజమే, ముఖ్యమంత్రిగారు వరంగల్ వచ్చారు. చేయి విరిగిన మా కాంగ్రెస్ కార్యకర్త కట్టు కట్టుకొని ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చినమాట నిజం. ఎస్. ఐ. దౌర్జన్యం చేసాడని ముఖ్యమంత్రిగారితో చెప్పగా ఆయనను వెంటనే సస్పెండు చేయాలని, దెబ్బతగిలిన మా కార్యకర్తకు రెండు వేల రూపాయలు ఇమ్మని ముఖ్యమంత్రిగారు చెప్పిన మాట కూడా వాస్తవం. అప్పుడు వెంటనే డి.ఐ.జి. పోయి ఎంక్వయిరి చేయాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ పోలీసు స్టేషనులో కొట్టినట్లు తేలింది కాని ఆ సబ్ ఇనస్పెక్టరు

పాత్ర అందులో లేదని తేలిన తరువాత ఆ సబ్ ఇన్‌స్పెక్టరును రీఇన్‌స్టేట్ చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు కాంగ్రెస్ సభ్యులు చెప్పేది వినరు కాని ప్రతిపక్ష సభ్యులు చెప్పేది వింటారు. ముఖ్యమంత్రిగారు ధైర్యంతో ఈ రాష్ట్రంలో పోలీసు మొరెయిల్ కాపాడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی - ( چارمینار ) :- جناب اسپیکر صاحب - میں لا اینڈ آرڈر کے حالات پر مختصراً کہونگا - ہم کو یہ توقع تھی کہ انجیا صاحب چیف منسٹر بننے کے بعد لا اینڈ آرڈر کی حالت درست ہوجائیگی - لیکن انکے آنے کے بعد یہ حالت اور زیادہ خراب ہوگئی - نہین معلم وہ کونسی شبھہ گھڑی تھی کہ اسکے بعد فسادات کا سلسلہ نظام آباد اور نرمل تک پھیل گیا - نظام آباد میں جو کچھ ہوا وہ آپ جانتے ہیں - اس طرح حیدرآباد کیا بلکہ پورے آندھرا پردیش میں لا اینڈ آرڈر ھی باقی نہیں رہا - یہ سلسلہ اتنا بڑھا کہ پولس ڈپارٹمنٹ میں اس کے لئے ایک ٹاسک فورس بنائی گئی - میں نے سنا ہے کہ منسٹروں کے لئے بھی ایک ٹاسک فورس بنائی گئی ہے - کیونکہ منسٹرس بھی آپس میں جھگڑنے لگے ہیں - انجیا صاحب کا یہ ایک اچھا قدم ہے - اگر ایسا ھی رہا تو پھر معلوم نہیں انجام گلستاں کیا ہوگا - آپس میں منسٹرس لڑرہے ہیں اور انجیا صاحب روزآنہ تقریریں کررہے ہیں اور کہہ رہے ہیں کہ امن قائم ہونا چاہئے - پہلے آپ اپنے گھر کو تو دیکھئے کے وہاں کیا ہونا چاہئے - یہاں عجیب و غریب قسم کی صورت حال پیدا ہوگئی ہے - پورے آندھرا پردیش میں لا اینڈ آرڈر کی یہی صورت حال ہے - پہلے کے کمشنر پولس کا تبادلہ ہوگیا - میں انکی ستائش کئے بغیر نہیں رہ سکتا - اس کے بعد نئے ہوم منسٹر آئے - انھوں نے پولس فورس کو ھاتھ میں لیا - ساتھ ھی ایک ڈپٹی کمشنر شری انجنی ریڈی آئے - اس زمانے میں ایک زمین کے تنازعہ میں ایک شخص جسکا نام سرینواسلو ریڈی ہے غریبوں پر اپنے اسلحہ سے فائرنگ کی - اس وقت کے پولس کمشنر نے اس کا لائسنس ضبط کرلیا - اس وقت انجنی ریڈی صاحب رنگاریڈی ڈسٹرکٹ کے ایس - پی تھے اس نے وہاں جاکر نیا لائیسنس لے لیا - اس وقت کمشنر نے سخت ریمارک کیا - پھر بعد میں شہر میں فائرنگ ہوئی - جب پہلے کے کمشنر کا تبادلہ ہوا تو فوجداری سے وہ مقدمہ واپس لے لیا گیا کیونکہ اس وقت تک انجنی ریڈی شہر میں ڈپٹی کمشنر ہوکر آگئے تھے -

چارمینار پر ایک ایس - پی ہیں جن کی آنکھ میں پھولا ہے - ان کو برابر نظر نہیں آتا - جب کسی آدمی کو پکڑ کر لایا جاتا ہے تو وہ سمجھتے ہیں کہ یہ وھی آدمی ہے جسکی ضرورت تھی لیکن جب وہ آدمی کہتا ہے کہ میں وہ نہیں ہوں اسکو چھوڑ دیا جاتا ہے - اندھوں اور انگڑوں کو پولس ڈپارٹمنٹ میں رکھا

گیا ہے تو یہ پولس ڈپارٹمنٹ ہے یا دارالمعذورین ہے - سرینواسلو ریڈی کی حالت یہ ہے کہ ناکہ میں شراب پی جاتی ہے - ناکہ میں زنا کیا جاتا ہے - معلوم نہیں کس دن رمیزہ بی کا واقعہ دھرایا جانے والا ہے - ان واقعات کو ہم کس سے کہیں کوئی پرسان حال نہیں ہے - اس کے بعد سلڈھانہ صاحب کمشنر ہوکر آئے لیکن کچھ ہی مہینے کے بعد ان کا تبادلہ کردیا گیا - اس وقت شری انجیا صاحب نے ڈائرکٹر جنرل سے پوچھا کہ کیا سلڈھانہ صاحب اس خدمت کو سنبھال سکینگے تو ڈائرکٹر جنرل نے کہا کہ میں دیکھ لونگا - لیکن اس کے بعد جو حالات پیش آئے وہ آپ کو معلوم ہیں - عادل آباد میں جو کچھ ہوا اس وقت آپ کا کام کیا تھا - آپ جاکر دیکھتے لیکن آپ کے قدم نہیں اٹھے - آپ نے ڈائرکٹر جنرل کو چھ مہینے کی توسیع دے دی - شائد اس وجہ سے کہ فسادات کے دوران ان کا کارنامہ اچھا تھا - میں انجیا صاحب کو ایک واقعہ یاد دلاونگا - جب بھینسہ میں فسادات ہوئے اور پولس نے گھروں میں گھس کر غریبوں کو مارا تو میں آپ کے پاس آیا اس وقت ڈائرکٹر جنرل بھی آپ کے پاس موجود تھے - جب آپ نے ڈائرکٹر جنرل سے پوچھا تو ڈائرکٹر جنرل نے کہا کہ میں اس پی - پی - او کا تبادلہ کردونگا - میں نے اس پر یقین کرلیا - لیکن بعد میں پتہ چلا کہ تبادلہ نہیں کیا گیا - آپ کو غلط باور کرایا گیا - پھر بھی آپ ایسے شخص کو چھ مہینے کی توسیع دیتے ہیں -

(శ్రీ) డి. సురేందరరావు:—అధ్యక్షా, పాయింటాఫ్ ఆఫ్ ఆర్డర్. డైరెక్టర్ జనరల్ గురించి రిఫరు చేస్తే తప్పులేదు. కాని వారిని పాయింటౌటు చేస్తూ మాట్లాడుతున్నారు కాబట్టి పాయింటౌటు చేయడం బాగుంటుందా ? రూలింగు ఇవ్వమని కోరుతున్నాను. అది సరి అయిన పద్ధతి కాదు.

Mr. Dcputy Speaker ;— He cannot defend it. That much, I know.

شری سلطان صلاح الدین اویسی :— میں صرف اتنا کہنا چاہتا ہوں آپ ان کی تعریف کرسکتے ہیں پھر میں بھی کچھ کہوں تو آپ کو کیا اعتراض ہے -

شری سریندر راو :— آپ کتنے زمانے سے ایم - ایل - اے ہیں آپ کو اتنا بھی نہیں معلوم . . . . .

شری سلطان صلاح الدین اویسی :— آپ بیٹھ جائے - خواہ مخواہ مت بولئے - مجھے کسی کی خوشنودی حاصل کرنا نہیں ہے - کوئی ڈائرکٹر جنرل رہے یا جائے - میں تو اس هاوز میں لا اینڈ آرڈر کی حالت بیان کررہا ہوں - سنجیوا ریڈی صاحب جب چیف منسٹر تھے اس وقت لا اینڈ آرڈر کی صورت حال اتنی خراب نہیں تھی - برھمانند ریڈی صاحب کے زمانے میں حالت اتنی خراب

نہیں تھی - وینگل راو صاحب کے زمانےامیں جب کے ایمرجنسی نافذ تھی اس وقت 1-00 p. m.
بھی حالات اتنے خراب نہیں تھے - اس وقت بھی کسی کی تقریر پر پابندی نہیں
تھی - آج آپ کیوں جمہوریت کو پامال کررہے ہیں - آپ کہتے ہیں کہ ہم
کو تقریر کی اجازت نہین دی جاسکتی - اگر میں کوئی چیز غلط کہتا ہوں تو
مجھ پر مقدمہ چلائے - لیکن آپ کو کسی کی زبان پر پابندی لگانے کا اختیار
حاصل نہیں ہے - یہ ہندوستان کے ہر شہری کا بنیادی حق ہے - آج ایمرجنسی سے
زیادہ سختی ہورہی ہے - ہم ایک عجیب و غریب حال سے گزررہے ہیں - ایک
اخبار کا رپورٹر ایک رپورٹ دینا ہے تو اسکو پکڑ لیا جاتا ہے - میدک میں جو
پرائم منسٹر کی کانسٹی ٹیونس ہے ایک عورت کو ننگا کرکے بازار میں پھرایا
جاتا ہے - ان واقعات کے متعلق اگر ہم کچھ کہیں تو ہم کو کچل ڈالنے کی
دھمکی دی جاتی ہے - لیکن آپ کی تقریر کا معیار کیا ہے - جب نائب صدر ہند
ہدایت اللہ صاحب یہاں آئے تو آپ اپنے تقریر میں کہتے ہیں یہ فرقہ پرست
آدمی ہیں - کیا ایک چیف منسٹر کی تقریر کا یہی معیار ہوسکتا ہے - اس کے بعد
برہمانند ریڈی صاحب نے تقریر کرتے ہوئے کہا جب تک اقلیتوں کا دل ہاتھ
میں نہ لیا جائے اس وقت تک جمہوریت کامیاب نہیں ہوسکتی - جب میں
چیف منسٹر تھا اس وقت پاکستان سے جنگ ہوئی لیکن میں نے کسی مسلمان کو
ارسٹ نہیں کیا - لیکن آپ کی تقریر کا معیار کیا ہے - لوگ آپ کی تقریر سن کر
مسکرارہے ہیں - آپ اپنی تقریر میں کہتے ہیں کہ میں امن کمیٹی یا چمن کمیٹی
بنانا نہیں چاہتا - کیا یہی چیف منسٹر کی تقریر کا معیار ہے - . . . . .

Sri M. Sreenivasa Rao :— Sir, can an hon. Member make a personal insinuation against the Chief Minister, a leader of the Party ? He is making personal insinuations which are utterly false. I request the Chair to delete those words. It is not in keeping with the decorum to make personal insinuations like this. Is it permissible under the rules ?

Mr. Deputy Speaker :— The Member cannot level personal charges unless he intimates me earlier.

شری سلطان صلاح الدین اویسی :— جن کو جواب دینا ہے وہ جواب
دے سکتے ہیں - اس میں کچھ بھی پرسنلی چارجس نہیں ہیں - اخبارات میں جو
آیا وہی میں بھی کہہ رہا ہوں - اگر اخبارات میں نہ آیا ہوتا اور میں اپنی
طرف سے کہہ رہا ہوں تو وہ پرسنلی چارجس کی تعریف میں آسکتا ہے - جو کچھ
اخبارات میں آیا میں اسی کو دھرارہا ہوں -

Sri M. Sreenivasa Rao :— They are personal allegations.

Mr. Deputy Speaker :— I do not know Urdu. I will look into the proceedings and if there is anything insinuating or not in conformity with the dignity of the House, I will take action.

شری سلطان صلاح الدین اویسی :— حیدرآباد میں خود اخبارات میں چیف منسٹر صاحب کا بیان آیا کہ اگر بلدی انتخابات ہونگے تو ہماری پارٹی کو ۲۰-۲۵ سیٹس بھی نہیں مل سکینگے - یہ بات میں اپنی طرف سے نہیں کہہ رہا ہوں - اخبارات کے بیانات میں ایوان میں پیش کر رہا ہوں -

Sri Shiv Lal :— Point of Order, Sir......

(Interruptions)

Is he speaking on the Law and Order situation or what ?

(Interruptions)

شری سلطان صلاح الدین اویسی :— اگر آپ نے ان کا پائنٹ آف آرڈر قبول کیا ہے تو میں بیٹھ جاتا ہوں لیکن آپ نے پائنٹ آف آرڈر قبول نہیں کیا -

Mr. Deputy Speaker :— If there is point of order, I have to give precedence.

(Interruptions)

Sri P. Sundarayya :— For making myself to be understood, Sir, permit me to speak in English. Unfortunately, many of us do not know Urdu.

(Interruptions)

Sri D. Surender Rao :— Sir, is he raising a point of order ?

Sri P. Sundarayya :— I have taken the permission of the Chair to smoothen the affairs, to assert our own rights. I rose to explain the difficulty arising out of the situation. I can very broadly understand Urdu but not his high-flown language. Even if a point of Order is raised by anybody, the difficulty is when you yourself cannot follow Urdu, how can you decide whether there is a point of order or not? That is my difficulty.

శ్రీ పి.హెచ్. ఎర్రయ్య :— సుందరయ్యగారి పాయింట్ ఆఫ్ ఆర్డర్ యేమిటో చెప్పమనండి.

Sri P. Sundarayya :— I have not raised a point of order. I only asked the Speaker to permit me to explain.

Sri Shiv Lal :— Sir, first I stood upto raise the point of order.

Mr. Deputy Speaker :— Whenever a leader of any recognised group stands up to raise a point, I have to hear him first. When the Chief Minister is on his legs, I have to hear him. I have to regulate the things.

శ్రీ పి. సుందరయ్య :—ఒక శాసన సభ్యుడు తెలుగులో మాట్లాడ లేరు. ఇంగ్లీషులో మాట్లాడితే మనకు అర్థం కాదు. ఆయన మాతృ భాషలో మాట్లాడుతున్నారు. ఆయన ముస్లిమ్ కావచ్చును. హిందువు కావచ్చును. లేకపోతే యే మతము అయినా కావచ్చును. ఆయన ఉరుదు మాట్లాడితే మీకు అర్థం కావచ్చును. కాని నాకు అర్థం కాదు, స్పీకర్ గారికి అర్థంకాదు. అటువంటప్పుడు మనము ప్రతిసారీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని లేస్తూ ఉంటే ఆయన మాతృభాష అయిన ఉరదూలో మాట్లాడవద్దు అని చెప్పడం అవుతుంది తప్ప వేరొకటి కాదు. అది మన శాసన సభకు-సాంప్రదాయం కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—శివలాల్ గారు యేదో పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటే వింటున్నాను. అంతలోపల మీరు లేచి మాట్లాడుతున్నారు. వారిది వినమంటారా ? లేకపోతే మీరు చెప్పేది వినమంటారా చెప్పండి.

శ్రీ పి. సుందరయ్య :— శివలాల్ గారు చెప్పేది వినండి. నాకు అభ్యంతరం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : —శివలాల్ గారూ మాట్లాడండి

श्री शिवलाल अध्यक्ष महोदय मैंपाइंट आफ आरडर इसलिय रेज कर रहा हूं कि ममेवर ला ऐंड आरडर की हालत पर तखरिर कर सकतेहैं लेकिन अखबारात में पडकर उस पर तखरिर नहीं करसकते ।

శ్రీ పి. సుందరయ్య :— ఇప్పుడు ముఖ్యమంత్రిగారికి మినిస్టరుగారికి, కాంగ్రెసు-ఐ సభ్యులకు, ప్రతిపక్ష సభ్యులకు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. అందరికీ అన్ని భాషలు రావు. ఆయన వారి మాతృ భాషలో మాట్లాడేదానికి హక్కు వుంది. వారి యిబ్బందులు గురించి చెప్పుకుంటున్నారు. నాకు అర్థము అయినంతవరకు లా అండ్ ఆర్డర్ గురించి అందులో వున్న సమస్యలు చెబుతున్నారు. దురదృష్టవశాత్తు తమకు ఉరుదు రాదు, నాకు ఉరుదు రాదు శివలాల్ గారికి ఉరుదు బాగా వచ్చును. ఆయన చెప్పిన తర్వాత వారు ఒక పాయింట్ ఆఫ్ ఆర్డరు రెయిజ్ చేస్తున్నారు, ఒవైసీగారు లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడుతున్నప్పుడు ఆయన యింకొక దానిమీద మాట్లాడుతున్నారేమోనని ఆయనను మాట్లాడవద్దు అంటున్నారు. ఆయన ఉరుదులో మాట్లాడుతున్నప్పుడు లా అండ్ ఆర్డరు గురించి మాట్లాడుతున్నారో, వ్యవసాయం గురించి మాట్లాడుతున్నారో తెలియడానికి వెనువెంటనే ట్రాన్స్‌లేషన్‌కు యేర్పాటు చేస్తే అర్థం ఉంది. లేకపోతే తమకు అర్థంకాదు, నాకు అర్థం కాదు. లేకపోతే ఒక సభ్యుడు ఉరుదుతో లా అండ్ ఆర్డరు గురించి మాట్లాడుతున్నప్పుడు మనకు ఆ భాష రాకపోవడం వల్ల ఆయన ఉరుదులో చెప్పింది 10, 15 నిమిషములు విని తర్వాత మాట్లాడ వద్దు అని అంటే భాష తగాదు అవుతుంది. మనకు మత తగాదా ఉంది, లా అండ్ ఆర్డరు తగాదా ఉంది, భాషా తగాదా కూడ మన శాసన సభలో, మన రాష్ట్రంలో పెట్టుకోవడం మంచిది కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక సభ్యుడు ఒక భాషలో మాట్లాడుతున్నప్పుడు

ఆయనను మాట్లాడనీయకుండా పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేయడం వల్ల ఉపయోగం లేదు. నేను తెలుగులో మాట్లాడితే మీకు అర్థం అవుతుంది, మనము అనేక విషయాలలో దెబ్బలాడుకుంటున్నాము. అది నాకు అర్థం కాలేదు కాబట్టి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని అంటే....

Mr. Deputy Speaker :— Mr. Owaisi, kindly complete your speech within five minutes.

شری سلطان صلاح الدین اویسی :— پائنٹ آف آرڈر میں ھی میرے دس پندرہ منٹ ختم ھوگئے -

Mr. Deputy Speaker :— This is the outcome of all these point of orders and he is losing time. Yes, you might continue.

شری سلطان صلاح الدین اویسی :— میں لا اینڈ آرڈر کی حالت پر بحث کررھا ھوں - میری تقریر میں ایک جملہ بھی ایسا نہیں کہ جس پر اعتراض کیا جاسکے - اخبارات میں یہ باتیں آئیں کہ اس شہر میں بلدیہ کے انتخابات کی وجہ حالت خراب ھوگئی - اخبارات میں خود یہ بات آئی - چیف منسٹر صاحب نے کہا کہ ھم کو ۲۰ - ۲۵ سیٹس بھی نہیں مل سکینگے -

(Interruptions)

Mr. Deputy Speaker :— If anybody is bringing any communal thing, it is not going to be recorded.

شری سلطان صلاح الدین اویسی :- میں یہ بتانا چاہ رھا ھوں کہ لا اینڈ آرڈر خراب ھونے کی بنیاد کیا ھے -

Mr. Deputy Speaker :— Nothing should go on record.

شری سلطان صلاح الدین اویسی :— میں بھی چاھتا ھوں کہ کمیونل باتیں ریکارڈ میں نہ لائی جائیں - میں یہ کہنا چاھتا ھوں کہ اس حکومت نے ایسے پولس آفیسرس کو لاکر رکھا ھے - جسکی میں نے مثال دی - ان پولس آفیسرس کو دیکھیے کہ ان کا ریکارڈ کیسا ھے - اسکے علاوہ میں نو ایک مسلمان کا ھی نام لے رھا ھوں - اس کا نام ھے منظور ظفر - میں یہ پوچھنا چاھتا ھوں کہ کیا منظور ظفر کو ارسٹ کیا گیا - اسکو آج تک کیوں ارسٹ نہیں کیا گیا - اس کے بعد شہر میں ایک ھنگامہ ھوا - ایسے پولس آفیسروں کو آپ نے لاکر بٹھایا ھے جو پستول لے کر ایک شخص گنپتی کے مکان میں گھس گئے - ایک گولی کو مارا گیا - اور ایک بچہ کو بھی مارا گیا - رتنا گری سب انسپکٹر نے ایک نوجوان کو بہت مارا اسکی پیشاب کی جگہ جلا دیا گیا - اور پھر اسکو وھاں سے غائب کردیا گیا - اسکے فوٹوز اخبارات میں آئے ھیں - ھوم منسٹر صاحب کے پاس شکایت کیگئی لیکن آج تک اس کا تبادلہ نہیں کیا گیا -

ہوم منسٹر نے کہا کہ اس کا تبادلہ کر دیا جائیگا لیکن انجام کیا ہوا وہ آپ کے سامنے ہے - ایک طرف تو ہماری پارٹی کو برا بولا کہا جاتا ہے لیکن پھر دوسری طرف ہماری پارٹی کے ہی کارکنوں کی تعریف بھی کی جاتی ہے - چنانچہ انجیا صاحب نے ہماری پارٹی کے ایک کارکن کو پانچ سو روپیہ کا انعام دیا اور کہا کہ اس شخص نے لا اینڈ آرڈر برقرار رکھنے میں بڑی مدد کی ہے - جب ہم کوئی بات کہتے ہیں تو کہا جاتا ہے کہ ہم ہنگما آرائی کرارہے ہیں - میں اسمبلی میں حقائق بیان کرنا چاہتا ہوں کیا یہ بھی کمیونل بات ہے - حقائق کے ساتھ نا انصافی نہیں کیجاسکتی - کیا ہمیں حکومت کی کمزوریوں کو ایوان میں پیش کرنے کا حق حاصل نہیں ہے - ہم جب حقائق کو حکومت کے سامنے رکھتے ہیں تو حکومت کو یہ باتیں کڑوی لگتی ہیں - ایک نوجوان شخص حبیب اللہ کو برہنہ کردیا گیا اور پھر اسکو دس دن تک غائب کردیا گیا - میں صرف یہ چاہتا ہوں کہ انسان کے ضمیر کو بیدار کروں - ایسے مسائل کو ہر پارٹی انسانیت کا مسئلہ سمجھ کر غور کرے - جب ہم نے بلدیہ کے انتخابات کا مسئلہ اٹھایا تو ہماری پارٹی کے لوگوں کو ایک برس تک جیلوں میں رکھا گیا - اسی معاملہ میں ایک آدمی کو بودھن میں گرفتار کیا گیا - محبوب نگر میں بھی بعض لوگوں کو ارسٹ کیا گیا - کیا یہی ڈیموکریس ہے - ہندوستان دنیا کی سب سے بڑی جمہوریت ہے - لیکن آپ مائناریٹیز کے لوگوں کو تقریر کی اجازت نہیں دیتے - آپ ہم کو گرفتار ہی کرنا چاہتے ہیں تو کوئی الزام لگا کر گرفتار کیجئے - لیکن آپ کہتے ہیں کہ آپ کو تقریر کی اجازت نہیں دی جاسکتی - کس طرح آپ ہم کو کمیونل ٹھرا سکتے ہیں - حال میں حسین ساگر میں ایک بھیانک واقعہ ہوگیا - ایک لڑکی کا نعش نکالی گئی اور پولس نے کہا کہ یہ لڑکی منڈیر پر بیٹھی تھی اسکا بیالنس آوٹ ہوگیا اور وہ گرگئی حالانکہ اس کے جسم کو مچھلیوں نے کھایا اسوجہ سے یہ دھبے آئے - اس طرح کی باتیں ہم جب حکومت کے سامنے لائے ہیں تو ہمیں کمیونل کہا جاتا ہے -

( Sri C. Narayan Reddy in the Chair )

श्री शिवलाल :—अध्यक्ष महोदय । ला एंड आर्डर के ताल्लुक से बहुत सी बात सदन के सामने आई है । मैं मानवता या इन्सानियत के बारे में एक बात सदन के सामने रखना चाहता हूं । हम मानवता को ला एंड आरडर के नाम पर झोंक नही सकते । ला एंड ला एंड आरडर की हालत को कंट्रोल करने के लिए अधिकारी काम करते हैं होम मंत्री काम करते हैं । जब कोई काम पोलिस की तरफ से किया जाता है तो बाज लोग नाराज हो जाते है । और जब कोई गडबड होती है तो इसका लाभ मफाद परस्तो को होता है । हमारा शहर हैदराबाद एक एतिहासिक शहर है । यहा एक मिली जुली संस्कृति है जिसे गंगा जमना तहजीब कहा जाता है । इस को नजर में रख कर यहा का पोलिस डिपार्टमेंट काम करता है । मिसाल के तौर पर यहा हाल ही में यूसुफ शरीफ साहब का उरस हुआ

जगह जगह से जुलूस निकाले गए और इसमें हिन्दु मुसलमान दोनों भी शरीक रहे। कोई मुसलमान यह दावा नहीं करसकता कि इसमें सिर्फ मुसलमान ही शरीक थे। इसको सफल बनाने में पोलिस ने जो काम किया मैं ..इसकी तारीफ किया बिना नही रह सकता। हैदराबाद में गनेश विसर्जन समारोह का हुआ। यह बडी धूम धाम से हुआ। आर. एस. एस. और बी. ज. पी. के लोगों ने भी इसको नाम लिया.........

Sri M. Venkaiah Naidu ;— I think the Chair is following him. Just now the Speaker ruled our that there should be no mention about the communal affairs. If you are allowing it, I am happy.

Chairman :— There are no insinuations.

Sri Shivlal ;— I am not debating any communal things.

مسٹر چیرمن :- آپ کا وقت ہوگیا ہے براہ کرم آپ بیٹھ جائیے ۔

श्री शिवलाल :—मैं अपने पाईट पर कुछ भी नहीं बोल सका। आपने अपोजीशन को १५.१५ और २०.२० मिनिट दिया है।

مسٹر چیرمن :- وہ میرے اختیار تمیزی پر منحصر ہے ۔

श्री शिवलाल :—मैं आप का एहतराम करता हूं। यहां पोलिस टास्क फोर्स बनाया गया ताकि गुंडों की जानिब से जो काम किए जाते हैं उनको नाकाम बनाया जाए इसके लिए यह टास्क फोर्स बनाया गया है।

1-20 p. m. శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషీరాబాదు):— అధ్యక్షా యీ రాష్ట్రంలో లా అండ్ ఆర్డరు అనేది నిర్వచనంచేస్తే యీ లా అండ్ ఆర్డర్ అనేవి రెండూ కూడా లేకుండా పోయాయి. ఇప్పుడు రాజధానిలో ఏమి జరుగుతున్నదంటే రాత్రి 10 గంటలు అయితే బయటకు వచ్చే పరిస్థితిలేదు. ఇప్పుడు ఎట్లాగున్నదంటే పోలీసులూ, పోలీసులూ మినిష్టర్లూ, మినిష్టర్లూ దెబ్బలాడుకునే పరిస్థితి ఉంది. ఇప్పుడు మినిష్టర్లు థియేటర్లలో కొట్టుకుంటూ ఉంటే బయట లా అండ్ ఆర్డర్ ఉండమంటే ఎట్లాగు ఉంటుంది? ఈనాడు సిటిజన్‌కు రక్షణ అనేది లేకుండా పోయింది. ఈ ప్రభుత్వం పోలీసులను హర్తాల్ చేసే పరిస్థితికి తీసుకురావడం జరిగింది. పోలీసులు సమ్మె చేసిన సందర్భంలో మేము పరిష్కారమార్గం చెబుతూ వచ్చాము. మామూలు కానిస్టేబుల్స్ స్ట్రెన్త్ పెంచాలని, సబ్ ఇనిస్పెక్టర్సును, సర్కిల్ ఇనిస్పెక్టర్సును పెంచినంత మాత్రాన లా అండ్ ఆర్డర్ సరిచేసినట్లు కాదని చెబుతూనే వచ్చాము. కాని పోలీసు డిపార్టుమెంటులో ఎడిషనల్ ఐ.జి.లు, డి.ఎస్.పి.లు, సర్కిల్ ఇనిస్పెక్టర్సు యిలా పెరుగుతూ పోతున్నారు. లా అండ్ ఆర్డర్ ఎట్లా దిగజారిపోతున్నదంటే, రాజధానిలో కాని యితర చోట్ల కాని భార్యా భర్తలు సినిమాచూసి యిద్దరూ తిరిగి యింటికి వెడతారనే నమ్మకంలేదు. స్త్రీలను దౌర్జన్యంగా రౌడీలు ఎత్తుకొని పోతున్నారు. ఇప్పుడు పోలీసులకు ఒక యిబ్బంది వచ్చింది ఎక్కడయినా దౌర్జన్యం జరిగితే అక్కడ రౌడీలను పట్టుకుంటే వారిని విడిపించమని మంత్రుల నుంచి ఫోనులు వస్తాయి. పోలీసులు యీ విషయంలో చాలా అసమర్థత వెలిబుచ్చారు. కొత్త భాసును పట్టుకుంటే వారిని విడిపించమని మంత్రిగారు చెప్పారు. మేము ఏమి

చేయాలి అని పోలీసు డిపార్టుమెంటువారు అంటున్నారు. మీరు ఆయుధాలు పట్టుకోమని ఆర్డరు వేసారు. కాని మీరు నిజమైన వారి దగ్గరనుంచు ఆయుధాలు పట్టుకోగలుగుతున్నారా? ఇప్పుడు రాజధానిలోని ప్రతి ముగ్గురిలో ఇద్దరి దగ్గర చాకులు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. వీరు రక్షణ కొరకు వాటిని ధరించామంటున్నారు. ఇటువంటి పరిస్థితులలో లా అండ్ ఆర్డర్ ఏ విధంగా ప్రభుత్వం కంట్రోలులో ఉంటుంది. నిజంగా దీనికి బాధ్యులైన పోలీసు ఆఫీసర్ల మీద చర్య తీసుకుంటే తప్పకుండా యీ లా అండ్ ఆర్డరు కంట్రోలులోనికి వస్తుంది. తిరుపతిలో ప్రజలపైన యాత్రికులపైన దౌర్జన్యం ఒక పోలీసు సబ్ ఇనిస్పెక్టర్ చేయిస్తే అక్కడ సిబ్బందిమీద లాఠీ చార్జి జరిగితే మన మంత్రిగారు ఏమీ చేయలేకపోతే యిక లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉంటుంది? సర్కిల్ ఇనిస్పెక్టర్ మల్లప్ప, సంజీవరెడ్డి సబ్ ఇనిస్పెక్టర్లు హిందూ ముస్లిమ్ పోరాటంలో సరైన యాక్షన్ తీసుకుంటే ఆయనను పట్టుకొని చితుకకొట్టారు. దీనిమీద విచారణ జరపకుండా యీ సబ్ ఇనిస్పెక్టర్లను ట్రాన్సఫరు చేసారు. ఇతర డిస్ట్రిక్టులకు పంపించారు. ఇటువంటి పరిస్థితులలో లా అండ్ ఆర్డరు ఏ విధంగా కంట్రోలు అవుతుంది? ఈ నాడు డిస్ట్రిక్ట్సుకు పంపించారు. ఏ పోలీస్ ఆఫీసర్ ఈ టెన్షన్ను గాని, లా అండ్ ఆర్డర్నుగాని కంట్రోల్ చేసే దానికి ధైర్యం చేయగలుగుతారు? వారికి ఎంకరేజ్మెంట్ యివ్వండి. ఆఫీసర్స్కు బలం యివ్వండి, పోలీస్ కాన్స్టేబుల్స్ స్ట్రెంగ్త్ యివ్వండి. కాన్స్టేబుల్స్ యొక్క స్థితిగతులు మంచిగా చేయండి. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ అవుతుంది. జి. నారాయణరావు అనే సీనియర్ అడ్వకేట్ కొడుకు గండిపేటలో హత్యచేయబడ్డారు. ఏదో పిల్లలు తగాదా పడతూ ఉంటే చూడడానికి పోయేవరకు ఆయన హత్య చేయబడ్డారు. రాత్రి పూట దొంగతనాలు ఎక్కువ అయిపోయినాయి. కార్లు, స్కూటర్స్ యింటి ముందర పెట్టుకుంటే ఉండే పరిస్థితి లేదు. ఈ నాడు స్త్రీల మంగళ సూత్రాలకు కూడ రక్షణ లేకుండా పోయింది. రాత్రి పూట...

చైర్మన్ :—మీరు కూర్చోండి. టైమ్ అయిపోయింది.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— 5 నిమిషాలు కాలేదు. రెండు నిమిషాలలో ముగిస్తాను.

شری سلطان صلاح الدین اویسی :— جناب چیرمن صاحب - میری تقریر میں ۲۰ منٹ تو پائنٹ آف آرڈر میں ھی گزر گئے -

مسٹر چیرمن :- سب صاحبین کو بات کرنے کا موقع کیسے دیا جاسکتا ھے -

Sri M. Venkaiah Naidu :—From the beginning I was asking the Chair. Time and again I said that I want to speak. 1-30 p.m.

Chairman :—I am only asking you to sit. I will ask you.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి — రామారావు అనే వ్యక్తిని పోలీసులు.....

చైర్మన్ :—మీరు కూర్చోండి. ఒకరికొకరు సహకరించకపోతే ఎట్లా 8 నిముషాలు తీసుకొన్నారు. ఇతరులకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

(Sri N. Narasimhareddy continued to speak)

Chairman :—That will not go into the record, if that is so. (looking to Sri M. Venkaiah Naidu) Has not anybody from your party spoken?

Sri M. Venkaiah Naidu :– Congress-(I) members were given 20 or 30 minutes. I have only to co-operate with you.........

Chairman :—It is in proportion to the strength that we have.

شری سلطان صلاح الدین اویسی :— کانگریس کے ممبروں کو آٹھ آٹھ منٹ دیئے گئے اور دوسری بات یہ ہے کہ وہ پورا علاقہ ہمارا ہے ۔

شری باقر آغا :— سٹی کا مسئلہ ہے اور ہم کو بات کرنے کا موقع نہیں دیا جارہا ہے ۔

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—మాట్లాడుదాము అనుకొన్న వారిని మాట్లాడనీయకుండా చేయడం ఉద్దేశ్యం అయితే నమస్కారం.

చైర్మన్ :—10 నిముషాలు తీసుకోండి.

Sri M. Venkaiah Naidu : –Learned man like you, giving such direction, I am sorry Sir.

شری باقر آغا :— یہ سٹی کا مسئلہ ہے ۔ سٹی میں امن کی بات کرنے کے لئے وقت دیا جانا چاہئے ۔

(Mr. Deputy Speaker in the Chair)

شری سلطان صلاح الدین اویسی :— میری کانسٹیٹیوئنسی میں خود (۱۰) آدمی مارے گئے ہیں ۔

శ్రీ అమానుల్లా ఖాన్ :— టైమ్ ఎక్స్‌టెండ్ చేయండి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— చూద్దాము.

శ్రీ పి. సుందరయ్య :— బిజినెస్ అడ్వైజరి కమిటిలో 21వ తారీఖున కూడ అవసరం అయితే కూర్చుందాము అని అంగీకరించాము. లా అండ్ ఆర్డర్ మీద ఈ చర్చ కొంత జరిగింది. రేపు లా అండ్ ఆర్డరు తీసుకొని 21వ తారీఖు కూర్చుంటే సభ్యులకు సంతృప్తి వుంటుంది,

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— 15 నిముషాలు పూర్తి అయినాయి.

శ్రీ పి. సుందరయ్య :— 15 నిముషాలలో పూర్తి చేయలేను. అడ్డు పడడమే అవుతున్నది తప్ప ఎవరి అభిప్రాయం వారు చెప్పుకొనే దానికి వీలు లేని పరిస్థితి ఏర్పడుతుంది.

مسٹر بی . قر آغا :- آپ کوئی تعداد مقرر کرکے ہم کو وقت دیجئے -

Sri E. Ayyapa Reddy :— We have to close the debate today itself, and now itself. If necessary 10 minutes more may be extended. We have got five pages agenda to-morrow. It was specifically agreed in the B.A.C. Day to-day our work is going on increasing. To-morrow evening also we are sitting. It must be closed.

Mr. Deputy Speaker :—I will extend it by another half-an-hour.

مسٹر بدر آغا :- پی - اے - سی - زیادہ اہم ہے یا اسمبلی - اسمبلی کی اہمیت زیادہ ہے - سٹی میں امن قائم کرنے کا مسئلہ ہے -

Mr. Deputy Speaker :— Mr. Narsimha Reddy, you tell in synopsis form. You can't go on alleging several things.

శ్రీ ఎన్. నరసింహా రెడ్డి :— వరంగల్ జిల్లా మహబూబ్‌నగర్ తాలూకాలో రామారావు అనే వ్యక్తిని నక్సలైట్ అనే పేరుతో పోలీసులు అరెస్టు చేసి భూస్వాముల చేతికి యిచ్చారు. భూస్వాములు ఆయనను హత్య చేశారు. ఈ విధంగా పోలీసులు భూస్వాములకి, ప్రభుత్వంలో ఉన్నటువంటి మంత్రులకు కీలు బొమ్మలు అయితే లా అండ్ ఆర్డరు కంట్రోల్‌లో ఉండాలంటే చాలా కష్టం. హిందు ముస్లిం టెన్షన్ ఎక్కువగా ఉన్న రోజులలో నా కాన్‌స్టిట్యుయన్సీలో గొడవ అవుతున్నదని నేను రెండు గంటలు మొదలు పోలీసు స్టేషన్‌లో చెప్పినాను. సర్కిల్ యిన్‌స్పెక్టరు, సబ్ యిన్‌స్పెక్టర్‌కు ఆరోజు మా కాన్‌స్టిట్యుయన్సీలో మత కలహాలు జరిగే ప్రమాదం వున్నదని చెపితే పోలీసులు లేరు. నా దగ్గర ఫోర్స్ లేదు. నా దగ్గర జీప్ లేదు అని నిస్సహాయత చూపించారు సర్కిల్ యిన్‌స్పెక్టరు. గంట తరువాత ఒక వ్యక్తి హత్య చేయబడ్డారు. తరువాత కూడ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేస్తే ఫోర్స్ లేదన్నారు. ఎక్కడ చూసినా ఫోర్స్ లేదు. 8,9 గంటలకు హత్య జరిగితే 10 గంటలకు పోలీసు వచ్చినది. ఇది సిటీలో లా అండ్ ఆర్డర్ ఉండే పరిస్థితి, పోలీసు వారు పరిపాలించేటటువంటి పరిపాలన యిది. ఈ రోజున కూడ కాచిగూడ సర్కిల్ యిన్‌స్పెక్టర్‌కు జీప్ లేదు. లా అండ్ ఆర్డర్ పోలీస్ కంట్రోల్ చేసే పరిస్థితి లేదు. డి.సి.పి. గారికి చెప్పాము. కమిషన్ గారికి చెప్పాము. కంట్రోల్ కావడం లేదు. అడిగిమెట్‌లో ఒక కాన్‌స్టేబుల్ సర్కిల్ యిన్‌స్పెక్టర్‌కు, సబ్ యిన్‌స్పెక్టర్‌కు మామూలు చూసే కాన్‌స్టేబుల్ జనార్దన్ అని ఉన్నారు. అక్కడ మామూలు సిటిజన్‌ను అరెస్ట్ చేసి తీసుకుపోయి సిగరెట్ పెట్టి మర్మ అవయవాలను కాల్చి వాళ్ళను చిత్రహింసలు చేస్తున్నారు. ఎన్నడైనా ఈ పరిస్థితి అక్కడ బస్తీలో ప్రజ్వరిల్లి మరో రమేజాబి

కేసు వచ్చే ప్రమాదం డిగెమెట్ పోలీస్ స్టేషన్‌లో వున్నది. కాబట్టి మేము ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాము ఇటువంటి కాన్‌స్టేబుల్స్‌ను, కరెక్టు చేసి, ట్రాన్స్‌ఫర్ చేసి వారిని శిక్షించకపోయినట్లయితే ప్రజలకు రక్షణ లేదు. ప్రజలు సరైన విధంగా ఉండలేరని మనవి చేస్తున్నాను.

-40 p. m. శ్రీ కె. వెంకటామయ్య :—అధ్యక్షా, ఇంతవరకు మన సభ్యులు ఎన్నో విషయాలు చెప్పారు. ముఖ్యంగా ఆలోచించవలసిన విషయాలు యీ క్రైమ్స్ ఎందుకు జరుగుతున్నాయి, ఎవరు జరుపుతున్నారు ? వీటిని ఆపడానికి తీసుకోవలసిన చర్యలేమి ? వీటిని పరిశీలించకుండా, గమనించకుండా ఉపన్యాసాలు చేస్తూ ఒకరి నొకరు నిందించుకుంటే లాభం లేదు. సమయం వచ్చినప్పుడల్లా ఒకే విధంగా మాట్లాడి లాభం లేదు. కొంతమంది ఫలానా వారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నేరాలు లేవు, యీ ముఖ్యమంత్రి వచ్చాక నేరాలు వున్నాయి అంటున్నారు. ఆ ముఖ్యమంత్రి వున్నప్పుడు కూడా యీ సమస్యలు వచ్చాయి, లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చింది. ఏదో మాట్లాడడం కోసం మాట్లాడి ప్రయోజనం లేదు, ఈనాడు జరుగుతున్న నేరాలు రెండు కేటగిరీస్‌గా విభజించవచ్చు. డెకాయిటీ, రాబరీ, హౌస్ బ్రేకింగ్, మొదలయిన ఎకనమిక్ క్రైమ్స్. రెండో రకం మర్డర్ అండ్ రేప్, యిటువంటి సీరియస్ క్రైమ్స్. ఇవి ఎందుకు జరుగుతున్నాయి, అందులో పోలీసు వారి బాధ్యత ఎంత వుంది ? ఎందుకు ఆపలేకపోతున్నారు ? ఎవరు దీనికి బాధ్యులు ? ప్రజలతో ఎన్నుకోబడి యిక్కడకు వచ్చిన తరువాత, ఉద్రేకంతో మాట్లాడి ఏమీ ప్రయోజనం లేదు. ఈ నేరాలను ఎట్లా అరికట్టాలో అందుకు సజెషన్స్ చెయ్యడం అవసరం, అట్లా సజెషన్స్ చెయ్యకుండా ఎంతసేపూ ముఖ్యమంత్రిపై, ఆవేశంతో మాట్లాడితే ఏమిటి లాభం ? ఈ క్రైమ్స్ ఏ విధంగా ఎందుకని ఎక్కువగా జరుగుతున్నాయి ? వీటికి బాధ్యత పూర్తిగా పోలీసు ఆఫీసరుపై వెయ్యడానికి వీలులేదు. ఇవి ఎక్కువగా ఆర్థిక పరమైన నేరాలు, ఆర్థిక బాధలున్నంతవరకూ యివి జరగడానికి అవకాశమున్నది. ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వంలో యీనాడు ఎన్నో మార్పులు తీసుకు వచ్చారు, ప్రజలకు ప్రభుత్వం అండగా నిలబడి ఎన్నో మార్పులు తీసుకురావడం జరిగింది. నేరాలనేవి ఒక క్షణంలో జరుగుతాయి, ఆ రకంగా జరగకుండా ఎవర్తు చెయ్యడానికి ప్రయత్నించాలి. నేను ఒక ప్రాంతాన్ని విమర్శించడం కాదుగాని, తెలంగాణా జిల్లాలలో యివి కొంత ఎక్కువగా జరుగుతున్నాయి. అంతమాత్రాన ఇతర జిల్లాలలో జరగడం లేదని కాదు. జంటనగరాలలో మత కలహాలు జరుగుతున్నాయి. వీటిని బాగా యోచించి సరియైన మందు కనిపెట్టకపోతే ప్రయోజనం లేదు. ఇవి జరుగుతూ వుండడం, మనమిక్కడ మాట్లాడుతూ వుండడంమే జరుగుతుందిగాని అవి మాత్రం అరికట్టబడవు, నేను ముఖ్యమంత్రిగారికి మనవిజేసేదేమంటే ఇవి ఎందుకు జరుగుతున్నాయో గమనించి, మనకొక మంచి హోం మినిష్టరుగారున్నారు. వీరంతా యోచించి సరియైన చర్యలు సకాలంలో తీసుకోవలసినదిగా నేను కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—అధ్యక్షా, మాకు ఇచ్చిన నోటు ప్రకారం 1981 వ సంవత్సరంలో 41209 కాగ్నిజబుల్ అఫెన్సెస్ రిపోర్టు 1-50 p. m అయినట్లు గత సంవత్సరం 39863 అఫెన్సెస్ మాత్రమే రిపోర్టు అయినట్లు చెప్పారు. 3 శాతం మాత్రమే పెరిగినట్లు ఉన్నదని చెప్పారు. మేము ఏదైనా జోరుగా తెలుగులో మాట్లాడితే ఏమిటిది, గ్రామఫోను రికార్డు మాదిరి అంటుంటారు ముఖ్యమంత్రి గారు. మీరిచ్చిన నోటు గ్రామఫోను రికార్డు కాదా ? ఇప్పుడు ఇచ్చిన నోటు చూడండి, గత సంవత్సరం ఇచ్చిన నోటు చూడండి. అంతకు ముందు ఇచ్చిన నోటు చూడండి, ప్రతినోటులోను కనిపించేది ఏమిటి ? బీహారులో ఇంత ఉన్నది, కేరళలో ఇంత ఉన్నది, మనకు ఇంతే ఉన్నది అని. ఇది సమంజసమైన రిపోర్టా అని అడుగుతున్నాను. ఓంకారు గారు చెప్పినట్లు ఈ లెక్కలను ఎప్పటికప్పుడు తమకు అనుకూలంగా ఉండేట్లు మార్చుకుంటున్నారు అని మనవిచేస్తున్నాను. ఇంకా వివరంగా ఫాక్ట్స్ అండ్ ఫిగర్సులోనికి వెడితే ఇంకా ఎక్కువ కేసులు రిపోర్టు అయి ఉంటాయని వాటిని ఇందులో చెప్పలేదని నేను ఆరోపిస్తున్నాను. During the year 1981, only 54.2 % of the cases were detected. వారే చెప్పినారు. డిటెక్షన్ ఎంత బాగున్నదో చూడండి--50 శాతం తగ్గిందంటే పోలీసు డిపార్టుమెంటు సమర్థవంతంగా ఉందని మేము అనుకోవాలా అని అడుగుతున్నాను. మిత్రులు కొంతమంది అంతా బాగా ఉందని అంటున్నారు. నా మిత్రులు జనార్దన రెడ్డి గారు మంత్రిగా ఉన్నారు. వారికి శాసన సభలో అన్యాయం జరుగుతుంటే మేము సమర్థించాము. గోవర్ధన రెడ్డి గారిపై లాఠీ ఛార్జి జరిగిందని ఆ రోజున అన్న నాడు మేము సమర్థించాము. ఈ రోజున టెలివిజన్ వస్తుంటే కుముద్ నాయక్ గారిపైన బాబుల్ రెడ్డి గారిపైన లాఠీ ఛార్జి జరిగిందని అంటే దెబ్బలు తగిలాయి, రక్తం కారుతున్నదంటే ఆయన ఎగతాళి చేస్తున్నారు. ఇక్కడ కూర్చున్న ఆయనకు ఏమో అర్థమై ఎట్లా తెలుసు. నలుగురు జిల్లా సూపరింటెండెంట్లపై ఆయన ఆరోపణలు చేయడం అందరికీ తెలుసు. వారికి ఇబ్బంది వచ్చినప్పుడే శాంతి భద్రతలు సంగతేమైనట్లా'

శ్రీ టి. అంజయ్య :— లాఠీ ఛార్జి జరగలేదు. ఆఫీసర్లు తెలుసుకుని చెబుతున్నారు. పబ్లిసిటీ కావాలంటే చెప్పండి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఆఫీసర్లు చెప్పే మాటలు వినే ఈ స్థితికి వచ్చారు. లాఠీ ఛార్జి జరిగింది. విచారణ జరిపించండి, ఐదు నిముషాల్లో రుజువు చేస్తాను.

Mr. Deputy Speaker:—They have presented a memorandum to me and I have also talked to the D. G. P., and they are looking into it.

Sri M. Venkaiah Naidu:—Sir, that is why I did not stress it further.

ఇది లాఠీ ఛార్జిల ప్రభుత్వం, లాఠీ ఛార్జిలు చేయడమనేది వారి బర్త్ రైట్. గౌరవ సభ్యురాలు కుముద్ నాయక్ గారు నాతో స్వయంగా చెప్పిన విషయం

నేను చెబుతున్నాను. వేరే వారు ఏ విధంగా కంక్లూజన్‌కు వస్తారు? Your department has failed in detecting the cases. బి. ఎస్. రామన్ గారిపై దాడి చేసిన వారిని పట్టుకున్నాం అంటే శాంతి భద్రతలు సరిగా ఉన్నట్లేనా? సిటీలో కమిషనరును ఫ్రీక్వెంట్‌గా ఎందుకు మారుస్తున్నారు? పవిత్రన్, పవిత్రన్‌ను కాని సల్దానా, సల్దానా కాదని పొన్నయ్య---ఎందుకు ఇంత తొందరలో తరచుగా ఫ్రీక్వెంట్‌గా కొద్ది కాలంలో మారుస్తారు? There is something wrong with it. Are these transfers made on political considerations because of some Treasury group, bringing pressure on you to bring Sri Ponnayya replacing Sri Saldana? మూడవది ఎందుకు కేసులు డిటెక్ట్ చేయడం లేదు. ప్రాపర్టీను తిరిగి అప్పగించడం లేదు, సంవత్సరాల తరబడి ఆలస్యం అవుతుంది. ఎందుకు ఈ పరిస్థితి వస్తున్నది? కారణాలు ఏమిటి? సమాజంలో సోషియో-పొలిటికల్ కారణాలు ఉన్నాయి. పోలీసుల దృక్పథంలో మార్పు వచ్చింది. ఎప్పటికప్పుడు రాజకీయ పెద్దలకు వారు గురి అవుతున్నారు. శాంతి భద్రతలు అంతా బాగా ఉందని మీరు సంతృప్తి పడే ఈ తరుణంలో ఒక విషయం చెబుతాను. ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ నియోజక వర్గం అయిన మెదక్‌లో చెరిమిడి గ్రామంలో శ్రీమతి పార్వతమ్మ అనే స్త్రీని వివస్త్రగా చేసి ఊరేగిస్తుంటే--- పుణ్యభూమి, పవిత్ర స్వామి భారత దేశంలో ఒక స్త్రీ ప్రధాన మంత్రిగా ఉన్న దేశంలో, ఆమె నియోజకవర్గంలో---ఒక స్త్రీని వివస్త్రగా చేసి మాన ప్రాణములకు రక్షణ లేని స్థితి కలిగిస్తే శాంతి భద్రతల పరిస్థితి బాగానే ఉంది, పబ్లిసిటీ కోసం చెబుతామని అంటారా? అందుకు బాధ్యులైన వారిపై చర్య తీసుకోవలసిన అవసరం లేదా? ఎవరు వారు--- సర్పంచ్, పట్వారీ, అక్కడ ప్రముఖులైన వ్యక్తులు. మీకు మిత్రులైన వారు ఏమి చేసినప్పటికి చర్య తీసుకోకుండా తాత్సారం చేస్తున్నారు. పేపర్లు ప్రచురిస్తే ఆ పేపర్లు మేము చదవము అంటారు. What for this publicity? When you do not believe in publicity why this publicity business and why this department is? Why lakhs of rupees are spent? Why some days back Rs. 2.00 lakhs were paid to Samachar Bharathi? Is it to influence them? పబ్లిసిటీ అందరికి కావాలి, అంజయ్య గారు మంచి చేసినా తెలియాలి, చెడ్డ చేసినా తెలియాలి. అంజయ్య గారైనా చెన్నారెడ్డి గారైనా వెంకయ్య నాయుడైనా సుబ్బారెడ్డి అయినా ఎవరయినా ప్రజలకు తెలియడానికి పత్రికలు సాధనాలు, రాజకీయ కారణాల వల్లనే పరిస్థితి ఇట్లా అవుతున్నది. ఒక ప్రక్క వత్తిడి, మరొక ప్రక్క పోలీసు డిపార్టుమెంటులో వచ్చిన తత్వం మార్పు. ఈ రెండూ ప్రధాన కారణాలు. ఎన్‌జిఓ నాయకుడు ఏదయినా చేస్తే నేషనల్ సెక్యూరిటీ చట్టం క్రింద అరెస్టు చేస్తారా? జగదీశ్ ఆయిల్ మిల్సు వాడు బ్లాకు మార్కెటు చేస్తే ఒదు నెలలుగా ఏమి చేయాలో పరిశీలన చేస్తూంటారా? నెల్లూరు జిల్లాలో సిపిఎంఎల్ నాయకుడు పంపి, కృష్ణారెడ్డిని అరెస్టు చేసారు. అంకయ్య గౌడును నేషనల్ సెక్యూరిటీ చట్టం క్రింద అరెస్టు చేసారు. మొన్ననే విడుదల చేసారు. ఎందుకు అరెస్టు చేసారు? ఎందుకు విడుదల చేసారు? అరెస్టు చేసిన

తరువాత మీ వద్దకు వచ్చి మీ మాట వింటే అప్పుడు విడుదల చేస్తారా ? నరేంద్ర పైన నేషనల్ సెక్యూరిటీ చట్టం క్రింద అరెస్టు చేస్తారా ? అదే విధంగా ఎంతో మంది బిజెపి కార్యకర్తలపై ఈ చట్టాన్ని ప్రయోగించి దుర్వినియోగం చేస్తున్నారు. నేషనల్ సెక్యూరిటీ చట్టాన్ని రాజకీయ కారణాల మూలంగా ఉపయోగించమని ప్రధాన మంత్రి నుంచి మీ వరకు వచనాలు చెబుతుంటే మేము ఇంకా నమ్మాలా అని అడుగుతున్నాను. అరుణకుమారి అనే ఆమెను గుంటూరులో బ్రోతెల్ నడిపేవారు మద్రాసు తీసుకుపోయినతరువాత అక్కడ సినిమాయాక్టరు జయలలిత సిస్టర్ విజయశ్రీ వద్ద పట్టుకుంటే అందుకు కారకుడైన సాయీబాబా అనే సబ్ ఇనస్పెక్టరుకు హైదరాబాదు నుంచి కేసు విత్‌డ్రా చేసుకోవాలని టెలిఫోనులు, సాయీ బాబా ఒప్పుకోకపోతే అతనను రిజ్యులర్ లైను నుంచి ఇన్వెస్టిగేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేసారు. వీరు ఇంటర్ ఫియర్ కారట, ఎఫిషియంట్ ఎడ్మినిస్ట్రేషన్ చేస్తారట. ఆ కేసు విత్‌డ్రా చేసారు. Now this Aruna Kumari"s ca·e has been withdrawn in a shameless manner ఎందుకు మీకు ఇంత ఇంటరెస్టు ప్రాస్టిట్యూషన్ ప్రోత్సహించే వారిపైన ? Is it not a fact ? దీనికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. పోలీసులపై రకరకాల వత్తిళ్ళు. నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి సోదరునిపై కాల్పులుజరిగితే జనార్ధన రెడ్డిగారి మనుష్యులు కారణమట. రెండు కేసుల్లో మంత్రులు ముద్దాయిలు. ఇక్కడ మంత్రులు. నెల్లూరు జిల్లా ప్రస్తుత పరిస్థితి ఏమిటంటే పోలీసు అధికారులు రెవెన్యూ మంత్రి మనుష్యులపైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి మనుష్యుల పైన ప్రాసిక్యూషన్స్ పెట్టినప్పటికి శాంతి భద్రతలు బాగున్నట్లే. దానికి మేము వంత పాడాలి మీ మిత్రులు చేస్తున్నట్లు. ప్రతి దానికి లోను మీరు రాజకీయాలు తీసుకు వస్తున్నారు. రాజకీయ కారణాల వల్ల కేసులు పెడుతున్నారు. రాజకీయ కారణాల వల్ల కేసులు విత్‌డ్రా చేస్తున్నారు. కేంద్ర మంత్రి పులి వెంకటరెడ్డి గారిపై దాడి చేసింది ఎవరు ? కాంగ్రేసు వారు కాదా. మాజీ మంత్రి ఒటుల్ రెడ్డి గారిపై దాడి చేసింది కాంగ్రేసు వారు కాదా? మీ పార్టీలో మంత్రులు, శాసన సభ్యులు ఒకరితో ఒకరు పోట్లాడుకుంటూ శాంతి భద్రతలు మీ చేతులలోనికి తీసుకుని పోలీసులపై రకరకాల వత్తిడు తెస్తుంటే ఇదేమి శాంతి భద్రత అంటున్నారు నెల్లూరు జిల్లాలో పోలీసు అధికారులు కొంతసేపు వాకాడు మాట వినాలి, మరి కొంతసేపు కోట మాట వినాలి. హైదరాబాదులో ఏ పోలీసు స్టేషనులో గూండాను పట్టుకున్నా మంత్రుల నుంచి ఫోను వస్తుంది వదిలిపెట్టాలని. పోలీసు అధికారి ఏమి చేస్తాడు ? వినకపోతే మంచి ప్లేస్‌లో ఉండడు. మార్చి ఏ కార్పొరేషనుకో వేస్తారు. విజయవాడలో నాదెండ్ల భాస్కరరావు గారి ముఠా కోనేటి రంగారావు గారి ముఠాలు కొట్లాడుకోడంలో కలెక్టరు సె. 144 విధించవలసిన పరిస్థితి వచ్చింది. కంకిపాడులో అటువంటి పరిస్థితి ఏర్పడలేదా అని అడుగుతున్నాను. ఎవరు దీనికి కారకులు ? you are the people; who are creating Law and Order situation in the State and again you are accusing for it. మీకు ఇబ్బంది వస్తే పోలీసు అధికారులు తప్పు చేసినట్లు. మీ పార్టీ ఇ

బాగుండి మిగతా వారిని చితకకొడితే శాంతి భద్రతలు బాగున్నట్లు. యతిరాజా రావు గారు మాట్లాడుతూ నారాయణరావు గారికి కాంప్లిమెంట్ ఇచ్చారు నిజమో కాదో కాని, ఆయన నక్సలైట్లపై బాగా యాక్షన్ తీసుకున్నారు కనుక డైరెక్టర్ జనరలుగా చేసారట. ఒక పార్టీపై చర్య తీసుకుంటే డైరెక్టరు జనరలు చేస్తారా ? I do not think Mr. Narayana Rao was made Director General on that basis. మీ మనస్సులలోని అభిప్రాయాలను అప్పుడప్పుడు ఈ విధంగా యాదృచ్ఛికంగా చెప్పేస్తున్నారని మనవి చేస్తున్నాను హైదరాబాదులో స్థలాలు ఆక్రమించే గలాటా అందరికీ తెలిసినదే కదా.

ఇబ్రహీంఖాన్ మీద ఏమి చర్య తీసుకొన్నారు? ఆయన స్థలాలను ఆక్రమించుకోనడం మానివేశారా? ఇబ్రహీంఖానుకు క్యాబినెట్ ప్రోత్సాహం వుంది. అని ఈసభలో చెబితే యిప్పటివరకు ఆయనమీద ఏమీ చర్య తీసుకొనలేదు. ఈ ప్రభుత్వాన్ని గుప్పెట్లో పెట్టుకొని గడగడలాడించే శక్తి వుంది కొత్తదాసుకు. ఏమి చేశారు? ఫైనాన్స్ మినిష్టరు ప్రభాకరరెడ్డితో సంబంధం వుందని, మంత్రులతో లింక్ చేస్తూంటే ఏమి చేస్తున్నారు? ఎంక్వయిరీ వేశామన్నారు. పవిత్రన్‌గారి మీద ఎంక్వయిరీ వేశామన్నారు. What has happened to the Enquiry and why have you not placed before the House? Why have you taken the House into Confidence? What action you have taken on thate. ప్రతి ఒక్కదానికి రాజకీయాలు కారణము. పోలీసులలో రోజురోజుకు నిస్పృహ పెరుగుతున్నది కాని అంతా బాగానే వుంటున్నారు. తిరుపతి దేవస్థానం అధికారులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్‌గారి మాటను తలబగ్గి లోపలకు వెళ్ళారు. పోలీసు అధికారులు చెప్పిన మాటను సాగవించకపోతే ఏమి జరిగింది? పోలీసులు దాడి జరిపితే ఒక కానిస్టేబుల్ చనిపోయాడు. ఈ రాష్ట్రములో పోలీసు వ్యవస్థ ఇట్లా వుంటే వారు ప్రజలలో విశ్వాసము ఎట్లా కల్పించగలరు? పోలీసుల కోర్కెలకు మా మద్దతు వుంటుంది. పోలీసులు తప్పు చేస్తే చర్య తీసుకోండి. వారి న్యాయమైన కోర్కెలను పరిశీలించకుండా ఉన్నత స్థానాలలోని అధికారులను పెంచుతూ పోతే ఆందోళన చేయక ఏమీ చేసారు అనేది ఆలోచించాలని కోరుతున్నాను. అనంతపురంలో సినిమా హాలు దగ్గర టికెట్స్ దొరకలేదని పోలీసువారు ఫైరింగు జరిపారు. అనంతపురంలో చనిపోయారు. అదిలాబాదులో జరిపారు. ప్రజలు చనిపోతున్నారు, పోలీసు స్టేషన్స్‌లో లాకప్‌లో ఎంతోమంది చెన్నారెడ్డిగారి హయాంమునుంచి అంజయ్యగారి హయాము వరకు పోలీసు స్టేషన్స్‌లో ఎంతమంది చనిపోయారు? కావ్వూరులో ఎ. కృష్ణారెడ్డి అనే అతను దొంగతనం చేశారని పోలీసు స్టేషనులో పెట్టి కొట్టారు, తరువాత హాస్పిటల్‌లో చేర్పించారు. తరువాత పోలీసు స్టేషనులో చనిపోయాడు. It is a fact. It has come in papers also. "Zamin Rytu" have published all those items. మేము, ఈనాడు, ఆంధ్రప్రభ అంటే అర్థము కాదు. జమీన్ రైతు వ్రాస్తే వారి పార్టీ ఎం.ఎల్.సి. వ్రాస్తే ఏమి చర్య తీసుకొన్నారు? హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరపకుండా కొనసాగిస్తున్నారు. సింహపురి ఎడిటర్ భార్యను ఒక సబ్ ఇనస్పెక్టరు మానభంగం చేస్తే

వారిని అరెస్టు చేస్తే ఆయన పోలీసు స్టేషను నుంచి తప్పించుకొన్నారు. ఎంత విచిత్రము. Whose orders who are obeying? అన్ని రంగాలలో పూర్తిగమైన విఫలత చెందినది. అధికారులను మారిస్తే పోలీసు వ్యవస్థలో సంస్కరణలు తేసుకు రాలేరు. ఎ.సి.పి. డి.సి.పి.ల కలెక్షన్ను గురించి విచారించండి, సస్పెండు చేయబడిన ఎ.సి.పి. హోటల్ సరోవర్‌లో రూమ్స్ అడుకొని నాటకమాడుతూ వుంటే సమాచారం వారి దగ్గర లేదా? అమ్మాయిలకోసం అబ్బాయిలు. అబ్బాయిల కోసం అమ్మాయిలు తిరుగుతూ వుంటే రెయిడ్ చేశారట. ఇటువంటి వార్తలు యిస్తూ ప్రజలలో ఒకరకమైన భావాన్ని కల్పిస్తూ మిగతావారిమీద అపవాదు వేయడం న్యాయం కాదు. దోపిడీలు, దొంగతనాలు ఎక్కువైనాయి దొంగతనాలు చేస్తే లాభం వుండడం లేదని, అసలు మొత్తాలు కొట్టుకొందామని దోపిడీలు చేయడానికి తయారైనారు. డెకాయిటీస్ పెరిగాయి అన్నారు. క్రిమినల్ డెకాయిటీస్ మీద చర్య తీసుకోకపోవడం వల్ల నేరాలు పెరుగుతున్నాయి. హైదరాబాదులో ప్రతిరోజూ day after day and every day at Banjara Hills and in Punjagutta, it is tuking place. You are having an efficient D.G.P. in Crime Branch. Yau can get it petected. ఎందుకు పెరిగిందనేదానికి ఎక్స్‌ప్లనేషన్ ఏమిటి? What is your explanation to offer? కమ్యూనల్ రైట్స్‌వల్ల విపరీతముగా పెరిగిందట. వారి పార్టీ అంతః కలహాల వల్ల పెరిగింది. మునిసిపల్ ఎలక్షన్స్‌లో గెలువలేరని......

(Interruptions)

శ్రీ టి. అంజయ్య :— వారు, ఒవైసీగారు యిస్తే ఎలక్షన్స్ పెడతాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఇప్పుడే సైన్ చేసి యిస్తాము. Now and here we will resign.

(Interruptions)

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ముఖ్యమంత్రిగారికి పౌరుషము వచ్చి నిజముగా బయటకు వచ్చినందుకు మేము వ్రాతపూర్వకముగా వ్రాసి యిస్తాము. ఎన్నికలను పెట్టమనండి. ప్రజలు గుణపాఠం చెబుతారనే విశ్వాసము వుంది. పోలీసు డిపార్టుమెంటును ఓవర్ హాల్ చేయాలి. వారిని ఆదర్శముగా వుండాలని చెప్పండి. పోలీసు అధికారుల ప్రవర్తన పైన విజిలెన్స్ రిపోర్టులను తెప్పించుకొని పరిశీలిస్తే పొజిషన్ ఈజీ అవుతుంది. వారికి మెజారిటీ వుందని, మేము ముగ్గురమే కదా అని అనుకొని కురు సభలో దుశ్శాసనుడు ద్రౌపదియొక్క వస్త్రాపహరణ సమయములో కౌరవులు నవ్వినట్లుగా కాంగ్రెసువారు నవ్వినంత మాత్రమున ప్రజలు కాంగ్రెసువారికి బుద్ధి చెప్పరని అనుకోవద్దు. They have you a lesson in 1977. They will teach you a lesson again.

Sri E. Ayyapu Reddy;— Sir, this is quite unparliamentary. He can't go on saying what he likes, as if he is a paragon by virtue and others like Kauravas. There must be some limit for it. What he said may kindly be expunged.

(Interruptions)

శ్రీ గౌతు లచ్చన్న:— అధ్యక్షా, నాకు రెండు నిముషాలు టైము ఇవ్వండి. తరువాత నాకు అవకాశం యిస్తామన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మీ పార్టీ తరఫున జనార్ధనరెడ్డిగారు మాట్లాడినారు. అప్పుడే లచ్చనగారు మాట్లాడివుంటే బాగుండేది.

శ్రీ గౌతు లచ్చన్న:— నాకు అవకాశం యిస్తామన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— క్లారిఫికేషన్స్ అడగవచ్చు. వెంకయ్య నాయుడుగారి స్పీచ్ వైండంగ్ అనుకొన్నాము. మీకు అవకాశం యిస్తామని చెప్పినది డిస్‌ప్యూట్ చేయడం లేదు

శ్రీ జి. లచ్చన్న:— అధ్యక్షా, నన్ను ఆఖరుకు పిలుస్తానని, మిమ్ములను పిలిస్తే మరొకరిని పిలువవలసి వస్తుందనేది......

2-10 p.m. మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఉద్దేశపూర్వకంగా చేయడం కాదు.

శ్రీ జి. లచ్చన్న:— లాస్టుకు పిలుస్తానని చెప్పి పిలువనందుకు మీ సాంప్రదాయంపట్ల అసంతృప్తిని తెలియపరుస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ జి. లచ్చన్న సభ నుండి వాకౌట్ సిచరి)

శ్రీ పి. జనార్ధనరెడ్డి.— మా నాయకులకు రెండు నిమిషాలు మాట్లాడడానికి టైము యివ్వనందుకు నిరసనగా నేను వాకౌటు చేస్తున్నాను.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి సభ నుండి వాకౌట్ చేసిరి).

శ్రీ టి. అంజయ్య:— అధ్యక్షా, ఇప్పుడు చాలా మంది సభ్యులు మాట్లాడారు. లా అండ్ ఆర్డరు డిస్కషన్ మీద కొత్త విషయాలు మాట్లాడుతారనుకున్నాను. కాని అధికారములో వున్నవారిని క్రిటిసైజ్ చేయడానికే మాట్లాడారు. వాస్తవంగా యిండస్ట్రియల్ పీస్ గాని విద్యార్థులలో ప్రశాంత వాతావరణంగాని రైతులలో ప్రశాంత వాతావరణంగాని చూచినప్పుడు ఏ స్టేటులో కూడ యింత మంచి వాతావరణం లేదు. పంచాయతి ఎలక్షన్సు జరుపుకున్నాము. మంచి వాతావరణం చూచినప్పుడు మునిసిపల్ ఎన్నికలు జరిపించాము. చాలా మంది అన్నారు. పేపర్లో చూశాను, జయపాల్ రెడ్డిగారు అన్నారు ధైర్యం వుంటే చేయుమని జ్ఞానం, అజ్ఞానం అని ఏదో అన్నారు. నేను ట్రేడ్ యూనియన్ నాయకుడిని. రైతు కుటుంబములో పుట్టినప్పటికి నేను ముఖ్యమంత్రి అయిన తరువాత ఎలాగైనా ఎలక్షన్సు జరిపించాలనున్నానుకు. నా జీవితమంతా ట్రేడ్ యూనియన్‌లో గెలిచాను, ఓడాను. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత ట్రేడ్ యూనియన్‌లో తగాదాలు వస్తే సీక్రెట్ బేలట్ పెట్టించాను. చిన్నప్పటినుండి ఎలక్షన్సు తెలుసు, ప్రజలు ఎన్నుకున్నవారే నాయకులు కావాలి. ఎలక్షన్సు జరిగిన తరువాత కాని సీక్వెన్సెస్ వుంటాయి, యిప్పుడు ఏమీ గొడవలు రాలేదు. ఓంకార్ గారు మాట్లాడారు. ఏమి మాట్లా

డారు? పోలీసులతో ఫ్రెండ్‌షిప్ కావాలన్నారు. యిదివరలో పోలీసులను తిడుతూ వచ్చారు. ఇప్పుడు పోలీసుల మీద జులుం వద్దు అన్నారు. వారికి అన్యాయం జరుగుతుందంటే మేము వారి డిమాండ్సు వినడం లేదా? పోలీసు వారి డిమాండ్సు అన్నీ ఒప్పుకున్నాము, అమలు చేశాము, రిస్క్ ఎలౌన్స్ ఇచ్చాం. పోలీసు వారికి కూడా తెలుసు. వారి డిమాండ్సు గురించి ఒక సబ్‌కమిటీని వేశాను. అంజయ్యగారు ఏమి చేశారనేది వారికి తెలుసు. అది కాదు, దీని వెనుకాల నాటకం వుంది. ఈ ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే దొంగలు వున్నారు. పోలీసులను రెచ్చగొట్టాలని చూస్తున్నారు పోలీసుల్లో ఒక విధమైనటువంటి స్ట్రయిక్ చేయాలనే ఆలోచన వచ్చి ట్రేడ్ యూనియన్స్‌లాగా స్లోగన్స్ పెడితే రాజ్యం నడవదు. చాల మంది పోలీసువాడు ప్రాణాలు త్యాగాలు చేసి లా అండ్ ఆర్డరు మేంటేన్ చేశారు. దానికి వారికి ట్రిబ్యూట్స్ చెప్పాను. కాని మేము చెప్పింది వినాలి లేకపోతే సమ్మెలు చేస్తామంటే ఏ ప్రభుత్వాలూ సహించవు. బెంగాల్‌లోగాని కేరళలో గాని పోలీసులకు సమ్మెలు చేసే అధికారం యిస్తే ప్రభుత్వాలు ఏమి వుంటాయి. అందుచేత వారు అవుట్ ఆఫ్ లిమిట్స్‌కు పోయినప్పుడు వారిమీద చర్య తీసుకో వలసి వస్తుంది. లా అండ్ ఆర్డరుమేంటేన్ చేయవలసిన వారు సమ్మెలకు దిగితే సామాన్య ప్రజలకు రక్షణ ఎవరు యివ్వాలి? వారు యూనియన్స్ పెట్టుకొని, ఎసోసియేషన్సు పెట్టుకొని ఏమి చేసుకున్నా డి.జి.పి. గారికి చెప్పాను—ప్రతి మూడు నెలలకు ఒకసారి పిలిచి వారితో మాట్లాడమని. ఎన్. జి. జి. ఓ.ల సమస్యలు వచ్చినప్పుడు ఛీఫ్ సెక్రిటరీకి చెప్పాను. నాలుగు నెలలకు ఒకసారి వారిని పిలిపించి మాట్లాడుతానని గవర్నమెంటు సర్వీసులో వున్నవారు తమ డిమాండ్సు కొరకు సాప్రెషన్సు పెట్టి పోవలసిన అవసరం లేదు. వారిని పిలిచి మాట్లాడుతాను, అదే విధంగా స్టాండింగ్ యిన్‌స్ట్రక్షన్సు యివ్వడం జరిగింది. డిమాండుల గురించి కాదు. ఇప్పుడు లా అండ్ ఆర్డర్ బాగా మైంటేన్ చేసుకుంటూ పోతున్నారు గాబట్టి ఏమైనా యీ ప్రభుత్వాన్ని బదనాం చేయాలని, ప్రజలలో అన్‌రెస్ట్ తీసుకురావాలని ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. కమ్యూనల్ ట్రబుల్స్ గురించి ఒవాసీగారు చెప్పారు. మూడు సంవత్సరాల నుండి హైదరాబాదు సిటీలో — నిజాం ప్రభుత్వం వున్నప్పుడు కూడ అలాంటి దౌర్జన్యాలు జరుగ లేదు — హిందూముస్లింల కొట్లాటలు జరుగుతున్నాయి. అలాంటప్పుడు సామాన్య ప్రజలు రాత్రిపూట బయటకు వెళ్ళాలంటే ఎట్లా? హిందూ చస్తే ముస్లిం చావాలని, ముస్లిం చస్తే హిందూ చావాలని కుట్ర దీని వెనకాలవుంది, కాన్స్పిరసీ నడుస్తావుంది. వా స్పీచెస్‌ను బ్యాన్ చేస్తామన్నారని ఒవాసీగారు అన్నారు. ప్రభుత్వం మీద విమర్శ చేస్తే పర్వాలేదు, కాని 24 గంటలు హిందూ ముస్లింలు అని మాట్లాడితే ఎట్లా?

( ఇంటరప్షన్స్ ) شری باقر آغا :— یہ غلط الزام ہے ۔

شری امان اللہ خان :— میں چیلنج کرتا ہوں ۔

شری سلطان صلاح الدین اویسی :— ہماری تقریروں کا ریکارڈ ایس۔بی میں موجود ہے ۔ اس کے برخلاف آپ روزآنہ ایسی تقریریں کرتے ہیں ۔ محبوب نگر

میں آپ کی تقریر سے فساد ہوا یلاربدی اور میدک میں بھی آپ کی تقریروں سے فسادات ہوئے -

శ్రీ టి. అంజయ్య:— నేను వున్నన్ని రోజులు కమ్యూనల్ గాని రీజనల్ గాని క్యాస్టిజం గాని టాలరేట్ చేయను. నేను వూరుకునేవాడిని కాదు. మత కలహాల, కాస్ట్ ఫీలింగ్స్ రీజినల్ ఫీలింగ్స్ వస్తే రాష్ట్రం డెవలప్ కాదు. అందుకని చెబుతున్నాను. 24 గంటలు యీ విషయాలే ఆలోచిస్తే ముఖ్య మంత్రి అయినవారు ప్రజా సౌకర్యాల గురించి ఏమి ఆమలు చేయగలరు? వ్యక్తిగతంగా ఓవైసీగారి మీద గాని మజ్లిస్ మీదగాని నాకేమీ లేదు. వారు నమాజు చేసుకొడానికి మజీద్‌కు వెళ్ళవచ్చు. హిందువులు పూజలు పునస్కారాలు చేసుకోనడానికి మందిరాలకు వెళ్ళవచ్చు. నాకు భగవంతుని మీద నమ్మకం వుంది. కాని రిలీజియస్‌గా యింటర్‌ఫియర్ కావద్దు. రాజకీయాల్లోకి మతం తీసుకువస్తే మంచిది కాదు. ముస్లిమ్స్ కాని హిందువులు కాని రాత్రిపూట తిరిగే పరిస్థితి లేదు. అది ముస్లిమ్స్ ఎక్కువగా నివసించే ప్రాంతం.

(మజ్లిస్ సభ్యుల ఇంటర్రప్షన్స్)

అయితే రాత్రిపూట హిందువు పోజాలడు. హిందువులు ఎక్కువగా నివశించే ప్రాంతం అయితే ముస్లిం పోజాలడు. ఈ భయం ఎన్ని రోజులు ఉంటుంది? దీని వెనకాల ఎవరు ఉన్నారు? ఎందుకు చేయిస్తున్నారు? నేను ఆ విషయాలన్నింటిలోకి పోవడం లేదు. ఇది అంతా మేము చేయడం లేదు. కాంగ్రెస్‌వారు చేస్తున్నారని శ్రీ ఒవైసీగారు అంటున్నారు. ఇదివరకు కాంగ్రెస్‌ను గురించి, ఈ సెక్యులరిజం పరిపాలనను గురించి వారు ఎన్ని మంచి మాటలు మాట్లాడారో అందరికీ తెలుసు. నేను కొంతమంది ఆఫీసర్ల్సుకు షెల్టరు కలుగచేస్తున్నానని చెప్పారు. 3 సంవత్సరాలు ఒకే చోట ఉన్నవారిని ట్రాన్స్‌ఫర్ చేస్తే ట్రాన్స్‌ఫర్ చేయవద్దని వారు బెదిరించారు. ఈ ఆఫీసరు ఉండాలి, ఈ ఆఫీసరు ఉండకూడదని మీరు ఎందుకు చెప్పాలి? ఏ ఆఫీసరును అయినా ట్రాన్స్‌ఫర్ చేసినా, చేయకపోయినా మీకా విషయం ఎందుకు అని అడుగుతున్నాను? ఫలానాచోట ఫలానా ఆఫీసరును పెట్టాలని అంటారు. ఆ ఆఫీసరులను ట్రాన్స్‌ఫర్ చేసిన తరువాత సిటీలో ప్రశాంతమైన వాతావరణం ఉంది. కమ్యూనల్ ఫీలింగ్సుతో వార్తలు పబ్లిష్ అయితే స్టెబరవ్ యాక్షను తీసుకున్నాము. ఆ విధంగా యాక్షను తీసుకోనడంవల్ల ఈనాడు ప్రశాంతమైన వాతావరణం ఉంది. కరీంనగర్, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్‌లలో ఉన్నటువంటి పరిస్థితులు మీకు తెలుసు. నక్సలైట్ మువ్‌మెంటు అంటున్నారు. ఇది ఏమి మువ్‌మెంటు? శ్రీ రాజేశ్వర రావుగారు చెప్పినట్లు ఈ మువ్‌మెంటు వెంట పెద్ద పెద్ద భూస్వాములు ఉన్నారు. దీనిని వారు చేయిస్తున్నారు.

వారిని అరెస్టుచేసి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని ప్రయత్నం చేస్తున్నాము. కరీంనగర్‌లోని పరిస్థితుల గురించి శ్రీ రాజేశ్వరరావుగారితో మాట్లాడాను. కరీంనగర్‌లో కొంతమంది వ్యక్తులు ఉద్రేకపరచాలని చూస్తున్నారు. కొందరలో దానిని కంట్రోలు చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. పోలీసువారు దౌర్జన్యాలు చేస్తున్నారని గౌరవసభ్యులు చెప్పారు. అధికంగా దౌర్జన్యంచేసిన పోలీసు వారిని సస్పెండుచేస్తున్నాము, తగిన నిర్ణయాలు తీసుకొంటున్నాము. కొన్నిసందర్భాలలో వార్నింగ్స్ యిస్తున్నాము. అవసరమైతే డిస్మిస్ కూడా చేస్తున్నాము. ఎవరైనాసరే వారి విధులను సక్రమంగా నిర్వహించకపోతే వారు ఆ పదవిలో వుండకూడదు. నేను డిస్ట్రిక్టు ఆఫీసర్ల కమిటీలో చెప్పాను. మీకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించకపోతే మీరు పదవిలో ఉండరు అని చెప్పాను. పనిచేయకుండా ప్రజలను పోషకులుగా వారి యిష్టం వచ్చినట్లు చేస్తే వారికి తగినవిధంగా పనిష్‌మెంటు ఇస్తాము. మంచి ఆఫీసర్లను అన్ని విధాలా ఎంకరేజి చేయాలని ఉంది, ఎంకరేజి చేస్తున్నాను. ఆఫీసర్లు లేకుండా ఏ ప్రభుత్వము పనిచేయజాలదు. వారిచేత ప్రభుత్వం నడిపించాలి. ఆఫీసర్లలో మంచి వారు ఉన్నారు, చెడ్డవారు ఉన్నారు. జిల్లాలోని పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు వైర్‌లెస్ మెసేజ్ ద్వారా తెలుసుకొంటున్నాము. పరిస్థితులు కంట్రోలు కాలేదని ఏ పోలీసు అధికారి చెప్పలేదు. వారు కంట్రోలు చేసుకుంటూ వచ్చారు. ఈ సందర్భంలో వారికి నా అభినందనలు తెలుపుకున్నాను. ఒక ఆఫీసరును ట్రాన్స్‌ఫర్ చేస్తే వారు రాజకీయ నాయకుల దగ్గరకు పోయి అక్కడినుంచి ప్రెషర్ తీసుకొని రావాలని చూస్తున్నారు. నేను అటువంటివేమీ లెక్కచేయను. ఈనాడు గూండాలు చాలామంది ఉన్నారు. వారిని పట్టుకొంటున్నాము. ఒక్కొక్క గుండా రిపోర్టు చూస్తే ఎంతోమందిని హింసించారని ఉంటున్నది. వర్కింగు క్లాసు వారిమీద, రైతులమీద, విద్యార్థులమీద—ఎవరిమీదనైనా పోలీసువారు దౌర్జన్యం చేస్తే మేము వెంటనే చర్య తీసుకొంటున్నాము. ఎక్కడైనా హరిజనులమీద దౌర్జన్యం జరిగితే అక్కడ జుడిషియల్ ఎంక్వయిరీ పెట్టాము. ఇప్పటికి 3, 4 చోట్ల పెట్టాము. ఇప్పుడు ట్విన్ సిటీస్‌లో దౌర్జన్యాలు తగ్గాయి. మేము లోపాలు లేవని చెప్పడం లేదు, లోపాలు ఉన్నాయి. నేను ముఖ్యమంత్రి అయిన తరవాత అన్ని విధాలా కంట్రోలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అయితే దీనికి కొంత టైము పడుతుంది. 5, 6 మాసాలనుంచి ఎలక్షన్సులో ఉన్నాము. ఇప్పటి పరిస్థితిని కన్‌సాలిడేట్ చేసి ఇంకా ప్రశాంత వాతావరణం కలుగజేయవలసి ఉంది. సిటీలో విచిత్రమైన కథలు ఉన్నాయి. ప్రజలలో అన్‌రెస్టు తీసుకొని వచ్చి ఈ ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. ఈ ప్రభుత్వానికి శక్తి లేదు అని అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొంతమంది ఎన్నో లక్షలు ఖర్చుపెట్టి స్ట్రయికులు చేయించాలని ప్రయత్నం చేసారు. నేను దానికి భయపడడం లేదు. అందులో ఎవరు ఉన్నా, ఎంత పెద్ద వ్యక్తులు ఉన్నా మేము చూసుకుంటాము.

శ్రీ సి. జంగారెడ్డి :— వారు ఎవరో చెప్పండి, వారి పేర్లు చెప్పండి. ఇప్పుడు ఏదో మంత్రులు కొట్లాడుతున్నారు అంటున్నారు. వాళ్లకు పని ఏమీ

లేదు. వెంకయ్యనాయుడుగారు మాట్లాడుతున్నప్పుడు స్పీచ్ గంభీరముగా ఉంటుంది. రామారావుగారు కూడా మంచిగా మాట్లాడుతాడు. మున్సిపల్ ఎలక్షన్సుగురించి మేము భయపడుతున్నాము అన్నారు. ఎందుకు భయపడతాము. 69 మున్సిపల్ ఎలక్షన్సు పెట్టాము. విజయవాడ, విశాఖపట్టణం ఎలక్షన్సు పెట్టాము. అక్కడ కూడా ఎలక్షన్సు కావాలనే నా ఉద్దేశం. ఇక్కడ ఎలక్షన్సు జరిపినప్పుడు మేము గెలుస్తామా లేదా అనేది కాదు. ఇది పెద్ద పార్టీ బేసిస్‌గ కూడా తీసుకోము. సివిక్ ఎమినిటీస్ విషయంలో కూడా పార్టీ బేసిస్ పెట్టుకుంటే ఏమి ఉంటుంది.

2-30 p. m. శ్రీ అమాన్ ఉల్లాఖాన్ :— సిటీ ఎలక్షన్సు జరపండి.

శ్రీ టి. అంజయ్య:—ఇక్కడ ఎవరూ కూడా శాశ్వతం లేదు. ఇక్కడ నేను కూర్చున్నాను. నేనే ముఖ్యమంత్రిగా ఉండిపోతానని నేను అనడంలేదు. ఇది పదవి కోసం కాదు. ఉన్నన్ని రోజులు ముఖ్యమంత్రి అయిన తరువాత వారు తీసుకున్న నిర్ణయాలు ఏ విధంగా ఉన్నాయి అనేది ఉంది. ప్రజలు ఏ విధంగా అనుకుంటున్నారు అనేది చూడాలి. అంతా మాకు ఫ్రెండ్సు ఒవాసీగారిని వారిని జైలులో పెట్టడం మాకుసంతోషంకాదు. మరి సిట్యుయేషన్ అట్లావస్తే ఏమిచేయాలి. వారు చేసినదానికి వారు మన ఫ్రెండ్సే అయినా అక్కడ ప్రజల ప్రాణాలు పోతున్నప్పుడు మేము స్ట్రాంగ్ ఏక్షను తీసుకోవలసి వస్తుంది. కమ్యూనలిజమ్ లెపర్సీ అన్నారు. నిజమే, దానిని ఎంత దూరముగా పెడితే అంత మంచిగా ఉంటుంది. దానికి బాగా ట్రీట్‌మెంటు చేస్తేనే ఈ దేశం బాగు పడుతుంది. దేశం లోపల మంచి వాతావరణం ఉంటుంది. వారిని అనాలనికాదు. బ్రహ్మానందరెడ్డిగారు ఉన్నప్పుడు కూడా వారు అరెస్టు అయ్యారు. కాని వారు అన్నప్పుడు నేను మాటకు మాట అప్పుడే అనడం బాగుండదనిఊరుకున్నాను. చెప్పల్ బజారు ఇన్‌సిడెంటులో వారుకూడా అరెస్టు అయ్యారు. వారు అప్పుడు ఒక మాట అన్నారు. అరెస్టు చేసినప్పుడు సిట్యుయేషన్ కంట్రోలు అయింది హెల్తు ఇంప్రూవ్ అయింది. అన్నారు. అట్లా ఉంటుంది. పాతబస్తి డెవలప్ కావాలి అన్నారు ఒవాసి గారు. వారు ఎన్నో సంవత్సరాలనుంచి ప్రయత్నం చేసినా లేనిది నేను ముఖ్యమంత్రి అయినప్పుడు కులీ కుతుబ్‌షా డెవలప్‌మెంటుబోర్డు అని ఓల్డుసిటీకి బోర్డు పెట్టాను. ఓల్డు సిటీని బాగా డెవలప్ చేయాలనే నా ఉద్దేశం.

శ్రీ అమానుల్లఖాన్ :—బడ్జెట్ లేదు.

శ్రీ టి. అంజయ్య — పిల్లవాడు పుట్టిన తరువాత ఇక అన్నీ వస్తాయి. ఫైనాన్షియల్ కార్పొరేషను గురించి వారు చెప్పారు. మైనారిటీస్ గురించి ఫైనాన్సియల్ కార్పొరేషను ఒకటి వేస్తాము అని చెప్పాము. వారు ఎప్పుడైతే ఏయేఎమినిటీస్ కోరారో అవి అన్ని అప్పటికప్పుడు ఒప్పుకున్నాము. మైనారిటీస్‌ల ప్రజల సమస్యల గురించి నేను ఎన్నడూ నో అనలేదు. వారు ఎన్ని సౌకర్యాలు అడిగినా నేను కాదు అని అనలేదు. ఎందుకంటే వారు అడిగేది ఏమిటి ? మనమే చేయాలి. బడ్జెట్ లోపల చూస్తాము అన్నాను. కాని అప్పుడప్పుడు నాయకత్వం

గురించి వారు కొన్ని మాటాడుతూ ఉంటారు. దే చౌకి దగ్గర ఒక బ్రహ్మాండమైన జులూస్ తీసారు. మీరు రావాలి అని కోరారు. పోయాను. అక్కడ మాట్లాడితే ప్రజలు రెచ్చిపోతారు అని ఊరుకున్నాను. ఎందుకంటే లా అండ్ ఆర్డరు కంట్రోలు చేయడం కష్టమవుతుంది. మోహరమ్‌గాని, బక్రీద్ గాని వస్తే అందరికి ఏ ఫెసిలిటీస్ ఇచ్చామో వారికి కూడా అని ఇచ్చాము. అన్నీ ఇస్తామని చెప్పాము. అయితే వారు ఏదో మనస్సులో పెట్టుకొని మాట్లాడుతూ ఉంటారు. మొన్న నేషనల్ ఇంటిగ్రేషన్ మీటింగు పెట్టాము అన్నారు. సంతోషం. అటువంటివి ఎన్ని మీటింగులు పెట్టినా ప్రభుత్వం వారికి పర్మిషన్ ఇస్తుంది. పర్మిషన్ తీసుకోకున్నా కూడా పోలీసు వారికి చెబుతాము. ఇవ్వమని. కాని వాటిలోపల పొలిటికల్ స్పీచెస్ చేస్తే అవి బందు చేస్తాము. పూజలు అవి చేయాలి గాని అక్కడ పొలిటికల్ స్పీచెస్ చేస్తే బాగుండదు.

Sri S. Jaipal Reddy :—Sir we agreed that in our discussion on the law and order situation we would avoid raferences to the communal situation. I am afraid, the Chief Minister himself is guilty of violating this convention. I think, he should better refrain from it. Let him refer to law and order situation.

Mr. Deputy Speaker :— Your suggestion is good.

శ్రీ టి అంజయ్య :—వారు చెప్పేది చెప్పినారు. కొంతమంది బాంబ్స్, పిస్టోల్స్ దాచిపెట్టుకొని ఉన్నారు. అవన్నీ రెయిడ్ చేసినప్పుడు బయటకు వచ్చినాయి. హిందువులు కాని ముస్లిం కాని ఒకరికొకరు భయంతో యివన్నీ జమ చేసుకున్నారు. అయితే ప్రభుత్వం యేమన్నదంటే అవన్నీ సరెండర్ చేయమన్నది. మన నరసింహారెడ్డిగారేమన్నారంటే అవి ఉంటేనే వారికి ప్రొటెక్షన్ ఉంటుందన్నారు. అది కాదు. ఈ ప్రభుత్వం యెవరయినా కాని అన్‌లాఫుల్ వెపన్స్ పెట్టుకుంటే తప్పకుండా రెయిడ్ చేసి అవన్నీ తీసుకుంటాము. పోలీసు ఆఫీసర్ మంచి పనులు చేస్తే వారిని ఎంకరేజ్ చేస్తాము. యతిరాజారావు మాట్లాడినప్పుడు వారన్నది ఒకటి నిజం. పోలీసు వారిని డీమూరలైజ్ చేయాలనే ఉద్దేశ్యం లేదు. అది మంచి పద్ధతి కాదు. పోలీసులు తప్పులు చేస్తూ ఉంటే మేము కామ్‌గా ఉండలేము. వారు కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పినారు. కొంతమంది పోలీసు వారు చాలామంది బాగా పని చేస్తున్నారని వారికి కూడా తెలుసు. అయితే దీనికి పోలీసు వారి సహకారం ఉండాలి. గూండాయిజం, ప్రాణాలు తీయడం దీని నుంచి ప్రజలను రక్షించడానికి యిప్పటికి మీ సహకారం ఉండాలని కోరుతున్నాను. ఈ ఆంధ్రప్రదేశ్ వచ్చిన తర్వాత యీ కష్ట పరిస్థితులలోపల మనము డెవలప్‌మెంట్ చేసుకొని ముందుకు పోవాలనీ, మొన్న జరిగిన జిల్లాపరిషత్తు, సమితి యెలక్షన్‌లలో ప్రజలకు ఉన్న కోరికలను పూర్తి చేయాలని అందుకు మీ సహకారం కావాలని అడుగుతున్నాను. ఇంక వేరే విషయాలలోనికి వెళ్ళకుండా తమరు యీ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:— నాకు మూడు విషయాలకు క్లారిఫికేషను కావాలి. ఒకటి సమ్మె చేస్తున్నటువంటి పోలీసు ఎన్. జి. ఓ. ల విషయం యేమిటి ? వారిని జైలు నుంచి విడుదల చేసి వారి మీద తీసుకున్నటువంటి డిస్మిసల్, సస్పెన్షన్ రద్దు చేసి వారిని అబ్జార్బ్ చేయాలి. ఎందుచేతనంటే వారు కమ్యూనిస్టులు కాదు, మేము వారి ఏజంటు కాదు. రెండవది నక్సలైట్ల విషయం వచ్చేప్పటికి మేము స్పష్టంగా చెప్పినాము. వారు కూడా ఒప్పుకున్నారు. అదేమిటంటే అక్కడ భూస్వాములు ప్రైవేట్ గూండాలను పెట్టుకుని ప్రజల మీద, ముఖ్యంగా ప్రతిపక్షాల మీద, మా పార్టి మీద దాడి చేశారు. వరంగల్లు జిల్లాకు ఆ విషయంలో విచారించండి, జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయండని చెప్పినాము. ఇప్పటికి కూడా జరగలేదు. మూడవది పోలీసుల మొత్తం ఫంక్షనింగ్ విషయంలో ప్రజలు అదుపులో ఉండాలి కనుక ఆ దృష్ట్యా ప్రతిపక్షాలతో కూర్చుని ఒక మార్గాన్ని అన్వేషించాలని, మీరు అఖిలపక్షాల మీటింగ్ సందర్భంలో మీరు వాగ్దానం చేశారు అదేమిటంటే భూముల విషయంలో పెట్టిన కేసులు ఉపసంహరించుకుంటామన్నారు. అది యింతవరకు ఉపసంహరించుకోలేదు. అది చేస్తారా చెప్పండి.

శ్రీ టి. అంజయ్య :— ఓంకార్‌గారు పోలీసులకు ఒక పబ్లిక్ కమిటీని వేయమన్నారు. అది సాధ్యం అయిన పని కాదు. అట్లా అయితే రాజ్యమే ఉండదు పోలీసులలో క్రమశిక్షణే ఉండదు. వారి కష్టాలు ఉంటే చెప్పండి. వినడానికి సిద్ధంగా ఉన్నాను. వారి హక్కుల గురించి, వారి డిమాండ్స్ గురించి వారికి వచ్చేదానికి I am the first man to support their demands. పోలీసులను పెంచాలని, వారికి కమ్యూనికేషన్ సౌకర్యాలు కొరకు అన్ని విధాల వెహికిల్స్ యివ్వాలనే చెబుతూనే ఉన్నాము. లాస్ట్ టైము ప్లానింగ్ లోపల వారు మాట్లాడేప్పుడు రూ 40 కోట్లు తగ్గించాలని అంటే నేను ఒప్పుకోలేదు. వారి జీతాల గురించి యితర రాష్ట్రాలతో చూచినప్పుడు మన రాష్ట్రం తక్కువ జీతాలు యిస్తే వారికన్నా యెక్కువ యివ్వడానికి సిద్ధంగా ఉన్నాను. సమస్య జీతాలు గురించి కాదు. ఈ పాలిటిక్స్ వచ్చినప్పుడు సమస్యలు వస్తున్నాయి కాని జీతాలు గురించి కాదు. పోలీసు వారితో కూడా కొంతమంది మంచివారు ఉన్నారు. నారాయణరావుగారు 5,6 నెలల్లో రిటైర్ కాబుతున్నారు. అయితే వారికి పెన్షన్ యిస్తాడు. కేంద్రప్రభుత్వంతో మాట్లాడినప్పుడు కూడా వారికి ఎక్స్‌టెన్షన్ యిచ్చారు. ముఖ్యమంత్రితో యే ముఖ్యమంత్రి అయినా కాని వీరితో క్రమశిక్షణతో ఆఫీసర్స్ ఉండవలసి వస్తుంది. ప్రత్యేకంగా లాయర్‌గా నాకే కాదు, ప్రభుత్వంలో యెవరు ముఖ్యమంత్రిగా ఉంటారో వారికి ఆఫీసర్స్ లాయర్‌గా ఉండవలసి వస్తుంది. వారి గురించి కాని యెవరి గురించి కాని మాట్లాడినప్పుడు మంచి ఇంటలిజెన్స్ ఆఫీసర్స్ ఉన్నారు. వారు ఒక సెకనులో యిన్ఫర్మేషన్ యిస్తారు. ఏ విషయాలు యేవిధంగా జరుగుతున్నాయో చెబుతారు, వారన్నట్లు కమిటీ వేయండి అంటే కమిటీని వేస్తే యేమి ఉంటుంది. అది హౌస్ కమిటీ కాదు గ్రీవెన్స్ కమిటీ కాదు. ఫైనాన్స్ కమిటీ కాదు, ఈ విధంగా కమిటీలు వేస్తే క్రమశిక్షణ ఉండదు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేసారు. అదేమిటంటే తన ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కొన్ని విదేశీ శక్తులు పని చేస్తున్నాయన్నారు. ఆ విదేశీ శక్తులు యేమిటి? అంజయ్యగారి ప్రభుత్వాన్ని పడగొట్టే శక్తులు యేమిటి? మా వరకు ప్రతిపక్షాల తరఫున చెబుతున్నాను మీరే ముఖ్యమంత్రిగా ఉంటే మాకు దేశానికి మంచిది.

శ్రీ టి. అంజయ్య:—ఇప్పుడు నేను కాన్ఫిడెన్షియల్ విషయాలు చెప్పాలంటే మరి కాన్ఫిడెన్షియల్ అనేది ఉండదు గదా. కొన్ని విషయాలు కాన్ఫిడెన్షియల్‌గా ఉంటాయి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :—ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ సిటీలో కమ్యూనల్ టెన్షన్ ఉందని అక్కడ కమ్యూనల్ ఫీలింగ్‌తో అలజడి జరిగిందని అన్నారు. దానికి కారకులు యెవరో చెప్పాలి. హైకోర్టు జడ్జిని వేసి విచారించాలి. We are challenging that a part and parcel of the Congress-I party has done this mischief, Otherwise you appoiont a High Court Jude to make a judicial enquiry.

శ్రీ టి. అంజయ్య:—ఇప్పుడు వాతావరణం బాగానే ఉంది. ఇంకా బాగా ఉంటే ప్రశాంతమైన వాతావరణం ఉంటుందని.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:—ఇంతకు ముందే కదా సిటీలో కమ్యూనల్ ఫీలింగ్‌తో అక్కడ అలజడి జరిగిందని అన్నారు. దీనికి కారకులు యెవరో చెప్పాలి. హైకోర్టు జడ్జిని చేత విచారించడానికి యెందుకు భయపడుతున్నారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పినారు కదా.

శ్రీ టి. అంజయ్య:—ఇపుడు వాళ్లమీద ఏమీ లేదు. ఇపుడు బాగా వుంది. 2.50 p. m.

శ్రీ సి. హెచ్. రాజేశ్వర రావు:—అనేక ఆర్థిక కారణాలలో లా అండ్ ఆర్డరు చెడిపోవడానికి కారణభూతమైన కారణాలలో ఒకటి ఏమిటంటే బలహీన వర్గాల వారికి ఇండ్ల స్థలాలు యివ్వడంపై భూస్వాములు కోర్టులకు వెల్లడం, చాలా కేసులు కోర్టులో పెండింగుగా వుండడం, ఇది మన ప్రధాన లోపము. ప్రభుత్వము త్వరగా చర్యలు తీసుకొని, వేకెట్ చేయిస్తే బాగుంటుంది.

శ్రీ టి. అంజయ్య:—అమెండ్‌మెంట్ చేయవలసి వుంది. త్వరలో నిర్ణయం తీసుకొంటాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వర రావు:—కోర్టులో ఇండ్ల స్థలాలకు సంబంధించిన కేసులు చాలా కాలము నుండి పెండింగుగా వున్నాయి. అవసరమయితే అడిషనల్‌గా గవర్నమెంట్ ప్లీడర్స్‌ను పెట్టుకోమనండి. చాలా కేసులలో అఖిలపక్ష కమిటీ తరపున . . .

శ్రీ టి. అంజయ్య:—2-3 రోజుల నుండి దానిని గురించే మాట్లాడుతున్నాం స్పెషల్ జడ్జిని వేయాలని వుంది.

శ్రీ సి. హెచ్ రాజేశ్వర రావు:—అఖిలపక్ష కమిటీలో కేసులు విత్‌డ్రా కాలేదని అన్నాము. కొన్ని కేసులు మాత్రమే కోర్టుకు వచ్చి విత్‌డ్రా చేసుకోవడం జరిగింది, ఇంకా చాలా కేసులు విత్‌డ్రా కాలేదు. సి.పి.ఐ, సి పి.ఎం పార్టీ తరపున కూడా అప్లికేషన్ ఇచ్చాము.

శ్రీ సి. జంగారెడ్డి:—హైకోర్టులో నక్సలైట్స్‌పై పోలీస్ జరుగుచున్నదని అన్నారు. ముఖ్య మంత్రి గారు వారి కుర్చీ తీసుకోవడానికి చాలా ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. మరొకవైపు కమ్యూనల్ ఫీలింగ్స్ . .

శ్రీ టి. అంజయ్య:—కుర్చీ గురించి నేను భయపడటం లేదు. కుర్చీ గురించి వారికి తెలుసు. నా జమానాలో ఎవరి దగ్గరకు వెళ్ళి కాకాపట్టడం ఎపుడూలేదు. అంతా అడగకుండానే వచ్చింది. కుర్చీలో కూర్చునే ఏ వ్యక్తి అయినా జలసాగా వుండడు.

2.55 p. m. శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ ;—ఎవరు జలసాగావున్నారు ?

Mr. Deputy Speaker:—Now the House stands adjourned to meet at 8-30 a.m., to-morrow ie., on 17th November 1981.

(The House then adjourned to meet at 8-30 a m., on Tuesday the 17th November 1981.)